
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కర్నూలు

సోమవారం 21 ఆగస్టు 2017 | 12

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో





ఆర్యవైశ్యుల ఆత్మీయ సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, పక్కన మంత్రి శిద్ధా, ఎంపీ టీజీ

సుందర నంద్యాల.. ఇది భూమా నాగిరెడ్డి ఆశయం.. చివరి వరకూ నన్ను కోరింది కూడా ఇదే. ఆయన ఆకాంక్షను నెరవేరుస్తున్నాం. రూ.2,200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. 13వేల ఇళ్ల నిర్మాణం చేపట్టి టౌన్‌షిప్‌లా తీర్చిదిద్దుతున్నాం. 30 ఏళ్ల స్వప్నం రోడ్ల వెడల్పు చేస్తున్నాం. రూ.వెయ్యి కోట్లతో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత మాదే. మౌజులు, ఇమామ్‌లకు వేతనాలు ఇచ్చింది కూడా మేమే.

నంద్యాలలో ఆర్యవైశ్యులు, ముస్లింలు, డ్వాక్రా మహిళలు, బలిజలు తదితరులతో ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సుందర నంద్యాల



- భూమా చివరి కోరిక తీరుస్తా
- రూ.2,200 కోట్లతో పనులు
- ఇక్కడి వారు పులివెందుల సంస్కృతి ఇష్టపడరు
- అమరావతిలో ఒక్కరోజు ఉండని జగన్ ఇక్కడ తిష్టవేశాడు
- నంద్యాలలో సీఎం చంద్రబాబు

అభివృద్ధి కావాలని, సీఎం వెంటే ఉంటామని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మహిళలు

వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి వైఎస్ ప్రభుత్వంలో హౌసింగ్ మంత్రిగా ఉండి నంద్యాలలో హౌసింగ్ బోర్డుకు చెందిన 50 ఎకరాలు ఇందూ సంస్థకు కట్టబెట్టారు. భూ కేటాయింపుల్లో అక్రమాలపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో ప్రతిపక్ష నేత జగన్ ఎ-1 ముద్దాయి. వాళ్ల ప్రభుత్వ భూమిని అక్రమంగా కార్పొరేట్ సంస్థకు ధారాదత్తం చేస్తే.. మేం ప్రభుత్వ స్థలంలో 13 వేల మంది పేదలకు ఇళ్లు కట్టిస్తున్నాం. అదే మాకు, వారికి ఉన్న తేడా.

ఆర్యవైశ్యులు ఎంతో సౌమ్యులు. రౌడీయిజం, గుండాయిజం చేస్తామంటే వారు ఓటుతో బుద్ధి చెబుతారు. ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు పూచి నాది.

నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డి ఓ చిన్న ఘటనలో 17 మంది ముస్లిం యువతపై కేసులు పెట్టి రౌడీషీట్ తెరిపించారు. కుందూ తీరంలో గేదెలు మేపేందుకు వెళ్లిన ముగ్గురు ముస్లిం బాలికలపై అత్యాచారం చేసి నదిలో పడేస్తే.. శిల్పా బావమరిది ఆదిరెడ్డి రూ.10 వేలు చేతిలోపెట్టి కేసు లేకుండా చేశారు. ఈ సంగతి బాధితులు చెబుతుంటే కన్నీళ్లు వచ్చాయి. అలాంటి వారికి ఓట్లు వేస్తారా?

- సీఎం చంద్రబాబు



ఓటుపై అపోహ వద్దు

ఓటు వేసిన వారికి మాత్రమే కనిపిస్తుంది
ఇతరులకు కనిపించే అవకాశమే లేదు 10

స్థానికేతరులు నేటి సాయంత్రం 6 గంటలకు జిల్లాను విడిచి వెళ్లాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ

నేటితో ప్రచారానికి తెర

మూడు రోజుల పాటు మద్యం బంద్ 4

జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ

టీడీపీ నాయకుడు, అపెక్స్ కమిటీ సభ్యుడు

కుమార్ గౌడ్ దుర్మరణం



- పెద్దతుంబళం వద్ద అదుపుతప్పిన స్కార్పియో
- కర్ణాటకకు వెళ్లి వస్తుండగా ప్రమాదం 3

టీడీపీ నాయకుడు కుమార్ గౌడ్ ఆదివారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. కర్ణాటకలోని తమ స్పిన్నింగ్ మిల్లును పరిశీలించి తిరిగి వస్తుండగా.. ఆయన ప్రయాణిస్తున్న స్కార్పియో అదుపుతప్పింది. వాహనం డోర్ తెరుచుకోవడంతో ఆయన ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందారు. పెద్దతుంబళం సమీపంలో కోసిగి క్రాస్ వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌కు ఆయన సోదరుడు.

ఓటు వినియోగంపై ఏడు అవగాహన బృందాలు

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల నియోజకవర్గంలో మరో రెండు రోజుల్లో అసెంబ్లీ ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ పోలింగ్‌లో మొదటిసారిగా వీవీపీఏటీలను భారత ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఓటరుకు ఈ వీవీపీఏటీలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, పౌర సరఫరాలశాఖ ఏవో రాజా రఘువీర్ ఆధ్వర్యంలో 7 బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు 24 గంటల పాటు తమకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ప్రచారం కొనసాగిస్తున్నాయని రాజారఘువీర్ తెలిపారు. ప్రతి వార్డులో వీవీపీఏటీ వినియోగంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా ఎన్నికల అధికారి ఈ కమిటీలను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ ముమ్మరం

గుర్తింపు కార్డులకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల కమిషన్

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 23న నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేశారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా ఇప్పటికే గుర్తించిన ఓటర్ల జాబితా ప్రకారం స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది.

నంద్యాల పట్టణంలోని 42 వార్డులు, నంద్యాల మండలంలోని 20 గ్రామ పంచాయతీలు, గోస్పాడు మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 255 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో నంద్యాల అర్బన్‌లో 159, నంద్యాల రూరల్‌లో 57, గోస్పాడు మండలంలో 39 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం నంద్యాల నియోజకవర్గంలో 2,19,108 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,07,778, మహిళలు 1,11,018, ఇతరులు 62 మందితో పాటు సర్వీసు ఓటర్లు 250 మంది ఉన్నారు.

ఈ గుర్తింపు కార్డులకు అనుమతి

నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ కోసం ఓటరు జాబితా ప్రకారం ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా ఓటరు స్లిప్‌ల పంపిణీని ఇప్పటికే చేపట్టారు. వార్డులు, గ్రామాల వారిగా ఉన్న పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ స్లిప్‌ల పంపిణీ జరుగుతోంది. ప్రభుత్వం తరపున ప్రింట్ తీసిన ఓటరు స్లిప్‌లు వార్డుల్లో బీఎల్‌వోలు (అంగన్‌వాడీలు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు) పంపిణీ చేస్తున్నారు. ఓటరు స్లిప్‌లు అందని వారు ఆయా వార్డుల్లో ఉన్న బీఎల్‌వోలను సంప్రదించి తమ గుర్తింపు కార్డులను చూపించి జాబితాలో ఉన్న సీరియల్ నంబర్‌ను పొంది తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఇందు కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డులను అనుమతినిచ్చింది.

1. పాస్‌పోర్టు, 2. డ్రైవింగ్ లైసెన్స్, 3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగుల గుర్తింపు కార్డు, 4.ఫొటోతో కూడిన బ్యాంకు, పోస్టాఫీసు ఖాతాల పాసు పుస్తకాలు, 5.పాన్‌కార్డు, 6.ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డులు, 7. ఎంఎన్‌ఆర్‌ఈజీఏ జాబ్‌కార్డు, 8. కార్మికశాఖ ఇచ్చే హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డులు, 9. ఫొటోతో కూడిన పింఛన్ డాక్యుమెంట్, 10. ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ఫొటోతో కూడిన ఓటరు స్లిప్, 11. ఆధార్‌కార్డు చూపి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా తమ అధికారిక గుర్తింపు కార్డులు ఉంటేనే పోలింగ్ కేంద్రాలలోకి అనుమతి ఇస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి.

90 శాతం ఓటర్ల స్లిప్‌లు పంపిణీ పూర్తి

నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ల స్లిప్‌ల పంపిణీ 90 శాతం పూర్తయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మొత్తం 2,19,108 ఓట్లకు గాను ఈ నెల 17వ తేదీకి 1,86,029 ఓట్ల స్లిప్‌లను అధికారులు కేంద్రాల వారీగా పంపిణీ చేశారు. 20వ తేదీ నాటికి 90 శాతం పైగా ఓటర్ల స్లిప్‌ల పంపిణీ పూర్తవగా 21వ తేదీ సాయంత్రానికి 100 శాతం ఓటర్ల స్లిప్‌లను పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందులో చనిపోయిన వారు, ఒక వార్డు నుంచి మరొక వార్డుకు, ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి మారిన ఓటర్లు, అందుబాటులో లేని ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల స్లిప్‌లను పంపిణీ నుంచి మినహాయించారు.

టీడీపీతోనే బలిజలకు రాజకీయ ప్రాధాన్యం

కాపు కార్పొరేషన్ ద్వారా సంక్షేమానికి కృషి: ముఖ్యమంత్రి చంద్రబాబు


మాట్లాడుతున్న చంద్రబాబు

నంద్యాల: తెలుగు దేశం పార్టీతోనే రాష్ట్రంలో కాపు, బలిజలకు రాజకీయ ప్రాధాన్యం లభించిందని ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. ఆదివారం మున్సిపల్ టౌన్‌హాల్ ఆవరణలో బలిజ సంఘీయుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం బలిజ సంఘీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం జరిగే ఉప ఎన్నికలో సైతం భూమా బ్రహ్మానందరెడ్డికి వచ్చే భారీ మెజార్టీలో బలిజలే కీలకంగా ఉంటారని తెలిపారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు బలిజల సంక్షేమానికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.రవికృష్ణ, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కళా వెంకట్రావు, గంటా శ్రీనివాస్, కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు తోట త్రిమూర్తులు, జ్యోతుల నెహ్రూ, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీలు చెంగల్ రాయుడు, ఎన్ఎండీ ఫరూక్, స్థానిక బలిజ సంఘం నాయకులు రాజారాం, ఏవీఆర్ ప్రసాద్, మిద్దె శివరామ్, పాణ్యం వెంకటేష్, పడకండ్ల సుబ్రహ్మణ్యం, చింతల సుబ్బరాయుడు, బొల్లెద్దుల రవి, భారీ ఎత్తున బలిజ సంఘీయులు పాల్గొన్నారు.

సీఎంకు వీడ్కోలు పలికిన మంత్రులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి నంద్యాలకు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు రోడ్‌షో ఆదివారం ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం 3.35 గంటలకు నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. మంత్రులు కాల్వ శ్రీనివాసులు, ఆదినారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, ఆర్‌ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, భూమానాగిరెడ్డి కుమార్తె భూమా నాగమౌనిక హెలిప్యాడ్ వద్ద సీఎం చంద్రబాబుకు వీడ్కోలు పలికారు.

టీడీపీలోనే దళితులకు సముచిత స్థానం

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు


మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్‌రావు

గోస్పాడు: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలోనే దళిత వర్గాలకు సముచిత స్థానం లభించిందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని తేళ్లపూరి, పసురు పాడు, జూలేపల్లె, ఎం.చింతకుంట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి పెద్దపీట వేశారని, ఆర్థికంగా, రాజకీయంగా దళితులకు ఉన్నత పదవులు ఇస్తున్నారని ఆయన అన్నారు. నంద్యాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు రూ.1500 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేయిస్తుంటే ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి జరగడం లేదని రోడ్‌షోల్లో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో దళిత వర్గాలన్నీ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప పాల్గొన్నారు.

సీఎంను సన్మానించిన దూదేకుల సంఘం నాయకులు


సీఎంను సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నిక ప్రచారానికి నంద్యాలకు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడును రాష్ట్ర దూదేకుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్ అధ్యక్షతన పట్టణంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్‌లో ముస్లింల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్, అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, నాగులమీరా, స్థానిక నాయకులు సీఎం చంద్రబాబును గజమాలతో సన్మానించారు.

జగన్ జన్మలో సీఎం కాలేడు: ఎమ్మెల్యే సూర్యనారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సూర్యనారాయణ

గోస్పాడు: వైసీపీ అధ్యక్షుడు జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నారని, ఆయన కల ఈ జన్మలో నెరవేరదని ధర్మవరం ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణ అన్నారు. ఆదివారం గోస్పాడులో విలేఖరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మూడున్నర లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని జగన్ ఆరోపిస్తున్నారని, ఈ మూడు సంవత్సరాల్లో రాష్ట్ర బడ్జెట్ మూడున్నర లక్షల కోట్లు లేదని, ఇలాంటప్పుడు అంత అవినీతి ఏ విధంగా జరుగుతుందని, జగన్ లెక్కల మాస్టర్ దగ్గర ట్యూషన్ చెప్పించుకుంటే బాగుంటుందన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల ఉప ఎన్నికల్లో 30 వేల మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ఉసేని, తదితరులు పాల్గొన్నారు.

భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించండి

మేదర కార్పొరేషన్ చైర్మన్ ఎం.సుందరయ్య


ఇంటింటి ప్రచారం చేస్తున్న దృశ్యం

గడివేముల: నంద్యాలలో జరిగే ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మేదర కార్పొరేషన్ చైర్మన్ ఎం.సుందరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన నంద్యాలలోని ఆటోనగర్, వీసీ కాలనీలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగున ఉన్న మేదర కులాన్ని గుర్తించి వారి అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని అన్నారు. మేదర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.35 కోట్లు కేటాయించారని అన్నారు. మేదర కులస్థులు ఆర్థికంగా ఎదిగేందుకు చంద్రబాబునాయుడు కృషి చేశారని అన్నారు. మేదర కులస్థులు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేదర కార్పొరేషన్ డైరెక్టర్ కొండా సుబ్బారావు, టి.పెరుమాళ్లు, 42వ వార్డు టీడీపీ కౌన్సిలర్ టి.ఎం లక్ష్మి, కందుల నరసింహులు, చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి: సుజల

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీని గెలిపించండని ఎంపీ ఎస్‌పీవై రెడ్డి కుమార్తె, నంది గ్రూపు సంస్థల ఎండీ సుజల అన్నారు. ఆదివారం పట్టణంలోని 30వ వార్డులో సుజల ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి గెలిపించాలని కోరారు.


ఎన్నికల ప్రచారంలో సుజల

సైకిల్ గుర్తుకు ఓటేయండి: టీఎన్ఎస్ఎఫ్


మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

గడివేముల: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్‌కు ఓటు వేసి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని టీఎన్ఎస్ఎఫ్ పాణ్యం డివిజన్ అధ్యక్షుడు బొగ్గుల ప్రవీణ్‌కుమార్ నంద్యాల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గడివేముల మండలంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రతిపక్ష పార్టీ వల్ల నంద్యాల అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలు ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్, దస్తగిరి, రాజు, బొగ్గుల అంజి, షెక్షావలి, రమేష్ పాల్గొన్నారు.

కుమార్ గౌడ్ దుర్మరణం

- కోసిగి మలుపువద్ద అదుపుతప్పిన స్కార్పియో
- కర్ణాటకకు వెళ్లి వస్తుండగా ప్రమాదం
- గౌడ్ అపెక్స్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్
- టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ సోదరుడు



కుమార్‌గౌడ్ (ఫైల్)

ఆదోని: పెద్దతుంబళం గ్రామ సమీపం లో కోసిగి గ్రామ మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ తమ్ముడు కుమార్‌గౌడ్ (48) మృతి చెందారు. ఆయన వెళ్తున్న ఏపీ 21 ఏఎక్స్ 4455 నెంబర్‌గల స్కార్పియో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో గౌడ్ అక్కడికక్కడే మృతి చెందగా.. డ్రైవర్ రాజుకు తీవ్ర గాయా లయ్యాయి. స్థానికులు గమనించి హుటాహుటిన డ్రైవర్ రాజును ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూ లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని పెద్దతుంబళం ఎస్‌ఐ హుసేన్‌బాషా తెలిపారు. ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముద్దుబసవన్నగౌడ్, సావిత్రమ్మ దంపతుల చిన్న కుమారుడు కుమార్‌గౌడ్. అపెక్స్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గానూ, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఆదోనితో పాటు కర్ణాటక రాష్ట్రంలోని షాపూర్ పట్టణంలో ఆయనకు జిన్నింగ్ పరిశ్రమలు ఉన్నాయి. వ్యాపార వ్యవహారాలల్లో రాజకీయాల్లో తన అన్న వీరభద్రగౌడ్‌కి చేదోడు వాదోడుగా ఉండేవారు. ఆలూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను అన్న దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవాడని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. వీరభద్ర గౌడ్ పది రోజులుగా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. తన స్కార్పియో వాహనంలో ఆదివారం ఉదయం షాపూర్ వెళ్లిన గౌడ్.. మధ్యాహ్నం తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. వాహనం వేగంగా వస్తున్న సమయంలో మలుపువద్ద అదుపు తప్పి డోర్లు తెరుచుకున్నాయి. దీంతో డ్రైవర్ ఓ వైపు, కుమార్ గౌడ్ మరోవైపు ఎగిరిపడ్డారు. ప్రమాదంలో గౌడ్ అక్కడికక్కడే మృతిచెందారు.

ప్రమాద స్థలాన్ని డీఎస్పీ కొల్లి శ్రీనివాస రావు, సీఐ దైవప్రసాద్, ఎస్‌ఐ హుసేన్ బాషా పరిశీలించారు. వాహనంలో ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకునేలోగానే ఇద్దరూ కింద పడ్డారని, వాహనంలోనే ఉండివుంటే ప్రాణనష్టం జరిగేది కాదని పోలీసులు అభిప్రాయపడ్డారు. మృతుడికి భార్య రేవతి, కుమారులు మంజునాథ్‌గౌడ్, మల్లికార్జునగౌడ్ ఉన్నారు. తండ్రి ముద్దుబసవన్నగౌడ్, తల్లి సావిత్రమ్మ, కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు మృతదేహాన్ని తిలకించేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోనికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుమార్‌గౌడ్



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన స్కార్పియో వాహనం



విలపిస్తున్న కుటుంబ సభ్యులు



విలపిస్తున్న తండ్రి ముద్దు బసవన్నగౌడ్

తమ్ముడి మరణవార్త విని..

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రచారంలో ఉన్న వీరభద్రగౌడ్‌కి ప్రమాద ఘటన వివ రాలను ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి ఫోన్‌ద్వారా తెలియ జేశారు. దీంతో ఆయన హుటాహుటిన ఆదోనికి చేరుకున్నారు. సోదరుడి మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు కన్నీటిపర్యంతం అయ్యారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, పి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి బత్తిన కుబేర్‌నాథ్, చాగి మల్లికార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచోటిరామయ్య, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామనాథ్‌యాదవ్, మాన్వి దేవేంద్రప్ప, వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బంధువులు సోమశేఖర్‌గౌడ్, జనార్ధన్‌గౌడ్, సూగూరప్ప, ఎగ్గాటి ప్రతాప్, రవిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు మీనాక్షినాయుడు, రాంభీంనాయుడు, దేవనకొండ ఎంపీపీ రామచంద్రనాయుడు, వైకుంఠం మల్లికార్జున చౌదరి, మసాల పద్మజ, మసాల గోపి తదితరులు కుమార్ గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రీతిబాయ్ మృతిపై త్రిసభ్య కమిటీ నియామకం

- కలెక్టర్ రూ.10 వేలు ఆర్థిక సాయం

కర్నూలు(కలెక్టరేట్): ప్రీతిబాయ్ మృతిపై విచారించేందుకు త్రిసభ్య కమిటీని కలెక్టర్ నియమించినట్లు జాయింట్ కలెక్టర్-2 రామస్వామి తెలిపారు. కమిటీలో కర్నూలు ఆర్డీవో, డీఈవో, సోషల్‌వెల్ఫేర్ డీడీలతో కూడిన త్రిసభ్య కమిటీని వేశామన్నారు. శనివారం కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్సియల్ పాఠశాలలో అనుమానాస్పద స్థితిలో మరణించిన ప్రీతిబాయ్ మృతికి కారణాలను విచారించి నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అంత్యక్రియలకు కలెక్టర్ సత్యనారాయణ ఆర్థిక సాయం చేశారు. ఆదివారం కలెక్టర్ బంగ్లాలో ప్రీతిబాయ్ కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు.

లారీ కింద పడి యువకుడి మృతి

మంత్రాలయం రూరల్: మండలంలోని మాధవరం కల్లుదేవకుంట గ్రామానికి చెందిన కురువ అనుమంతు (29) మాధవరం సర్కిల్‌లో రోడ్డును దాటుతుండగా ప్రమాదవశాత్తు లారీ కింద పడి మృతిచెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని మాధవరం ఎస్‌ఐ రాజారెడ్డి తెలిపారు.

డివైడర్‌ను ఢీ కొన్న బైకు.. వ్యక్తి మృతి



మృతి చెందిన భాస్కర్

శిరివెళ్ల: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై ఎర్రగుంట్ల సమీపంలో గీతా శ్రమమం వద్ద ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీ కొన్న ఘటనలో కోనేటి భాస్కర్(53) అనే వ్యక్తి మృతిచెందాడు. నంద్యాల పరిధిలోని అయ్యలూరుకు చెందిన కోనేటి భాస్కర్ అతడి స్నేహితుడు రాముడితో కలిసి పనుల నిమిత్తం శనివారం సా యంత్రం ఆళ్లగడ్డకు వెళ్లాడు. అక్కడ పనులు ముగించుకొని అదే రోజు అర్ధరాత్రి సమయంలో స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఎర్రగుంట్ల వద్ద ఉన్న మలుపు వద్ద బైకు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. భాస్కర్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

భార్యను హత్య చేసిన భర్త

- ప్యాపిలి మండలంలో ఘటన

ప్యాపిలి: మండలంలోని జక్కసానికుంట్ల గ్రామంలో ఆదివారం అనుమానంతో భర్త రోకలి బండతో దాడి చేసి భార్య చిన్ననాగులు(40)ను హత్య చేశారు. జక్కసానికుంట్ల గ్రామానికి చెందిన పుల్లన్నకు, అదే గ్రామానికి చెందిన చిన్ననాగులుకు దాదాపు 20ఏళ్ల క్రితం వివాహమైంది. అయితే గత ఏడాది నుంచి భార్య ప్రవర్తనపై భర్త పుల్లన్నకు అనుమానం వచ్చింది. దీంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి. కొంతకాలంగా భార్యాభర్తలు దూరంగానే ఉన్నారు. వారం క్రితం పుల్లన్న తన వైఖరిని మార్చుకున్నానంటూ నమ్మించాడు. భర్త మాట విన్న చిన్ననాగులు ఇంటికి వచ్చింది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పుల్లన్న రోకలి బండతో భార్య తలపై బలంగా దాడి చేశారు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. హతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ తిమ్మయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడండి

- పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి
- ఉప ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన టీడీపీ, వైసీపీ
- గంటన్నరపాటు ఆర్వో కార్యాలయం ఎదుట ఆందోళన



ఆర్వో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, జేడీ శీలం, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్, పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ తులసీరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్‌ఖాదర్ కలిసి నంద్యాలలోని ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు. ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ నిబంధనలు ఉల్లంఘించాయని ఆరోపిస్తూ ఎన్నికలను రద్దు చేయాలని ఎన్నికల కమిషన్ పరిశీలకుడు హిమాంగ్ షు జ్యోతి చౌదరికి 16 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్వో కార్యాలయం ఎదుట గంటన్నరపాటు కాంగ్రెస్ శ్రేణులు చెవిలో పువ్వులు పెట్టుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీలు ఓటుకు రూ.1000 నుంచి రూ.5 వేల వరకు ముట్టచెబుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే రెండు ప్రధాన పార్టీలు రూ.200 కోట్లకు పైగా ఖర్చు చేశాయని విమర్శించారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మంత్రులు ఉప ఎన్నికల సందర్భంగా నంద్యాలలో మకాం వేసి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. జేడీ శీలం మాట్లాడుతూ ప్రశాంతతకు పేరు గాంచిన నంద్యాలను టీడీపీ, వైసీపీ నేతలు భ్రష్టుపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ వద్ద ఉన్న నల్లడబ్బును వందల కోట్లలో ఖర్చు చేస్తున్న వైనంపై సీబీఐచే విచారణ జరిపించాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. జాతీయ ఎస్సీ సెల్ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ప్రచారం

స్థానికేతరులు నియోజవర్గాన్ని వదలి వెళ్లాలి - జిల్లా ఎన్నికల అధికారి

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం నేటి సాయంకాలం 6 గంటలకు ముగియనుంది. గత 20 రోజులుగా రెండు ప్రధాన రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు, నాయకులు నంద్యాల్లోనే మకాం వేసి ప్రచారం చేశారు. నేటి సాయంత్రం 6 గంటలకు ప్రచారం గడువు ముగుస్తుంది. దీంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నియోజకవర్గంలో ఓటర్లు కాని వారు సోమవారం ప్రచార గడువు ముగియగానే నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. సత్యనారాయణ తెలిపారు. ఓటర్లు కానివారు ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో ఉండ కూడదన్నారు. ఎవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

● 8 పోలింగ్ కేంద్రాలకు వెబ్ కాస్టింగ్ మినహాయింపు

నంద్యాల ఉప ఎన్నికల్లో 8 పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ నుంచి మినహాయించారు. బిల్లలాపురంలో2, ఎస్ నాగులవరంలో 1 భీమవరంలో 2, పార్వతీపురంలో 2, బీవీ నగర్‌లో ఒక పోలింగ్ కేంద్రాలకు నెట్‌వర్క్ అందకపోవడంతో వెబ్ కాస్టింగ్‌కు అవకాశం లేకుండా పోయింది. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా.. 247 పోలింగ్ కేంద్రాలకే ఈ అవకాశం ఏర్పడిందని అధికారులు తెలిపారు. 195 పోలింగ్ కేంద్రాలకు బీఎస్ఎన్ఎల్, 52 పోలింగ్ కేంద్రాలకు జియో నెట్‌వర్క్‌తో వెబ్ కాస్టింగ్ సదుపాయం కల్పించారు.

● మూడు రోజుల పాటు మద్యం బంద్

నంద్యాల ఉప ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేదుకు మూడు రోజుల పాటు మద్యం దుకాణాలను బంద్ చేయనున్నారు. నేటి సాయంత్రం నుంచి 23వ తేదీ సాయంత్రం వరకు జిల్లాలోని కల్లు, మద్యం దుకాణాలు, బార్లు, ఐఎంఎల్ డిపో, క్లబ్బులు, మిలిటరీ క్యాంటీన్, టూరిజం రెస్టారెంట్‌ను మూడు రోజుల పాటు సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

భూమా సంతాప తీర్మానం మేరకే అభివృద్ధి

వైసీపీ పోటీలో లేకున్నా అభివృద్ధి జరిగేదే: మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



టీడీపీలోకి చేరుతున్న కార్యకర్తలకు కండువా వేస్తున్న మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

పాణ్యం: భూమా నాగిరెడ్డి సంతాప తీర్మానం మేరకే నంద్యాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర మంత్రి అమర్ నాథ్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఉప ఎన్నికలో వైసీపీ పోటీ చేయక పోయినా అభివృద్ధి పనులు జరిగేవని అన్నారు. వైసీపీ పోటీలో ఉండటం వల్లే అభివృద్ధి పనులు జరుగుతున్నా యని ప్రతిపక్ష నేత జగన్ చెప్పటం హాస్యాస్పదం అన్నారు. నాగిరెడ్డి కోరి న అభివృద్ధి పనులు ఆయన మరణానం తరం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం మేరకు అభివృద్ధి పనులు జరుగు తున్నాయని అన్నారు. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని అన్నారు. ఆ తర్వాత గంగుల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను మరింత ప్రోత్సహించేందుకే తాను టీడీపీలో చేరినట్లు తెలిపారు. గంగుల, మంత్రి సమక్షంలో పొన్నాపురం కాలనీకి చెందిన 200 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వీరికి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

ఇది చంద్రబాబు, జగన్ మధ్య పోటీ: శిల్పా

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నిక భూమా, శిల్పా కుటుంబాల మధ్య పోటీ కాదని, వైఎస్ జగన్, సీఎం చంద్రబాబు మధ్య జరుగుతున్న పోటీ అని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో శిల్పా ప్రసంగించారు. జగన్‌ను సీఎం చేయడానికి నంద్యాల ఉప ఎన్నిక నాంది పలుకుతుందని అన్నారు. వైఎస్ఆర్ నగర్ అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేశానని అన్నారు. సీసీ రోడ్లు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ కాలువలు, విద్యుత్ సౌకర్యం కల్పించానని తెలిపారు. నంద్యాల ప్రజలకు శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో సాయం చేశానని తెలిపారు. పేదలకు వడ్డీలేని రుణాలు ఇచ్చానని, కాలనీవాసులకు 1985లో ఇంటి పట్టాలు ఇచ్చానని గుర్తు చేశారు. ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. జగన్‌ను సీఎం చేయాలంటే నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని కోరారు.

టీడీపీ, వైసీపీల ఓటమి ఖాయం: బైరెడ్డి

నంద్యాల రూరల్: నంద్యాల ఉప పోరులో తెలుగుదేశం, వైసీపీల ఓటమి ఖాయం అని రాయలసీమ పోరాట సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని పుసులూరు, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో పర్యటించి రాయలసీమ ప్రజలంతా రాయలసీమ గౌరవాన్ని కాపాడాలంటే ఈనెల 23న జరుగనున్న ఉప ఎన్నికల్లో సిలిండర్ గుర్తుకు ఓటు వేసి తమ అభ్యర్థి పుల్లయ్యను గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైసీపీలు నైతికంగా ఓటమి పాలయ్యారన్నారు. అధికార, ప్రతిపక్షం రెండు కోస్తా జపం చేస్తూ రాయలసీమను నాశనం చేయడమే పనిగా పెట్టుకొన్నాయని అన్నారు. రాయలసీమ పౌరుషం చంద్రబాబు, జగన్‌కు తెలియాలంటే నంద్యాల ఉప ఎన్నికలో ఆర్‌పీఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరారు.

నంద్యాలలో భారీ భద్రత

- పోలీసులు అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ గోపీనాథ్ జెట్టి



పోలీస్ యంత్రాంగంతో మాట్లాడుతున్న ఎస్పీ గోపీనాథ్ జెట్టి

నంద్యాల(ఎడ్యుకేషన్): 23న జరిగే ఉప ఎన్నిక పోలింగ్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గోపీనాథ్ జెట్టి తెలిపారు. నంద్యాలలోని టెక్కె మార్కెట్ యార్డులో ఆదివారం పోలీసు అధికారులతో సమావేశం లో నిర్వహించారు. ఉప ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలపాలని సూచించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద బాడీ ఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పారా మిలటరీ బలగాలను నియమించామని తెలిపారు. బందోబస్తుకు ఐపీఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఆర్ముడ్ పోలీసులు, స్పెషల్ పార్టీ బృందాలు, ఏపీఎస్పీ బలగాలు, కేంద్ర బలగాలతో పాటు షాడో పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ పార్టీలు, రోప్‌పార్టీలు, యాంటీ సబోటేజ్ చెక్ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్ టీమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ రవిప్రకాశ్, అడిషనల్ ఎస్పీలు వెంకటేష్, రుషికేశవరెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాలలో ఎప్పుడైనా మంత్రులను చూశారా?: జగన్



అభివాదం చేస్తున్న జగన్, రోడ్‌షోలో జగన్

నంద్యాల టౌన్: నంద్యాలలో ఎప్పుడైనా రోడ్లపై మంత్రులను చూశారా? అని వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను అడిగారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం సలీంనగర్, డానియల్ పురం, వైఎస్ఆర్ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్ నగర్‌లో జరిగిన బహిరంగ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ నంద్యాలలో ఉప ఎన్నిక రావడం వల్లనే సీఎంతోపాటు రాష్ట్రంలోని మంత్రులు నంద్యాలలో తిష్ట వేశారని ఆరోపించారు. ఒక వేళ నంద్యాల ఎన్నిక ఏకగ్రీవంగా ప్రకటించి ఉంటే మంత్రులు వచ్చేవారా? అని ప్రశ్నించారు. చంద్ర బాబు మూడున్నర సంవత్సరాల కాలంలో అవినీతి, మోసం జరిగాయన్నారు. ఒక్క పేదవాడికి కూడా న్యాయం జరగలేదన్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ చేయడడం అభి వృద్ధి కాదని, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తేనే అభివృద్ధి అవుతుందని అన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

‘ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి భారీ మెజార్టీ’

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ తరపున పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ఐసీ నరసింహులు అన్నారు. ఆదివారం మండలంలో గోస్పాడు, యాళ్లూరు, జిల్లెల్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి పనులే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును ఎందుకు కాల్చాలో జగన్ సమాధానం చెప్పాలని అన్నారు.

చెక్‌పోస్టు వద్ద రూ.3 లక్షల పట్టివేత


నగదును అధికారికి అప్పగిస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల మండలం అయ్యలూరులోని చెక్‌పోస్టు వద్ద పోలీసు అధికారుల తనిఖీలో ఆదివారం రూ.3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు నుంచి నంద్యాలకు వస్తున్న అప్పారావు కుమారుడు బండి సుబ్బారావు వద్ద రూ.3 లక్షలు నగదును పోలీసులు తనిఖీలో పట్టుకున్నారు. నగదుకు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేక పోవటంతో స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించారు. నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రాజారఘువర్మ, క్రిష్ణమూర్తిలకు అప్పగించినట్లు తాలూకా ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

‘ఓటును నోటుకు అమ్ముకోవద్దు’


ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛ నాయకులు

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు ఓటును నోటుకు అమ్ముకోవద్దని 123 స్వచ్ఛ పాలిటిక్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు బడేజాని, నాగూర్‌మీరా సూచించారు. ఆదివారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని వివిధ కూడళ్లలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని, ఓటరు చేతిలో ఓటు పాశుపతాస్త్రమని తెలిపారు. ఓటును నోటుకు, మద్యానికి అమ్ముకుంటే ఎన్నికయిన నాయకులు భవిషత్తులో ప్రజలను విస్మరిస్తారన్నారు. మంచి అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉందని అన్నారు. విజ్ఞతతో ఓటు వేస్తే అది మంచి ఫలితాలను ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుసేన్, జానీబాషా, విక్రమ్, కౌసిక్, వీరభద్రుడు, సైదావలి, మొగిలికృష్ణ, మురళి, రమణ పాల్గొన్నారు.

గడివేముల జడ్పీటీసీ గుండె పోటుతో మృతి


మృతిచెందిన జడ్పీటీసీ బాలరాజు

గడివేముల: గడివేముల జడ్పీటీసీ బాలరాజు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. బాలరాజు ఉదయం పొలం పనులకు వెళ్లాడు. ఛాతిలో నొప్పి రావడంతో స్థానికంగా చికిత్స తీసుకున్నారు. సాయంత్రం ఛాతిలో నొప్పి తీవ్రంగా ఉండటంతో నంద్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఇతడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలో బాలరాజు భార్య మరియమ్మ దుర్వేశి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. దుర్వేశి గ్రామ సర్పంచ్ అంగజాల భారతి, తెలుగుదేశం నాయకులు శ్రీనివాసయాదవ్, కృష్ణయాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

కిటకిటలాడుతున్న హోటళ్లు

ఆకలితో అలమటిస్తున్న దూర ప్రాంత వాసులు


హోటల్ కోసం వెతుకుతున్న కర్నాటక యాత్రికులు

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికతో పట్టణంలోని హోటళ్లు కిటకిటలాడుతున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు, ప్రయాణికులకు ఆహారం దొరకక ఆకలితో అలమటించాల్సి వస్తోంది. 20 రోజులుగా హోటళ్లతో పాటు లాడ్జిలు, బాడుగ రూములు పార్టీల నాయకులు, అభిమానులతో కిక్కిరిశాయి. మహానంది, యాగంటి, అహోబిలం, భోగేశ్వరం తదితర ప్రాంతాలను సందర్శించి నంద్యాలకు వస్తున్న భక్తులు, యాత్రికులకు ఆహారం కొరత ఏర్పడి ఇబ్బందులకు గురతున్నారు. రెండు గంటల పాటు తిరిగినా ఏ హోటల్‌లోనూ భోజనం దొరకలేదని కర్నాటకకు చెందిన కొందరు యాత్రికులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సమేతంగా మహానందికి వెళ్లి నంద్యాలకు వచ్చామని, అన్నం దొరకక పండ్లు తినాల్సి వస్తోందని పేర్కొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సూర్య


నంద్యాలలో విలేఖరులతో మాట్లాడుతున్న చైర్మన్ ఆనంద సూర్య

బండిఆత్మకూరు: రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం మొదలైంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే అని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్య అన్నారు. ఆదివారం నంద్యాలలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా అర్చకుల సంక్షేమం కోసం బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రూ.500 కోట్ల నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుదని పేర్కొన్నారు. పదవులు అనుభవించి, ఏనాడూ అర్చకుల సంక్షేమాన్ని పట్టించుకోని, పదవి కోల్పోయిన ఐవైఆర్ కృష్ణారావు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇది తగదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ పార్టీ కానీ, ఏ నాయకుడు కానీ బ్రాహ్మణుల గురించి పట్టించుకున్న పాపానపోలేదన్నారు. వైసీపీకి అనుచరుడిగా ఏవైఆర్ మారి అభివృద్ధి చేస్తున్న వారిపై చెడు ప్రచారాలు మానుకోవాలని, రెండు రోజుల క్రితం సీఎం అర్చకుల వేతనాలు తగ్గించే ప్రసక్తే లేదని, వారి అభివృద్ధికి మరింత పాటుపడతానని వెల్లడించారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో బ్రాహ్మణులంతా ఏకతాటిపై నడిచి బ్మాహ్మణుల సంక్షేమానికి పాటుపడిన టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు చిట్టిబొట్ల భరద్వాజశర్మ, కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామారావు, డాక్టర్ హనుమంతరావు, అర్చక సంఘం నాయకులు రవిశర్మ, సూర్యనారాయణ, రఘునాథ్, పార్వతమ్మ, కుసుమకుమారి పాల్గొన్నారు.

‘టీడీపీతోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి’


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గోస్పాడు: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని మండల టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ శీరన్న అన్నారు. ఆదివారం ఒంటివెలగల, ఎస్ కూలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పింఛన్లు 5 రెట్లు పెంచి పేదలకు అండగా నిలిచారన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలపించుకుందామని పేర్కొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న మహిళలు

టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పండి: మందకృష్ణ


ఎన్నికల ప్రచారంలో మందకృష్ణ మాదిగ

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో ఎమ్మార్పీఎస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి భూపనపాటి నరసింహులు మాదిగకు మద్దతుగా మందకృష్ణమాదిగ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం గోస్పాడు మండలంలోని గోస్పాడు, యాళ్లూరు, కృష్ణాపురం, జిల్లెల్ల, పసురుపాడు, కానాలపల్లెలో, నంద్యాల మండలంలోని చాపిరేవుల, బాపూజీనగర్, పుసులూరు, మిట్నాల, కానాల, పొన్నాపురం, నూనెపల్లెలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని చెప్పిన సీఎం చంద్రబాబు ఎన్నికల అనంతరం మాదిగలను నయవంచనకు గురి చేశారని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మయ్య, నాగయ్య, సుభాష్, ఈశ్వరయ్య, విజయ్, దానియేల్, రాజు, చిన్నా పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం 10.30 గంటలకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పీసీసీ ఉపాధ్యక్షుడు, నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ ర్యాలీ పట్టణంలోని సంజీవనగర్ సర్కిల్ నుంచి శ్రీనివాసనగర్ సెంటర్ వరకు జరుగుతుందన్నారు. పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, జేడీ శీలం, మాజీ రాష్ట్ర మంత్రి డాక్టర్ శైలజానాథ్, జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు.

జిల్లెల్ల గ్రామంలో పోలీసు కవాతు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టు దిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి తెలిపారు. ఆదివారం జిల్లెల్ల గ్రామంలో పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఎవరి ప్రచారం వారు చేసుకోవాలని, కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ యుగంధర్‌బాబు, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.




ఆర్యవైశ్యులతో మాట్లాడుతున్న సీఎం, చిత్రంలో మంత్రి శిద్ధా, ఎంపీ టీజీ


మాట్లాడుతున్న శాంతిరాముడు



బలిజలతో ఆత్మీయసమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు


పాల్గొన్న మహిళలు


వికలాంగుల సమావేశంలో పుస్తకాన్ని విడుదల చేస్తూ..

సుందర నంద్యాలే లక్ష్యం


పాల్గొన్న మహిళలు



- భూమా చివరి కోరిక తీరుస్తా
- రూ.2,200 కోట్లతో ప్రగతి పనులు చేపట్టా
- శిల్పా సహకార సంస్థకు చట్టబద్ధత లేదు
- నంద్యాల వాసులు పులివెందుల సంస్కృతిని ఇష్టపడరు
- కులాల మధ్య చిచ్చుపెట్టే వాళ్లకు బుద్ధి చెప్పండి
- నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

కర్నూలు - ఆంధ్రజ్యోతి: సుందర నంద్యాలే నా లక్ష్యం.. ఇది భూమా చివరి కోరిక. ఆయన ఆకాంక్షను తీర్చడానికి రూ.2,200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం.. అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ఆదివారం ఆర్యవైశ్యులు, ముస్లింలు, డ్వాక్రా మహిళలు, కాపు బలిజ.. ఇలా వివిధ సామాజిక వర్గాల ఆత్మీయ సమావేశాల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. విశాఖ, తిరుపతి తరహాలో నంద్యాలను అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. 'ఇళ్లు కూల్చేస్తే అభివృద్ధి జరిగినట్లేనా అని ప్రతిపక్ష నాయకుడు జగన్ అంటున్నారు.. అభివృద్ధి ఆకాశంలో చేయరు. భూమిపైనే చేస్తారు.. ప్రగతి కోసం కొందరి ఇళ్లు తొలగించక తప్పదు.. వారికి సముచిత పరిహారం అందిస్తాం. ఏ ఒక్కరికి అన్యాయం జరగదు. 13 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టి ఆ ప్రాంతాన్ని ఒక టౌన్‌షిప్‌లా మారుస్తాను. వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి వైఎస్ ప్రభుత్వంలో హౌసింగ్ మంత్రిగా ఉండి ఇక్కడ హౌసింగ్ బోర్డుకు చెందిన 50 ఎకరాలు అవినీతికి పాల్పడి ఇందూ సంస్థకు ఇచ్చారు. భూ కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. అందులో ప్రతిపక్ష నేత జగన్ ఎ-1 ముద్దాయి. వాళ్లు అక్రమంగా ప్రభుత్వ భూమిని కార్పొరేట్ సంస్థకు ధారాదత్తం చేస్తే.. మేము ప్రభుత్వ స్థలంలో 13 వేల మంది పేదలకు ఇళ్లు కట్టించి వారికి ఆస్తి భద్రత ఇస్తున్నాం. చామకాలువ, కుందూనదిని ఆధునికీకరించి పచ్చని తోరణంగా మార్చి ఆహ్లాదం పంచే ప్రదేశంగా మారుస్తాం. రోడ్ల విస్తరణ పట్టణ ప్రజల 30 ఏళ్ల స్వప్నం. ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేస్తే 85 శాతం ప్రజలు రోడ్డు విస్తరణ చేయాలని అన్నారు. మరుసటి రోజే పనులు చేపట్టాం. జగన్ పులివెందులలో ఒక్కరోజు ఉండడు.. అమరావతికి రాడు..

నంద్యాలలో మాత్రమే 11 రోజులుగా తిష్టవేసి ఇంటింటికి తిరుగుతున్నాడు. నంద్యాల మీద ఎందుకంత ప్రేమ? ఓట్ల కోసమే అబద్ధాలు చెబుతూ మీ ముందుకు వస్తున్నాడు. తప్పులు చెప్పేవారికి, అవినీతి అక్రమార్కులకు ఓటుతోనే సమాధానం చెప్పండ'ని సీఎం సూచించారు.

ఆర్యవైశ్యుల రక్తంలో రౌడీయిజం లేదు

రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, మంత్రి సిద్దా రాఘవులు, ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ టీజీ భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సభలో సీఎం మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపారాల్లో రాణిస్తున్నారని, వారు సౌమ్యులని, రౌడీయిజం, గుండాయిజం చేస్తామంటే ఓటుతో బుద్ధి చెబుతారని చంద్రబాబు అన్నారు. 'ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు పూచి నాది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ కారణంగా అధికారికంగా ఏమీ చెప్పలేక పోతున్నాను' అన్నారు. అనంతరం సీఎం ను ఆర్య వైశ్యులు ఘనంగా సత్కరించారు.

రూ.1,000 కోట్లతో కాపు కార్పొరేషన్ మా ఘనత

కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సెలిమశెట్టి రామానుజ, డైరెక్టర్లు వెదుర్ల రామచంద్రరావు, మురళి, ఆర్‌జీఎం విద్యా సంస్థల అధినేత శాంతిరాముడు ఆధ్వర్యంలో కాపు బలిజ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల్లో పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఫెడరేషన్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఇంకా' రూ.1,000 కోట్లతో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు స్వయం ఉపాధి కల్పిస్తాం. అలాగే కాపు విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. మన ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. అని అన్నారు.

సామాజిక వర్గాలకు టీడీపీతోనే న్యాయం

'వివిధ సామాజిక వర్గాలకు రాజకీయ, ఆర్థిక, విద్య రంగాల్లో టీడీపీ ద్వారానే సముచిత న్యాయం జరిగింది. 2004, 2009లో కాపు బలిజలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తే, 2014లో కాపు రిజర్వేషన్ అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చి చట్టబద్ధత కోసం కృషి చేస్తున్నా. మంజూనాథ్ కమిషన్ నివేదికను త్వరలో తెప్పించి కేంద్రానికి పంపించి రిజర్వేషన్ కల్పించే పూచి నాది. కాపు కార్పొరేషన్ ద్వారా పేద కాపు, బలిజ, ఒంటి తెలగ వర్గాలకు స్వయం ఉపాధి, విదేశీ, ఉన్నత విద్యకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించే బాధ్యత నేనే తీసుకుంటా' అని హామీ ఇచ్చారు.

మౌజులు, ఇమామ్‌లకు వేతనాలు ఇచ్చిన ఘనత టీడీపీదే:

ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమాన్, నేషనల్ విద్యా సంస్థల అధినేత ఇంతియాజ్ ఆధ్వర్యంలో జరిగిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. కడప, విజయవాడలో హజ్ యాత్రకు అనుకూలంగా హజ్ హౌస్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లిం మౌజులు, ఇమామ్‌లకు గౌరవ వేతనం రూ.3 వేలు, రూ.5 వేలు ఇచ్చిన ఘనత టీడీపీదే. నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డి చిన్న సంఘటనలో 17 మంది ముస్లిం యువతపై కేసులు పెట్టి రౌడీషీట్ తెరిపించారు. కుందూనది తీరంలో గేదెల మేపేందుకు వెళ్లిన అభం శుభం తెలియని ముగ్గురు ముస్లిం బాలికలను అత్యాచారం చేసి నదిలో పడేస్తే.. తల్లిదండ్రులు కేసు పెట్టమని పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. శిల్పా బావమరిది ఆదిరెడ్డి రూ.10 వేలు చేతిలోపెట్టి కేసు లేకుండా చేశారు. సంగతి బాధితులు చెబుతుంటే కన్నీళ్లు వచ్చాయి. అలాంటి వారికా ఓట్లు వేసేది..? అన్నారు.

శిల్పా సహకార రుణాలను చెల్లించొద్దు

శిల్పా సహకార సంస్థకు చట్టబద్ధత లేదు. ఆ సంస్థకు ఛైర్మన్ శిల్పా కోడలు, సెక్రెటరీగా ఆయన భార్య, కుటుంబ సభ్యులే సభ్యులుగా ఉన్నారు. చట్టబద్ధత లేకుండా కొనసాగిస్తున్న సంస్థపై విచారణ చేయిస్తా. ఆ సంస్థలో తీసుకున్న రుణాలను ఒక్కరు కూడా చెల్లించవద్ద'ని మహిళలకు సూచించారు. సీఎంతో పాటు అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఆదినారాయణరెడ్డి, అఖిలప్రియ పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకుంటాం : సీఎం చ్రందబాబు


మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివారం వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల డివిజన్ వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ జి.రవికృష్ణ అధ్యక్షతన దివ్యాంగుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగులను ద్దేశించి మాట్లాడుతూ 2014 ఎన్నికలను తాము ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను రూ.1500లకు పెంచామన్నారు. వికలాంగుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు టీడీపీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు. **- నంద్యాల**

చంద్రబాబును కలిసిన శిల్పా భూ కబ్జా బాధితులు


సీఎంతో మాట్లాడుతున్న చాబోలు బాధితులు

ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి మూలింటి మారెప్పల ఆధ్వర్యంలో చాబో లుకు చెందిన శిల్పా భూకబ్జా బాధితులు సీఎం చంద్రబాబును ఆదివారం కలిశారు. చాబో లులో నీటి అవసరాల కోసం 9.13 ఎకరాల్లో ఊట చెరువు నిర్మించాలని, ఇతరుల భూములతో పాటు అదే గ్రామానికి చెందిన కడియం మార్తమ్మకు చెందిన 2.15 ఎకరాల భూమిని తీసుకున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. ఊట చెరువును నిర్మించకుండా తమ సొంతానికి శిల్పామోహన్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి, పోచా మాధవరెడ్డి వాడుకుంటున్నారని ఆరోపించారు. న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. **-నంద్యాల**


సీఎంతో మాట్లాడుతున్న ముస్లిం మహిళ


గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు శివ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో ర్యాలీ


సీఎంతో సమావేశంలో పాల్గొన్న దివ్యాంగులు



టీ తాగుతున్న సీఎం


సీఎంను సన్మానిస్తున్న మహిళలు


మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి


ఆర్పీఎస్ తరపున బైరెడ్డి ప్రచారం


సీఎంకు జ్ఞాపికను బహూకరిస్తున్న బలిజలు



నేటి నుంచి మద్యం షాపులు బంద్: ఎక్సైజ్ సీఐ

చాగలమర్రి: నంద్యాల ఉప ఎన్నిక దృష్ట్యా సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి 23వ తేదీ పోలింగు ముగిసే వరకు మద్యం షాపులు మూసి వేస్తున్నట్లు ఆళ్లగడ్డ ఎక్సైజ్ సీఐ చంద్రహాస్ తెలిపారు. ఓట్ల కౌంటింగ్ రోజు 28వ తేదీ కూడా మద్యం షాపులు మూసి వేస్తున్నట్లు తెలిపారు. మద్యం దుకాణాలకు మూసివేసే ఆయా కేంద్రాలకు సీలు వేస్తామని తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా చెన్నకేశవ పల్లకి మహోత్సవం



చెన్నకేశవస్వామి గ్రామోత్సవం

చాగలమర్రి: మల్లేవేముల గ్రామ సమీపంలోని వెల్లాల క్షేత్రంలో చెన్నకేశవ, భూదేవి, శ్రీదేవి విగ్రహాల పల్లకి మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా చెన్నకేశవ, శ్రీదేవి, భూదేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, ఈవో మద్దిలేటి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం ప్రత్యేక పూజలు



బోనాలు తీసుకెళ్తున్న ఇంజేడు గ్రామస్థులు



ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న మహిళలు

ఉయ్యాలవాడ: ఇంజేడు గ్రామస్థులు ఆదివారం వర్షం కోసం గంగమ్మకు బోనాలు సమర్పించారు. మహిళలు అభిషేకం చేసి, పట్టువస్త్రాలు సమర్పించి, పసుపు కుంకుమ ధరించి పూలమాలలో ప్రత్యేకంగా అలంకరించారు. కాయా కర్పూరం సమర్పించి నైవేద్యం పెట్టారు. రజకులు ఏర్పాటు చేసిన దివిటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు.

చాగలమర్రిలో..

మండల కేంద్రంలో గాంధీ బజార్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో వర్షం కోసం మహిళలు సామూహిక వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ఆకు పూజ చేసి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి మహిళలు పాల్గొన్నారు.

‘చైనా వస్తువులను బహిష్కరించాలి’



స్వదేశీ జాగరణ మంచ్, గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

ఆళ్లగడ్డ: చైనా వస్తువులు బహిష్కరించాలని కోరుతూ పట్టణంలో స్వదేశీ జాగరణ మంచ్, గణేశ్ ఉత్సవ కమిటీ కార్యదర్శి న్యాయవాది నీలకంఠం ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ చేశారు. భారత్ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్‌కు వత్తాసు పలుకున్న చైనా వైఖరిని నిరసిస్తూ, ఆ దేశం తయారు చేసిన వస్తువులను కొనరాదని నినాదాలు చేశారు. దేశానికి ఓ వైపు స్నేహ భావం వ్యక్తం చేస్తూనే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న చైనాను ఆర్థికంగా దెబ్బతీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు పడకండ్ల మల్లికార్జునరెడ్డి, మధు, అన్నయ్యా ఆచారి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కోసం ఉద్యమం: ఎస్టీయూ



ఎస్టీయూ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

ఆళ్లగడ్డ: ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న డిమాండుతో ఉద్యమం చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఎస్టీయూ నాయకుడు బాలరాజు అధ్యక్షతన ఆదివారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ అమలు చేసి జీవీగా పదోన్నతులు కల్పించాలని, 398 ఉపాధ్యాయులకు స్పెషల్ టీచర్ సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు, పండిట్ పదోన్నతులు వంద శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పీఆర్సీ 2018 నూతన కమిషన్ నియమించి పాత బకాయిలు విడుదల చేయాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో పదోన్నతులు కల్పించి, ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు వెంకటరాముడు, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, జయరాజు, పరమేష్‌గౌడు, చాంద్, అమీర్, నాగేంద్ర, బాబురావు, రాజశేఖరరెడ్డి, దాసు, ప్రసాదరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నేడు జిల్లా వ్యాప్త బంద్: ఏఐఎస్ఎఫ్

ఆళ్లగడ్డ: జిల్లా కేంద్రమైంలోని కట్టమంచి పాఠశాలలో పదోతరగతి చదువుచున్న అమ్మాయి మరణానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా పిలుపునిచ్చినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయుడు తెలిపారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో మాట్లాడుతూ మరణించిన విద్యార్థినికి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా వయోజనుల పరీక్ష



శిరివెళ్లలో పరీక్ష రాస్తున్న వయోజనులు



ఉయ్యాలవాడలో..

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని సాక్షరభారత్ కేంద్రాల్లో విద్య నేర్చుకున్న వయోజనులకు పరీక్షలను ఆదివారం నిర్వహించినట్లు ఎంపీడీవో రాముడు చెప్పారు. గ్రామాల్లోని నిరక్షరాస్యులైన వయోజనుల కోసం కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో సాక్షరభారత్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వీటి ద్వారా విద్య నేర్చుకున్న వయోజనులకు ఈ పరీక్ష నిర్వహించామన్నారు. ఈ పరీక్షకు 1200 మంది వయోజనులు హాజరయ్యారన్నారు. వీరందరికి విద్య నేర్చుకున్నట్లుగా ధ్రువీకరణ పత్రాలను అందిస్తామని తెలిపారు.

చాగలమర్రిలో..

మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఆదివారం వయోజనులకు ఎన్ఐఓఎస్ పరీక్షలను నిర్వహించారు. 350 మంది వయోజనులకుగాను 330 మంది వయోజనులు ఈ పరీక్షకు హాజరైనట్లు సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆదినారాయణ, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లోని 13 సాక్షరభారత్ కేంద్రాలలో 260 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంపీడీవో సద్దు ఐబాయి తెలిపారు. శిరివెళ్ల, ఎర్రగుంట్ల తదితర గ్రామాల్లో పరీక్ష కేంద్రాల్లో ఎంఈవో మహబూబ్‌బాషాతో కలిసి తనిఖీ చేశారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో సాక్షర భారత్ కేంద్రాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో సాక్షర భారత్ మండల సమన్వయ కర్త అబ్దుల్ కరీం, ఎర్రగుంట్ల కార్యదర్శి మహేశ్వరి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

మండలంలో ఎన్ఐఓఎస్ పరీక్షను ఆదివారం పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బాలన్న పరిశీలించారు. 20 మంది నూతన అక్షరాస్యులకు పరీక్ష రాయించారు. కార్యక్రమంలో గ్రామ కోఆర్డినేటర్లు దేవమ్మ, బాషా పాల్గొన్నారు.

రుద్రవరంలో..

మండలంలో ఆదివారం ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించినట్లు మండల కోఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీలో 20 మంది చొప్పున పరీక్షలు రాశారని తెలిపారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులకు అక్షరాస్యతను నేర్పటమే లక్ష్యమన్నారు. సాక్షరభారత్ కేంద్రాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.

‘మొక్కల పెంపకానికి చర్యలు’

ఉయ్యాలవాడ: మండలంలోని గోవింద పల్లె మెట్ట నుంచి పుచ్చకాయలపల్లె ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపుల ఏర్పాటు చేసిన మొక్కల పెరుగుదలకు కృషి చేస్తున్నామని అవుకు రెంజ్ బీట్ అధికారి సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మొక్కలు చనిపోయిన చోట 120 కొత్త మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ గతంలో నాటిన మొక్కల చుట్టూ ఉన్న కలుపు మొక్కలు తొలగించి, పాదులు తీస్తున్నట్లు తెలిపారు. మొక్కలకు ట్రీ గార్డ్సు ఏర్పాటు చేసి సంరక్షిస్తామని తెలిపారు. అందరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బాషా పాల్గొన్నారు.

‘చందలూరులో పారిశుధ్య పనులు’

రుద్రవరం: మండలంలోని చందలూరు గ్రామంలో ఆదివారం పారిశుధ్య పనులు నిర్వహించినట్లు సర్పంచ్ నరసింహుడు, కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. రోడ్లపై ఉన్న మురికి నీటిని మట్టిని తొలగించారు. అలాగే నీటి ట్యాంకు సమీపంలో ఉన్న మురికి కాలువలో పూడిక తీయించారు. బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లించారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్



రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!


టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

స్థానికేతరులు వెళ్లిపోండి: కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్): ఉప ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందని, స్థానికేతరులు జిల్లాను వదిలి వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచార గడువు ముగిసిన వెంటనే ప్రచారం కోసం వచ్చిన జిల్లా యేతర ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ పార్టీల ప్రధాన నాయకులు జిల్లాను వీడి వెళ్లాలన్నారు. నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాల్లో 215 అత్యంత సామ స్యాత్మక పోలింగ్ కేంద్రాలుగాను, ఇందులో 141 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మకం, 74 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగాను, 40 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. గుర్తించామన్నారు. ఈ ఉప ఎన్నికలో పోటీ తీవ్రస్థాయిలో ఉందన్నారు. సమస్యాత్మక ప్రాం తాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 110 లొకేషన్లుగా విభ జించామన్నారు. నియోజకవర్గం అంతా 18 కి.మీటర్ల మేర ఉందన్నారు. 6 ప్యారా మిలిటరీ బలగాలు బందోబస్తులో పాల్గొంటున్నాయని తెలిపారు. 255 పోలింగ్ కేంద్రాలను వెబ్ క్యాస్టింగ్ విధానాన్ని ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల ప్రాంతంలో 4 మోడల్ పోలింగ్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. క్యూలైన్లు, నీటి వసతి తదితర మౌలిక వసతులన్నీ సమకూర్చామన్నారు. పోలింగ్ సిబ్బందికి రెండు దఫాల్లో సంపూర్ణ శిక్షణ ఇచ్చామన్నారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్త లు తీసుకున్నామన్నారు.

● ఓటు హక్కు వినియోగించుకోవాలి

నియోజకవర్గంలో 2,18,858 ఓటర్లు ఉండగా 1,94,110 మందికి స్లిప్పు లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి పోలింగ్ కేంద్రం స్థాయి అధికా రులే ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. ఓటర్లను భయభ్రాం తులకు గురి చేసే వ్యక్తులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏడీఎస్ (స్థానికంగా లేనివారు, మరణించినవారు, ఇల్లు మారిపోయినవారు) లిస్టులో 24,748 ఓటర్లు ఉన్నారని తెలిపారు. జాబితాలో పేరు ఉండి స్లిప్పులు లేకపోయినా, స్లిప్పులు ఇచ్చి ఏడీఎస్‌లో పేరు లేకపోయినా ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఓటరు కార్డు, పాన్ కార్డు, డ్రైవిం గ్ లైసెన్స్, పట్టాదారు పాసుపుస్తకం గుర్తింపు కార్డులను చూపించాల న్నారు. నియోజవర్గంలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు జిల్లాలో ఎక్కడ పని చేస్తున్నా.. వారికి వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

● రూ.65 లక్షల నగదు స్వాధీనం: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో శనివారం వరకు రూ.65 లక్షల నగదును స్వాధీనం చేసుకు న్నామని, అలాగే 23 కేసులు నమోదు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెండో జాయింట్ కలెక్టర్ రామస్వామి, డీఆర్‌వో గంగాధ రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుపై అపోహలు వద్దు

● బయటివారికి తెలిసే అవకాశం లేదు

● కలెక్టర్ సత్యనారాయణ

వీవీపీఏటీ(ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్) ద్వారా ఓటరు మాత్రమే తాను వేసిన ఓటు వివరాలు తెలుసుకోవచ్చని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవి బయటికి తెలియవని ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేఖరులతో మాట్లాడారు. పోలింగ్‌కు ఎలక్ట్రానిక్ మిషన్లతో పాటు వీవీపీఏటీలను ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల ఉపఎన్నికలో మొదటిసారిగా వీవీపీఏటీలను వినియోగిస్తున్నారని.. ఈ విధానంలో ఓటు ఏ పార్టీకి వేసిందీ ఇతరులు తెలుసుకునే వీలు ఉండదని అన్నారు. ఓటరుకు మాత్రమే తాను వేసిన ఓటు వివరాలు 7 సెకండ్లు కనిపిస్తాయని అన్నారు. వీవీపీఏటీలనుంచి ఎట్టి పరిస్థితుల్లో స్లిప్పులు బయటకు రావని తెలిపారు. కాబట్టి వీవీపీఏటీ విధానంపై ఎలాంటి అపోహలు వద్దని కలెక్టర్ తెలిపారు.

పట్టణాల్లో ఇసుక ధర పట్టికలు

కర్నూలు(కలెక్టరేట్): జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో ఇసుక అమ్మాల్సిన ధరల పట్టిక ఫ్లెక్సీలను ఇసుక ధరల కమిటీ ఏర్పాటు చేసింది. జిల్లాలో ఇప్పటి వరకు ఈర్లదిన్నె పడిదెంపాడు, వేముగోడు, బిజినవేముల, శాతనకోట, లక్కందిన్నె, ముద్దటమాగిలో-2, గుండ్రేవులలో 2 మొత్తం కలిపి 10 రీచ్‌లను గుర్తించారు. ఆయా రీచ్‌ల ఇసుక ధరల కమిటీ నిర్ణయించింది. కలెక్టర్ సత్యనరాయణ ఈ కమిటీలో ఛైర్మన్‌గా, మైనింగ్ ఏడీ కన్వీనర్‌గాను, ఎస్పీ, డీటీసీ, ఇరిగేషన్ ఈఈలు కమిటీ సభ్యు లుగా ఉన్నారు. కలెక్టర్ ఉండగా, ఒక ట్రాక్టర్ ఇసుక బాడుగ రూ. 1000, లోడింగ్ చార్జీలు రూ.400, డ్రైవర్ బత్తా రూ.300 మొత్తం కలి పి 1700, రీచ్ నుంచి 5 కిలో మీటర్ల దూరంలో ఉంటే కిలో మీటరుకు రూ.11 అదనంగా చెల్లించాలి. 5 కి.మీ నుంచి 20 కి.మీ లోపు ఉంటే కిలో మీటరు రూ.15, 20 కి.మీ కంటే పైన ఉం టే కిలో మీటరుకు రూ. 28 అద నంగా చెల్లించాలి. కమిటీ నిర్ణ యించిన ధరల కంటే ఎక్కువ ధరకు విక్ర యిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రధాన పట్టణాల్లో ఇసుకను అమ్మా ల్సిన ధరల పట్టిక ఫ్లెక్సీలను కలెక్టరేట్, ప్రధాన కూడళ్ల, మండలాల్లో ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

త్వరలో మరో ఆరు రీచ్‌లకు అనుమతులు

ఇసుక అమ్మవలసిన ధరలు (ట్రాక్టర్ ఒక్కింటికి)

కర్నూలు	రూ.2,250/-
ఆదోని	రూ.2,000/-
ఆత్మకూరు	రూ.2,500/-
డోన్	రూ.3,000/-
నంద్యాల	రూ4,500/-

జిల్లాలో ఉన్న 10 ఇసుక రీచ్‌లతో పాటు మరో 6 రీచ్‌లకు అనుమతులు ఇవ్వ నున్నారు. గుడికంబాలి వద్ద-3, నదిచాగి వద్ద-2, నాగులదిన్నె వద్ద ఒక రీచ్‌లకు వారం పది రోజుల్లో అనుమతులు ఇవ్వను న్నట్లు జియాలజిస్టు అమీర్ తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల రక్షణ చట్టం తేవాలి

● యాజమాన్యాల సంఘం డిమాండ్

కర్నూలు(ఎడ్యుకేషన్): ప్రైవేట్ పాఠశాలల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మాంటిస్సోరి పాఠశాలలో రాష్ట్రస్థాయి సమావేశం రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య అధక్షతన జరిగింది. ఈ సందర్భంగా కట్టమంచి పాఠశాలలో విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యకు సంతాపం తెలిపారు. ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షుడు ఏ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంస్థ కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై ఆసుపత్రిలో విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. 3వ పట్టణ పోలీసు స్టేషన్‌కు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ర్యాలీగా వెళ్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

● నేడు జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల బంద్

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై చేసిన దాడికి నిరసనగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, మనోహర్‌రెడ్డి, వావిలాల మునిరెడ్డి, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నై-ముంబై మార్గంలో విద్యుత్ రైళ్లు ప్రారంభం

తొలిసారిగా ఆదోనికి చేరుకున్న విద్యుత్ రైలు

ఆదోని: చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలో ఆదివారం నుంచి విద్యుత్ రైళ్లు ప్రారంభమయ్యాయి. దశాబ్ధంపైగా డీజిల్ ఇంజన్‌తో నడిచిన ఈ మార్గంలో ఆగస్టు 20వ తేదీ తొలి సారిగా గుంతకల్లు- ఆదోని-వాడీల మధ్య విద్యుత్ రైలు నడిచింది. చెన్నై-ముంబై రైలు మార్గం మొత్తం 1253 కి.మీ. ఇందులో చెన్నై-రేణుగుంట-గుంతకల్లు-ఆదోని-మంత్రాలయం-వాడీ వరకు 677 కి.మీలు రైలు మార్గాన్ని అధికారులు విద్యుదీకరించారు. ఇప్పటికే ఈ మార్గంలో పూణె-ముంబైల మధ్య 192 కి.మీ విద్యుత్ రైలు మార్గం ఉంది. కాగా వాడీ- షోలాపూర్-పూణెల మధ్య 485 కి.మీలు విద్యుధీకరిస్తే చెన్నై-ముంబై మొత్తం రైలు మార్గమంతా విద్యుదీకరణ అయినట్లే. ఇదిలా ఉండగా ఆదివారం ముంబై-చెన్నైకు వెళ్లే 11028 ముంబై మెయిల్, చెన్నై- యాగ్మూర్ నుంచి దాదర్‌కు వెళ్లే 12164 నంబర్‌గల చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లను అధికారులు వాడీ వరకు విద్యుత్ మార్గం గుండా నడిపించారు. డీజిల్‌తో కాకుండా విద్యుత్ ద్వారా రైలు నడవడం ఇదే ప్రథమం.



ఆదోనికి చేరుకున్న చెన్నై-ముంబాయి విద్యుత్ రైలు

ఉర్దూ వర్సిటీకి రూ.12 కోట్లు: రిజిస్ట్రార్

కర్నూలు(ఎడ్యుకేషన్): కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.12 కోట్లు విడుదల చేసినట్లు ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సత్తార్ సాహెబ్ తెలిపారు. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం స్థానిక వర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్తార్ సాహెబ్ మాట్లాడుతూ మంజూరైన రూ. 12కోట్ల నిధులతో అకాడమిక్ బ్లాక్, అడ్మినిస్ట్రేట్ బ్లాక్, మహిళా హాస్టళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో వివిధ హోదాల్లో పని చేసి విశ్రాంతి చెందిన ఆచార్య కాశింవలి ఖాన్ వర్సిటీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ఏడాది 4 కోర్సులు, ఈ ఏడాది 4 కొత్త కోర్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరంలో పీజీ సెట్ అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు. యూనివర్సిటీలో పని చేస్తున్న ఎకనామిక్స్, ఆంగ్లశాఖ అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ కింద శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అనబెల్, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** నేనే రాజు నేనే మంత్రి, లై, ఫిదా, **భరత్ కాంప్లెక్స్:** లై, నక్షత్రం, ప్రతీకారం **విక్టరీ:** బాహుబలి 2.

విద్యుత్ వేళల్లో మార్పు: ఏఈ పక్కీరయ్య

దొర్నిపాడు: త్రీఫేస్ విద్యుత్ వేళల్లో మార్పు చేసినట్లు ఏఈ పక్కీరయ్య ఆదివారం తెలిపారు. గ్రూపు-ఎ కింద బుగ్గరెడ్డిపల్లె, చాకరాజువేముల, డబ్ల్యూకొత్తపల్లె, డబ్ల్యూ. గోవిందిన్నె గ్రామాలకు తెల్లవారుజామున 4 గంటల నుంచి 11 గంటల వరకు, గ్రూపు-బి కింద అమ్మిరెడ్డినగర్, అర్జునా పురం, వెంకటేష్‌నగర్, రామచంద్రాపురం, కొండాపురం, భాగ్యనగరం గ్రామాలకు రాత్రి 9 నుంచి తెల్లవారు జాము 4 గంటల వరకు సరఫరా చేస్తామని తెలిపారు. రైతులు విద్యుత్ వేళల్లో మార్పును గమనించాలని విద్యుత్ ఏఈ పక్కీరయ్య తెలిపారు.

రహదారులు అధ్వానం

● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు ● అవస్థలు పడుతున్న గ్రామీణ ప్రజలు

రుద్రవరం: పల్లెలు పట్టుకొమ్మలు. పాలకుల నిర్లక్ష్యానికి పల్లెసీమల అభివృద్ధి నీరుగారిపోతోంది. రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో గ్రామీణ ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

గ్రామీణ రహదారులు అధ్వానం

గ్రామీణ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. గ్రామాలకు మధ్యన ఉన్న రహదారులు గుంతలమయంగా మారాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పంట దిగుబడులు కూడా ఇళ్లకు చేరవేసుకునేందుకు రైతులు నానా కష్టాలు ఎదుర్కొంటున్నారు. బాటసారులు కూడా ఇబ్బంది పడుతున్నారు.

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

రోడ్డు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

మండలంలో 42 గ్రామాలు

మండలంలో 20 పంచాయతీలు, 22 మజరా గ్రామాలు మొత్తం 42 గ్రామాలు ఉన్నాయి. వీటిలో 49,003 మంది నివాసం ఉంటున్నారు. ప్రజా సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదు. పంచాయతీల్లో మంజూరైన నిధులతో అరకొర పనులు తప్ప అభివృద్ధి జరగటం లేదని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని లింగందిన్నె, అప్పనపల్లె, పందిర్లపల్లె, చిలుకలూరు, పేరూరు, బి.నాగిరెడ్డిపల్లె, సుగాలితండా, తిమ్మనపల్లె గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. ఎల్లావత్తుల నుంచి శిరివెళ్ల, బీరవోలు నుంచి కొత్తూరు, రుద్రవరం నుంచి కోటకొండ, నాగులవరం నుంచి నక్కలదిన్నె, నాగులవరం నుంచి టి.లింగందిన్నె, నరసాపురం నుంచి తిమ్మనపల్లె, ఆలమూరు నుంచి బాలస్వామిబావి తండా, రుద్రవరం నుంచి అహోబిలం రోడ్డు అధ్వానంగా ఉన్నాయి.


నాగులవరం- చందలూరు రహదారి


అసంపూర్తిగా ఉన్న చిలుకలూరు కల్వర్టు


ప్రమాదకరంగా లాలాయిపేట కల్వర్టు

నివేదికలు పంపాం



గ్రామీణ రహదారుల నిర్మాణానికి నివేదికలు పంపాం. ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. రహదారుల నిర్మాణం పూర్తయితే గ్రామాల ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం ఉపాధిహామీ పథకం పంచాయతీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.

- మదనమోహన్, పీఆర్ ఏఈ, రుద్రవరం

మరమ్మతులు చేయించండి



గ్రామీణ రహదారులు అధ్వానంగా ఉన్నాయి. మరమ్మతులు చేయిస్తే రాకపోకలు సౌకర్యంగా ఉంటుంది. పేరూరు, ఎర్రగుడిదిన్నె, చిలకలూరు గ్రామాల మధ్య రహదారి కంకర తేలి ఉంది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

- తిరుపతిరెడ్డి, రుద్రవరం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

శుద్ధ జలం అందించడమే లక్ష్యం

సిద్ధారెడ్డి, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్



చాగలమర్రి: ప్రజలకు శుద్ధ జలం అందించడమే లక్ష్యమని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్ధారెడ్డి అన్నారు. గ్రామాల్లో తాగు నీటికి కొరత లేకుండా ఆయా పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు తగు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. తాగు నీటి సరఫరా చేసేందుకు నిధుల కొరత లేదని తెలిపారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మరిన్ని వివరాలు..

ప్ర: నీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: మండలంలోని తిప్పనపల్లె గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ. 11.50 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేస్తున్నాం.

ప్ర: గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారా?

జ: గ్రామాల్లో ప్రస్తుతం నీటి సమస్య లేదు. పెద్దబోదనం పాఠశాల వద్ద నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: మండలంలో నీటి వనరుల పరిస్థితి ఎలా ఉంది?

జ: మండలంలో 34 ఓవర్‌హెడ్, 25 మినీ ట్యాంకులు, 26 పంప్ హౌస్ పథకాలు, 227 చేతి పంపులు పని చేస్తున్నాయి.

ప్ర: తాగు నీటి అవసరాలు తీర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: 14వ ఆర్థిక సంఘం నిధులతో తాగు అవసరాలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: ఓడీఎఫ్ గ్రామాల్లో మరుగు దొడ్ల పని తీరు ఎలా ఉంది?

జ: మండలంలో చింతలచెరువు, తోడేండ్లపల్లె, రాంపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాలను గుర్తించాం. రాంపల్లెలో 56, బ్రాహ్మణపల్లెలో 51, తోడేండ్లపల్లెలో 160, చింతలచెరువులో 203 మరుగుదొడ్ల పనులు పూర్తి చేశాం.

ప్ర: ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నారా?

జ: మండలంలోని మల్లెవేముల ఎస్ఎస్ ట్యాంకు ద్వారా ఏడు గ్రామాలకు నీటి సరఫరా కల్పించేందుకు కేసీ కాలువ నుంచి నీరు విడుదల చేస్తే ట్యాంకుకు నీరు నింపి గ్రామాలకు నీటి సరఫరా చేస్తాం.

'అభివృద్ధే టీడీపీని గెలిపిస్తుంది'

చాగలమర్రి: అభివృద్ధి పథకాలే టీడీపీని గెలిపిస్తాయని తెలుగు యువత మండల అధ్యక్షుడు మాబులాల్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం భూమా యువసేన సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ ప్రచార కార్యదర్శి బురానుద్దీన్, యువసేన సభ్యులు షాబుల్, నాగూర్ వలి, ఇమాం హుసేన్, అబ్దుల్లా, గౌస్ లాజం, అలి, హాజీం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాబులాల్

కనక దుర్గమ్మకు పూజలు

రుద్రవరం: నాగంబావి సమీపంలోని కనకదుర్గమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. నిమ్మకాయల హారాలు, పూల హారాలు నైవేద్యం సమర్పించారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	నేను రాజునేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	50
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	20
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	60
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80

'దోమల నివారణతో వ్యాధులు దూరం'

ఉయ్యాలవాడ: దోమల నివారణతో వ్యాధులు దూరమవుతాయని కస్తూర్బా పాఠశాల హెచ్‌వో అంజమ్మ అన్నారు. ఆదివారం ప్రపంచ దోమల నివారణ దినాన్ని నిర్వహించారు. పాఠశాల చుట్టు ఉన్న కలుపు మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.


దోమల నివారణ ఫ్లెక్సీలతో విద్యార్థులు

వరి పంట దున్నివేత.. పదిమందిపై కేసు

రుద్రవరం: తాము వరినాటు వేస్తుండగా ఆదివారం సాయంత్రం కొందరు ట్రాక్టర్‌తో దున్నివేసినట్లు చిత్రేణిపల్లె గ్రామానికి చెందిన దూదేకల దస్తగిరి ఫిర్యాదు చేశాడు. సర్వే నెం.773/1, 773/2లోని 3.80 ఎకరాల్లో వరినాటు వేస్తుండగా ట్రాక్టర్‌తో దున్నివేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడని ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు. తొక్కించివేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బాదుల్లా, కాల్వ రామచంద్రుడు, బాల హుసేని, ఇమాం హుసేని, పెద్ద హుసన్, చిన్న హుసన్, చిన్న దస్తగిరి, చిన్నమ్మ, దస్తగిరమ్మ, మరొకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇక తెరవెనుక వ్యూహాలు!

● అసంతృప్తులకు గాలం వేస్తున్న పార్టీలు

● నేటి సాయంత్రంతో ప్రచారానికి తెర

కర్నూలు - ఆంధ్రజ్యోతి: నంద్యాల నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం 5 గంటల తరువాత నిశ్శబ్ద రాజకీయం ప్రారంభం కానుంది. నేతల ప్రసంగాలు.. ఇంటింటి ప్రచారాలతో సుమారు 15 రోజులపాటు హోరెత్తింది. ఉప పోరు ప్రచారానికి ఈ రోజు ఆఖరు. మిగిలిన కొన్ని గంటల సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులు వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారు. 23వ తేది ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుంది. ఓటరు తీర్పుపై వైసీపీ, టీడీపీ అభ్యర్థులు ఎవరికి వారు తమకే అనుకూలమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

అధినేతల ప్రచారం..

నంద్యాల ఉప ఎన్నికను 2019 ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావిస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభర్థి శిల్పా మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్‌ఖాదర్‌తో పాటు 15 మంది బరిలో ఉన్నారు. మొదటి నుంచి టీడీపీ, వైసీపీల మధ్య నువ్వా.. నేనా అనే స్థాయిలో పోరు సాగింది. ఆ తరువాత అభివృద్ధి మంత్రం పని చేయటంతో టీడీపీ హవా మొదలైంది. దీంతో వైసీపీ అధినేత జగన్ ప్రచార బరిలోకి దిగారు. ఈ నెల 9వ తేది నుంచి ఇక్కడే తిష్టవేసి సామాన్య నాయకుడిలా రోడ్డుషో, ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సైతం ఇక్కడే తిష్ఠవేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు సైతం ప్రచారానికి సై అన్నారు. రెండు రోజులుగా ఇక్కడే ఉంటూ రోడ్డు షోలు, ఆత్మీయ సమావేశాలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. తెలుగు తమ్ముళ్లలో మరింత జోష్ నింపారు. సీఎం అందించిన ప్రచార టానిక్ ఈ 48 గంటలు పని చేసి ఓట్ల రూపంలో టీడీపీకి కలిసోస్తుందని ఆ పార్టీ బలంగా నమ్ముతుంది. ఓ పక్క ప్రతిపక్ష నేతను ఎండగడుతూ.. మరో పక్క వైసీపీ అభ్యర్థి శిల్పాపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ.. భూమా కలల సాకారం, నంద్యాల అభివృద్ధి, సుందర నంద్యాల అంటూ ఓటర్లను ఉత్తేజపరిచారు. పీ సీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి కాంగ్రెస్ అ భ్యర్థి అబుల్‌ఖాదర్‌కు మద్దతు గా పాదయాత్రలతో ఓ ట ర్లను ఆకట్టు కునే ప్ర యత్నం చేశారు. ప్రధానంగా ముస్లిం ఓటర్లను ఆ కట్టుకునే ప్రయత్నం చేశారు.

ఈ రెండు రాత్రులే కీలకం..

ఓట్లు సంపాదించుకోవడానికి చివరి రెండు రాత్రులు కీలకం కానున్నాయి. ఇ ప్పటికే చాలాచోట్ల ఓటుకు రూ. వెయ్యి నుంచి రూ.2 వేల వరకు పంపిణీ చేశారు. చిన్న చిన్న నాయకులను కొనుగోలు చేశారు. ఎవరికీ ఓట్లు వేయాలో జనం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. అయితే.. కొందరు ఎక్కువ డబ్బిచ్చిన వారికే ఓటు అన్నట్లు వ్యవహరిస్తారని నాయకులు భావిస్తున్నారని తెలిసింది. అందుకే మిగిలిన పనిని రెండు రాత్రుల్లో ముగించాలని భావిస్తున్నారు. కీల కమైన ఈ కొన్ని గంటల్లో ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంది. ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి 35 వేలకు పైగా ముక్కుపుడకలు పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అసంతృప్తిగా ఉన్న ద్వితీయశ్రేణి నా యకులు, డబ్బులు ఎర వేస్తే మారిపో యే గ్రామ, వీధి స్థాయి నాయకులకు గాలం వేసే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఓ ప క్క తమ కార్యకర్తలు, నాయకులు చే జారి పోకుండా కాపాడుకుంటూ, మరో పక్క ప్రత్యర్థి పార్టీలోని అసంతృప్తులకు గాలం వేస్తున్నట్లు తెలుస్తోంది.



ఆలయ ప్రధాన ద్వారం వద్ద భక్తుల రద్దీ

శ్రీశైలానికి భక్తుల తాకిడి

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో శ్రావణమాసోత్సవాల చివరి రోజు ఆదివారం భక్తుల రద్దీ మరింత పెరిగింది. రెండురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర వంటి పొరుగురాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. శ్రావణమాస చివరిరోజు మాసశివరాత్రి పర్వదినం కలిసి రావడంతో శ్రీశైలానికి భక్తులు పోటెత్తారు. దీంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయాలు, క్షేత్ర ప్రదాన వీదులు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజామున 3గంటల నుంచే ఆలయ ద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజ, మహామంగళహారతి సేవలు జరిపి తదుపరి 4.30గంటల నుంచి స్వామిఅమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత అభిషేకాలు, ఆర్జిత కుంకుమార్చన పూజలకు అనుమతించారు. ఈ క్రమంలో ఉభయ దేవాలయాల్లో తెల్లవారుజామున 4గంటల నుంచే ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. అటు దర్శనా ల్లో ఇటు స్వామిఅమ్మవార్ల ఆర్జితసేవల్లో భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆల యాధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆదివారం రద్దీ పెరిగిన దృష్ట్యా 50వేలమందికిపైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.

నేడు సుప్రభాతం, మహామంగళహారతి సేవాటిక్కెట్లు నిలిపివేత...

శ్రీశైలానికి భక్తులు పోటెత్తిన దృష్ట్యా ముందస్తు చర్యగా స్వామివారి ఆర్జిత సుప్రభాతం, ఆర్జిత మహామంగళహారతి సేవా టిక్కెట్లు సోమవారం నిలిపివేస్తున్నట్లు ఆలయాధికారులు వెల్లడించారు. సోమవారం అమావాస్య కావడంతో రద్దీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో స్వామిఅమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవల్లో వెసలుబాటు కల్పించేందుకు వీలుగా ఆర్జిత సుప్రభాతం, ఆర్జి త హారతి సేవా టిక్కెట్లు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.



పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు..

● కలెక్టర్ సత్యనారాయణ ● జ్ఞాపకాలు తలపోసుకున్న పూర్వ విద్యార్థులు



కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్, పూర్వ విద్యార్థులు

ఓర్వకల్లు: పట్టుదలతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కలెక్టర్ స త్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వబుగ్గ, ఏపీఆర్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ సత్యనారాయణ, కర్నూలు ఆర్‌డీఓ హుస్సేన్‌సాహెబ్, తాహసీల్దార్ శ్రీనాథ్ హాజరయ్యారు. 1983 ఏపీఆర్ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు ఆనాటి తమ జ్ఞాపకాలు తలపోసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరు కుం టారని అనడానికి ఈ పూర్వ విద్యార్థులే నిదర్శనం అన్నారు. ఆకర్ష్ నిర్వహకులు కిరణ్‌కుమార్, దాసన్న, క్రాంతికుమార్ మాట్లాడుతూ ఏపీఆర్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు నాలుగు సార్లు సమావేశమై విద్యార్థులకు, పాఠశాలకు ఉపయోగకరమైన అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

హొళగుందకు చేరిన ఎల్లెల్సీ నీరు

హొళగుంద(ఆలూరు రూరల్): తుంగభద్ర జలాశయం నుంచి గురువారం విడుదల చేసిన నీరు ఆదివారం హొళ గుందకు చేరాయి. జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాల కోసం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఎల్లెల్సీ అధికారులు తెలిపారు.



హొళగుంద వద్ద ప్రవహిస్తున్న ఎల్లెల్సీ నీరు

ఆలూరు టీడీపీపై చెరగని ముద్ర కుమార్‌గౌడ్

కుమార్‌గౌడ్ మృతితో నియోజకవర్గంలో నెలకొన్న విషాదం

పార్టీలకు అతీతంగా ప్రముఖుల సంతాపం



కుమార్‌గౌడ్ మృతదేహం వద్ద సోదరుడు వీరభద్రగౌడ్

ఆలూరు: ఆలూరు టీడీపీపై కుమార్ గౌడ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 20ఏళ్ల రాజకీయ చరిత్రలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. తన తండ్రి ముద్దుబసవన్నగౌడ్ తెరపై ఉన్నా కీలకంగా చక్రం తిప్పేది కుమార్‌గౌడే. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆలూరు టిక్కెట్ ఆశించినా వామపక్షాల పొత్తుతో సీపీఐకి కేటాయించారు. అయినా నిరుత్సాహ పడకుండా పార్టీ ఆదేశాల మేరకు రామకృష్ణకు సహకరించారు.

పార్టీకి విధేయులుగా.. టిక్కెట్ రాకపోయినా వెనుకడుగు వేయకుండా ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలియ తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసు కుని పరిష్కరించేవాడు. 2014 ఎన్నికల్లో వారి సేవలను గుర్తించి టీడీపీ అధిష్ఠానం కుమార్ గౌడ్ సోదరుడు వీరభద్రగౌడ్‌కు టీడీపీ టిక్కెట్ కేటాయించారు. చివరి క్షణంలో ఖరారు కావడం కొద్దిమేర ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. అప్పటి నుంచి ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వీరభద్ర గౌడ్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అయినా కుమార్‌గౌడే అన్ని పనులు చూసేవారు.

వరించిన పదవులు.. కుమార్‌గౌడ్ పార్టీలో పని చేస్తున్న సేవలు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నత స్థాయి కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించారు. ఆ తర్వాత జిల్లా ఎల్లెల్సీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కూడా గెలుపొందారు. వారు చేస్తున్న సేవలకు దేవరగట్టు ప్రాంత ప్రజలు ఆయనను ఆలయ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతి రోజు అధికారులతో చర్చించేవారు. ఆదివారం మధ్యాహ్నం కుమార్‌గౌడ్ ప్రమాదానికి గురయ్యాడన్న సమాచారంతో ఆలూరు నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది. మృతి చెందాడన్న విషయం తెలియడంతో రాజకీయ నాయకులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

పలువురు రాజకీయ ప్రముఖుల సంతాపం..

కుమార్‌గౌడ్ మృతి పట్ల ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి, మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్, పారిశ్రామికవేత్త మసాల రవి, ఆలూరు సర్పంచ్ రుక్మిణి, వైస్ సర్పంచ్ శివప్రసాద్ శెట్టి, ఎంపీటీసీలు ఉమాబాయి, భారతి, భాస్కర్, శారద, మాజీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, కురువ జయరామ్, సులువాయి రాఘవేంద్ర, మాజీ జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, నాయకులు నారాయణ, గర్జప్ప, హనుమంతు, ఈరన్న, న్యాయవాది ప్రవీణ్, చంద్రశేఖర్‌గౌడ్, సీపీఐ, సీపీఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, మునిస్వామి, హనుమంతు, నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, కత్తిరామాంజనేయులు, గాదిలింగ, నర్సప్ప, కేశన్న, శేఖర్, వెంకటేష్, ప్రసాద్, దేవేంద్రప్ప, చిప్పగిరి మండల ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ భీమలింగప్ప, నాయకులు తిమ్మయ్య, సోమశేఖర్, నర్సింహులు, గంగమ్మ, హొళగుంద మండల టీడీపీ నాయకులు శేషగిరి, సర్పంచ్‌లు బృందమ్మ, లక్ష్మీకాంత్, మల్లికార్జున, మహాదేవి, సునీత, తిప్పయ్య, కాలింగ ప్రసాద్, కాడసిద్ధప్ప, పంపాపతి, హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, కాకిసీతయ్య, తోక వెంకటేష్, గాలి వీరభద్రగౌడ్, ఇస్వీ వెంకటరామిరెడ్డి, ఎల్లార్తి మల్లికార్జున, హొళగుంద మండల వైసీపీ కన్వీనర్ సఫీవుల్లా, చిన్నఈరన్న, హాలహర్వి మండల నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, గూళ్యం పాలాక్షి, మల్లన్న, సుధాకర్, మారుతి, హరినాథ్‌రెడ్డి, ఉమాకాంత్‌స్వామి, తిప్పారెడ్డి, బసన్నగౌడ్, సంఘమేష్, లింగప్ప, సర్పంచ్‌లు చెన్నమ్మ, రాజశేఖర్‌గౌడ్, బసప్ప, వెంకటలక్ష్మి, రంగప్ప, రవికుమార్‌చౌదరి, రుషికేతు, చింతకుంట చౌదరి, ఆస్పరి టీడీపీ మండల కన్వీనర్ వెంకటేష్, ఎంపీపీ రత్నమ్మ, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, హొళగుంద మాజీ సర్పంచ్ పంపన్నగౌడ్, కాంట్రాక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎస్సీ సెల్ టీడీపీ జిల్లా కార్యదర్శి సంజప్పలు కుమార్‌గౌడ్ మృతికి ప్రగాఢసానుభూతి ప్రకటించారు.





నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టీడీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి, విలపిస్తున్న కుటుంబ సభ్యులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ఆదోని టౌన్: రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి యువతతోనే సాధ్యమని నమ్మిన నాయకుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నేరుగా నిధులను గ్రామ పంచాయతీలకు లభించే ప్రక్రియను కూడా ఆయనే ప్రవేశపెట్టారన్నారు. యువత అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు, ప్రవేశపెట్టిన పథకాలు ఎన్నటికీ మరిచిపోలేనివని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి అప్సర్‌బాషా, మాజీ సీనియర్ కౌన్సిలర్ దేవరాజ్ దిలీప్ ధోకా, తాయన్న, మారుతిరావు, సాయినాథ్ పాల్గొన్నారు.

'మంచి మిత్రుడిని కోల్పోయాం'



బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు

ఆదోని టౌన్: ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, వ్యాపార వేత్త కుమార్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తాను వ్యక్తిగతంగా ఒక మంచి మిత్రుడిని కోల్పోయానని అన్నారు. ఆలూరు నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన సోదరుడు వీరభద్రగౌడ్‌తో కలిసి ఎంతో కృషి చేసిన ఆయన లేనిలోటు తీర్చలేనిదని అన్నారు.

మంచి నాయకుడిని కోల్పోయాం..

ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ తరపున ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నాయకుడు కుమార్‌గౌడ్ మృతి చెందడం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని మండగిరి తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీనివాసాచారి, కౌన్సిలర్ మల్లేశ్వరి అన్నారు. ఎంతో రాజకీయ భవిష్యత్తు కలిగి ఉన్న యువ నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.

'నేడు సోమలింగేశ్వర రథోత్సవం'



ఆలయంలో కొలువైన సోమలింగేశ్వర, దిబ్బలింగేశ్వరస్వామి

హాలహర్వి(ఆలూరు రూరల్): మండల పరిధిలోని గూళ్యం గ్రామ సమీపంలో వెలసిన దిబ్బలింగేశ్వర, సోమలింగేశ్వర రథోత్సవం సోమవారం ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం స్వామి వార్లకు వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి గంగిపూజ, పంచామృతాభిషేకం వంటి పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు సోమయ్య తెలిపారు. సాయంత్రం ఆంధ్ర, కర్ణాటక భక్తుల జనసందోహం మధ్య రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం, తాగునీటి సదుపాయం కల్పించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

'స్వయం పోషక పాఠశాల చట్టాన్ని రద్దు చేయాలి'



పోస్టర్లను విడుదల చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టం 2017ను రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు అన్నారు. ఆదివారం యూటీఎఫ్ కార్యాలయంలో డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టాన్ని ఎవరిని సంప్రదించకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాసే విధంగా రూపొందించారని ఆరోపించారు. ఈ చట్టం అమలైతే విద్య వ్యాపారంగా మారుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో మేధావులు, విద్యావేత్తలతో కలిసి ఉద్యమాలకు సిద్ధమవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో శంకరయ్య, పాపయ్య, గోపి, భాస్కర్, పుల్లంరాజు శ్రీకాంత్‌రెడ్డి, సలాలుద్దీన్, ఖాజాహుసేన్ పాల్గొన్నారు.

'మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేద్దాం'



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

ఆదోని(అగ్రికల్చర్): సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేద్దామని ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, బాల మద్దిలేటి అన్నారు. ఆదివారం నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగుల జీవితాన్ని అంధకారంలో ప్రభుత్వం నెట్టేసిందన్నారు. ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని మిలీనియం మార్చ్‌ను విజయవాడలో తలపెట్టామన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్‌కుమార్, రమేష్, సుధాకర్, సుభాన్, కరుణాకర్‌రెడ్డి, జంబులయ్య, రవికుమార్, రామచంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.40, వంకాయలు రూ. 22, బెండకాయ రూ.22, పచ్చిమిరప రూ. 26, కాకరకాయ రూ.24, బీరకాయలు రూ.24, క్లాలిఫ్లవర్ రూ.28, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.55, దొండకాయ రూ.24, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.24, చౌళేకాయలు రూ.20, దోసకాయ రూ.20, సోరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.24, బీన్స్ రూ.44, చిక్కుడుకాయలు రూ.34, ముల్లంగి రూ.24, నేతబీరకాయ రూ.16, దొండ మిరపకాయ రూ.44, అనపకాయ రూ.40, అల్లం రూ.28, గన్నిగడ్డ రూ.24లు పలికాయి.

ఆంధ్రజ్యోతి
ఆదోని
కర్నూలు । సోమవారం 21 ఆగస్టు 2017

విశ్వశాంతి కోసం పవన హోమం

ఆలూరు రూరల్: పట్టణ సమీపంలో వెలసిన బెల్లిగుండు ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకుడు ప్రాణేశాచారి ఆధ్వర్యంలో విశ్వశాంతి, వర్షం కోసం పవన హోమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి గంగిపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి వంటి పూజలను నిర్వహించారు. హోమం కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

దేవరగట్టులో పూజలు

హొళగుంద(ఆలూరు రూరల్): మండలంలోని కొత్తపేట సమీపంలో దేవరగట్టులో వెలసిన మాళమల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాస ఆదివారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళ హారతి నిర్వహించినట్లు అర్చకులు విలేఖరులకు తెలిపారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	: ఫిదా
శివం	: దర్శకుడు
రాజ్	: ఇదేం దయ్యం
రాజశ్రీ	: వాసుకి
ద్వారకా	: నక్షత్రం
ద్వారకాశ్రీ	: గౌతమనంద
మినీ ద్వారకా	: డీజే దువ్వాడ జగన్నాథం
సాయిబాబా	: నేనే రాజు నేనే మంత్రి
ప్రభాకర్	: బాహుబలి-2

గుంతలు పడిన రహదారులు

ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు





శ్రీనివాసభవన్ దగ్గర గుంతలు పడిన రహదారి, ఆదోని-ఆలూరు రహదారి దుస్థితి

ఆదోని: పట్టణంలోని రహదారులు గుంతలమయంగా మారాయి. ప్రధానంగా మున్సిపల్ రహదారి శ్రీనివాసభవన్ దగ్గర గుంతలు పడడంతో ప్రయాణికులతో పాటు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో 5 రహదారులు ఒకే చోట కలుస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు వెళ్లే సమయానికి గంటలకొద్దీ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులు గతుకులుగా మారాయి. ఆదోని-ఆలూరు రహదారిని చూస్తే పట్టణం దాటేంతవరకు గుంతల నుంచి వెళ్లాల్సిందే. ఆర్‌అండ్‌బీ అధికారులు గతుకులు పడ్డాకా నెల రోజులకు కూడా స్పందించడం లేదు. అనంతరం పైపైనే గతుకులకు అతుకులు వేసి చేతులు దులుపుకుంటున్నారు. పూర్తి స్థాయి మరమ్మతు చేపట్టకపోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఫొటోగ్రాఫర్ వృత్తి విలువైనది: డీఎస్పీ



ఫొటోగ్రాఫర్ల దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): ఫొటోగ్రాఫర్ వృత్తి సమాజంలో చాలా విలువైనదని డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో ఫొటోగ్రాఫర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ ఫొటో ద్వారా సమాజంలో మార్పు తేవడానికి ఇదొక భాగమని అన్నారు. అనంతరం అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఐక్యతతో పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు పురుషోత్తమ్, రమణ, అశోక్, శీన, తీర్థారామ్ పాల్గొన్నారు.

'కరస్పాండెంట్‌పై దాడి అమానుషం'

ఆదోని(అగ్రికల్చర్): కర్నూలులో ప్రైవేట్ విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ రెడ్డిపై విద్యార్థి సంఘం నాయకులు దాడి చేయడం అమానుషమని ఆదోని ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్ రెడ్డి, గిరిరాజు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యంలో తప్పులు ఉంటే విద్యాశాఖ అధికారులకు గాని, చట్టాన్ని ఆశ్రయించాలని, అంతే కాని భౌతిక దాడులు చేయడం విద్యార్థి సంఘాలకు తగునా అని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలు న్యాయపోరాటాలు చేయాలేగాని వీధిరౌడీల్లా ప్రవర్తించడం సరికాదన్నారు. దాడి చేయడం ఎవరు హక్కు కల్పించారని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దాడులను నిరసిస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థలు బంద్ నిర్వహిస్తున్నామన్నారు. వెంటనే బాధ్యులైన విద్యార్థి సంఘం నాయకులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మల్లికార్జున రెడ్డి, సుబ్రమణ్యం, నాగేంద్ర, నాగరాజు, కృష్ణమూర్తి, దూద్‌బాషా, రఫిక్, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యా సంస్థలు బంద్

'విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి'

ఆలూరు: ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు నాయకులు మైన, గోవర్ధన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు కట్టమంచి పాఠశాలలో ప్రీతి అనే పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు నిరసనగా ప్రభుత్వం విచారణ జరిపి కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బంద్‌కు అన్ని విద్యా సంస్థలు సహకరించాలని వారు కోరారు.

'పాఠశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలి'



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): కర్నూలు కట్టమంచి పాఠశాల యాజమాన్యం ఒత్తిడి వల్లే విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమని, వెంటనే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, పీవైఎల్, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు రవి, నరేష్, శాబిర్, ఉచ్చీరప్ప, నబీ, మహేష్ కోరారు. ఆదివారం యాజమాన్యాల తీరును నిరసిస్తూ స్థానిక భీమాస్ కూడలిలో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు వారు తెలిపారు.

హొళగుందకు చేరిన ఎల్లెల్సీ నీరు

హొళగుంద(ఆలూరు రూరల్): తుంగభద్ర జలాశయం నుంచి గురువారం విడుదల చేసిన నీరు ఆదివారం హొళ గుందకు చేరాయి. జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాల కోసం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఎల్లెల్సీ అధికారులు తెలిపారు.


హొళగుంద వద్ద ప్రవహిస్తున్న ఎల్లెల్సీ నీరు

ఆలూరు టీడీపీపై చెరగని ముద్ర కుమార్‌గౌడ్

కుమార్‌గౌడ్ మృతితో నియోజకవర్గంలో నెలకొన్న విషాదం

పార్టీలకు అతీతంగా ప్రముఖుల సంతాపం

ఆలూరు: ఆలూరు టీడీపీపై కుమార్ గౌడ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 20ఏళ్ల రాజకీయ చరిత్రలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. తన తండ్రి ముద్దుబసవన్నగౌడ్ తెరపై ఉన్నా కీలకంగా చక్రం తిప్పేది కుమార్‌గౌడే. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆలూరు టిక్కెట్ ఆశించినా వామపక్షాల పొత్తుతో సీపీఐకి కేటాయించారు. అయినా నిరుత్సాహ పడకుండా పార్టీ ఆదేశాల మేరకు రామకృష్ణకు సహకరించారు.

పార్టీకి విధేయులుగా.. టిక్కెట్ రాకపోయినా వెనుకడుగు వేయకుండా ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలియ తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసు కుని పరిష్కరించేవాడు. 2014 ఎన్నికల్లో వారి సేవలను గుర్తించి టీడీపీ అధిష్ఠానం కుమార్ గౌడ్ సోదరుడు వీరభద్రగౌడ్‌కు టీడీపీ టిక్కెట్ కేటాయించారు. చివరి క్షణంలో ఖరారు కావడం కొద్దిమేర ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. అప్పటి నుంచి ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వీరభద్ర గౌడ్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అయినా కుమార్‌గౌడే అన్ని పనులు చూసేవారు.

వరించిన పదవులు.. కుమార్‌గౌడ్ పార్టీలో పని చేస్తున్న సేవలు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నత స్థాయి కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించారు. ఆ తర్వాత జిల్లా ఎల్లెల్సీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కూడా గెలుపొందారు. వారు చేస్తున్న సేవలకు దేవరగట్టు ప్రాంత ప్రజలు ఆయనను ఆలయ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతి రోజు అధికారులతో చర్చించేవారు. ఆదివారం మధ్యాహ్నం కుమార్‌గౌడ్ ప్రమాదానికి గురయ్యాడన్న సమాచారంతో ఆలూరు నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది. మృతి చెందాడన్న విషయం తెలియడంతో రాజకీయ నాయకులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.


కుమార్‌గౌడ్ మృతదేహం వద్ద సోదరుడు వీరభద్రగౌడ్

పలువురు రాజకీయ ప్రముఖుల సంతాపం..

కుమార్‌గౌడ్ మృతి పట్ల ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి, మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్, పారిశ్రామికవేత్త మసాల రవి, ఆలూరు సర్పంచ్ రుక్మిణి, వైస్ సర్పంచ్ శివప్రసాద్ శెట్టి, ఎంపీటీసీలు ఉమాబాయి, భారతి, భాస్కర్, శారద, మాజీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, కురువ జయరామ్, సులువాయి రాఘవేంద్ర, మాజీ జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, నాయకులు నారాయణ, గర్జప్ప, హనుమంతు, ఈరన్న, న్యాయవాది ప్రవీణ్, చంద్రశేఖర్‌గౌడ్, సీపీఐ, సీపీఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, మునిస్వామి, హనుమంతు, నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, కత్తిరామాంజనేయులు, గాదిలింగ, నర్సప్ప, కేశన్న, శేఖర్, వెంకటేష్, ప్రసాద్, దేవేంద్రప్ప, చిప్పగిరి మండల ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ భీమలింగప్ప, నాయకులు తిమ్మయ్య, సోమశేఖర్, నర్సింహులు, గంగమ్మ, హొళగుంద మండల టీడీపీ నాయకులు శేషగిరి, సర్పంచ్‌లు బృందమ్మ, లక్ష్మీకాంత్, మల్లికార్జున, మహాదేవి, సునీత, తిప్పయ్య, కాలింగ ప్రసాద్, కాడసిద్ధప్ప, పంపాపతి, హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, కాకి సీతయ్య, తోక వెంకటేష్, గాలి వీరభద్రగౌడ్, ఇస్వీ వెంకటరామిరెడ్డి, ఎల్లార్తి మల్లికార్జున, హొళగుంద మండల వైసీపీ కన్వీనర్ సఫీవుల్లా, చిన్నఈరన్న, హాలహర్వి మండల నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, గూళ్యం పాలాక్షి, మల్లన్న, సుధాకర్, మారుతి, హరినాథ్‌రెడ్డి, ఉమాకాంత్‌స్వామి, తిప్పారెడ్డి, బసన్నగౌడ్, సంఘమేష్, లింగప్ప, సర్పంచ్‌లు చెన్నమ్మ, రాజశేఖర్‌గౌడ్, బసప్ప, వెంకటలక్ష్మి, రంగప్ప, రవికుమార్‌చౌదరి, రుషికేతు, చింతకుంట చౌదరి, ఆస్పరి టీడీపీ మండల కన్వీనర్ వెంకటేష్, ఎంపీపీ రత్నమ్మ, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, హొళగుంద మాజీ సర్పంచ్ పంపన్నగౌడ్, కాంట్రాక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎస్సీ సెల్ టీడీపీ జిల్లా కార్యదర్శి సంజప్పలు కుమార్‌గౌడ్ మృతికి ప్రగాఢసానుభూతి ప్రకటించారు.



నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టీడీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి, విలపిస్తున్న కుటుంబ సభ్యులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ఆదోని టౌన్: రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి యువతతోనే సాధ్యమని నమ్మిన నాయకుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నేరుగా నిధులను గ్రామ పంచాయతీలకు లభించే ప్రక్రియను కూడా ఆయనే ప్రవేశపెట్టారన్నారు. యువత అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు, ప్రవేశపెట్టిన పథకాలు ఎన్నటికీ మరిచిపోలేనివని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి అప్సర్‌బాషా, మాజీ సీనియర్ కౌన్సిలర్ దేవరాజ్ దిలీప్ ధోకా, తాయన్న, మారుతిరావు, సాయినాథ్ పాల్గొన్నారు.

‘మంచి మిత్రుడిని కోల్పోయాం’

ఆదోని టౌన్: ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, వ్యాపార వేత్త కుమార్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తాను వ్యక్తిగతంగా ఒక మంచి మిత్రుడిని కోల్పోయానని అన్నారు. ఆలూరు నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన సోదరుడు వీరభద్రగౌడ్‌తో కలిసి ఎంతో కృషి చేసిన ఆయన లేనిలోటు తీర్చలేనిదని అన్నారు.


బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు

మంచి నాయకుడిని కోల్పోయాం..

ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ తరపున ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నాయకుడు కుమార్‌గౌడ్ మృతి చెందడం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని మండగిరి తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీనివాసాచారి, కౌన్సిలర్ మల్లేశ్వరి అన్నారు. ఎంతో రాజకీయ భవిష్యత్తు కలిగి ఉన్న యువ నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.

‘నేడు సోమలింగేశ్వర రథోత్సవం’

హాలహర్వి(ఆలూరు రూరల్): మండల పరిధిలోని గూళ్యం గ్రామ సమీపంలో వెలసిన దిబ్బలింగేశ్వర, సోమలింగేశ్వర రథోత్సవం సోమవారం ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం స్వామి వార్లకు వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి గంగిపూజ, పంచామృతాభిషేకం వంటి పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు సోమయ్య తెలిపారు. సాయంత్రం ఆంధ్ర, కర్ణాటక భక్తుల జనసందోహం మధ్య రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం, తాగునీటి సదుపాయం కల్పించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.


ఆలయంలో కొలువైన సోమలింగేశ్వర, దిబ్బలింగేశ్వరస్వామి

‘స్వయం పోషక పాఠశాల చట్టాన్ని రద్దు చేయాలి’


పోస్టర్లను విడుదల చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టం 2017ను రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు అన్నారు. ఆదివారం యూటీఎఫ్ కార్యాలయంలో డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టాన్ని ఎవరిని సంప్రదించకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాసే విధంగా రూపొందించారని ఆరోపించారు. ఈ చట్టం అమలైతే విద్య వ్యాపారంగా మారుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో మేధావులు, విద్యావేత్తలతో కలిసి ఉద్యమాలకు సిద్ధమవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో శంకరయ్య, పాపయ్య, గోపి, భాస్కర్, పుల్లంరాజు శ్రీకాంత్‌రెడ్డి, సలాలుద్దీన్, ఖాజాహుసేన్ పాల్గొన్నారు.

‘మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేద్దాం’

ఆదోని(అగ్రికల్చర్): సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేద్దామని ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, బాల మద్దిలేటి అన్నారు. ఆదివారం నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగుల జీవితాన్ని అంధకారంలో ప్రభుత్వం నెట్టేసిందన్నారు. ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని మిలీనియం మార్చ్‌ను విజయవాడలో తలపెట్టామన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్‌కుమార్, రమేష్, సుధాకర్, సుభాన్, కరుణాకర్‌రెడ్డి, జంబులయ్య, రవికుమార్, రామచంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.40, వంకాయలు రూ.22, బెండకాయ రూ.22, పచ్చిమిరప రూ. 26, కాకరకాయ రూ.24, బీరకాయలు రూ.24, క్లాలిఫ్లవర్ రూ.28, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.55, దొండకాయ రూ.24, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.24, చౌళేకాయలు రూ.20, దోసకాయ రూ.20, సొరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.24, బీన్స్ రూ.44, చిక్కుడుకాయలు రూ.34, ముల్లంగి రూ.24, నేత బీరకాయ రూ.16, దొండ మిరపకాయ రూ.44, అనపకాయ రూ.40, అల్లం రూ.28, గన్సిగడ్డ రూ.24లు పలికాయి.

శ్రీశైలంలో నేటి పూజలు

●**స్వామివారి ఆలయం:** సోమవారం ఉదయం 3.00గంటలకు మంగళవాయిద్యాలు, 3.15గంటలకు సుప్రభాతసేవ, 3.30గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహామంగళహారతి, 4.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

● **అమ్మవారి ఆలయం:** ఉదయం 4.40గంటలకు మహామంగళహారతి 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. సాయంత్రం 6.30గంటలకు సహస్రదీపార్చన సేవ, రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి రథోత్సవ సేవ జరగుతుంది.

-శ్రీశైలం

ఉపకారంపై.. నిర్లక్ష్యం



ఎన్ఎంఎంఎస్‌పై దృష్టి సారించని హైస్కూల్ హెచ్ఎంలు

- గడువు సమీపిస్తున్నా నమోదు కానీ విద్యార్థుల సంఖ్య

- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

శ్రీశైలంప్రాజెక్టు: ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఉద్దేశించిన ఎన్ఎంఎంఎస్ పథకంపై ఉన్నత పాఠశాల హెచ్ఎంలు దృష్టిసారించడం లేదు. దీంతో ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులు ఉన్నత పాఠశాల స్థాయిలోనే విద్యకు దూరమవుతున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఎలాగోలా విద్యభ్యాసం పూర్తిచేసేసి, ఆర్థిక ఇబ్బందులతో ఇంటర్మీడియట్ చదువుకు మంగళం పాడేస్తున్నారు. అలాంటి విద్యార్థులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(జాతీయ ఉపకార వేతనాల పథకం)ప్రవేశ పెట్టింది. 2008విద్యాసంవత్సరంలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తిచేసే వరకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుంది.

ఉపకార వేతనాలు పొందాలంటే..

ఎన్ఎంఎంఎస్ పథకం ద్వారా ఉపకార వేతనాలు పోందాలంటే అర్హత పరీక్ష రాసి ఎంపిక కావాలి. 8వ తగరతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ పరీక్షలను నిర్వహిస్తుంది. పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులకు నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.6వేల చొప్పున రూ.24వేలను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఏటా ఆగస్టు నెలలో విద్యార్థులు ధరఖాస్తు చేసుకుంటే సెప్టెంబర్ నెలలో పరీక్షలు నిర్వహిస్తారు.

సమీపిస్తున్న గడువు

మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఆయా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సుమారు 250 మంది ఉన్నారు. వీరిలో ప్రతిభ ఉన్న నిరుపేదలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుర్తించి ఎన్ఎంఎంఎస్‌పై అవగాహన కల్పించి సదరు విద్యార్థులతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించి, పరీక్షలకు సంసిద్దులయ్యేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. అయితే దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉన్నా హెచ్ఎంలు ఆ మేరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలుస్తోంది. ఇప్పటికైనా ఆయా పాఠశాలల హెచ్ఎంలు ప్రత్యేక దృష్టిసారించి దరఖాస్తులు చేయించి పరీక్ష రాయించాలని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పించాం



ఎన్ఎంఎంఎస్‌పై విద్యార్థులకు అవగాహణ కల్పించాం. ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని సూచించాం, విద్యార్థుల్లో, వారి తల్లితండ్రుల్లో చైతన్యం లేదు. అలాగే పరీక్ష రాసేందుకు జిల్లా కేంద్రానికి వెళ్లేలేక చాలా మంది వెనకడుగు వేస్తున్నారు. పరీక్షా కేంద్రం శ్రీశైలంలో నిర్వహిస్తే చాలామంది విద్యార్థులు రాసే అవకాశం లేకపోలేదు.

- ఎం.శ్రీనివాసులరాజు,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



అడవిపందుల దాడితో దెబ్బతిన్న మొక్కజొన్న పంట

మొక్కజొన్న పంటలపై

అడవిపందుల దాడి

●నష్టపోతున్న రైతులు ● పట్టించుకోని అధికారులు

ఆత్మకూరు: మొక్కజొన్న పంటలపై అడవిపందులు దాడులు అధికమయ్యాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆత్మకూరు పట్టణ శివార్లలోని కొత్తపల్లి రస్తాలో ఉన్న మొక్కజొన్న పంటను ఆదివారం అడవిపందులు నాశనం చేశాయి. ప్రస్తుత ఖరీఫ్‌లో ఆత్మకూరు డివిజన్ పరిధిలో సుమారు 10వేల హెక్టార్లలో మొక్కజొన్న పంటను రైతులు సాగుచేశారు. అయితే ఖరీఫ్ ఆరంభంలోనే మొక్కజొన్న పైరును సాగుచేసుకున్న రైతులకు చెందిన పొలాల్లో ప్రస్తుతం పంట కంకిదశకు చేరుకుంది. దీంతో అడవిపందులు పంటపై దాడి చేస్తుండడంతో దెబ్బతింటుంది. కమతం రాజన్న అనే రైతు ఏడు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేయగా అందులో మూడు ఎకరాల వరకు అడవిపందులు నాశనం చేశాయి. అడవిపందుల నుంచి పంటలను కాపాడుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పతుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అటవీశాఖ అధికారులు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



మల్లన్నకు మాసశివరాత్రి పూజలు

శ్రీశైలం: శ్రీశైలమహాపుణ్యక్షేత్రంలో మల్లికార్జునస్వామివారికి ఆదివారం మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్షబిల్వార్చన పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన పూజలను ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపారు. దేవస్థానం నిర్వహించే మాసోత్సవాల్లో భాగంగా మాసశివరాత్రి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు జరపడం విశేషం. మాసశివరాత్రి సేవల్లో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీనరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ చార్జీలా?

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలానికి ఆర్డీనరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ చార్జీలను వసూలు చేయడం అన్యాయమని సున్నిపెంట అఖిలపక్ష నాయకులు అన్నారు. ఆదివారం సున్నిపెంటలోని ఏఐటీయూసీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం-దోర్నాల ఘాట్‌రోడ్డు, వాహనాల మెంటెనెన్స్ పేరుతో ఆర్టీసీ ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తుందని ఆరోపించారు. సుమారు 40వేల మంది జనాభా కలిగిన శ్రీశైలం మండలం ప్రజలతో పాటు అనునిత్యం శ్రీశైలానికి పలువురు భక్తులు తరలివస్తుంటారని వీరందరికీ ఘాట్‌రోడ్డు చార్జీలు అధికమవుతు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యధావిధిగా అర్డీనరీ వాహనాలను నడపాలని, సున్నిపెంటలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మయ్య(సీపీఐ), ఆశీర్వాదం(సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ), దర్శనం నాగరాజు(సీఐటీయూ), ఓబులేసు(ఏఐటీయూసీ), గఫార్(వైసీపీ), బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

చెంచుగూడేలకు వినాయక విగ్రహాల వితరణ

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం పరిసర ప్రాంతాల్లోని చెంచు గూడేలకు నాదేళ్ల సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఉచితంగా వితరణ చేస్తున్నారు. ఆదివారం ఎన్.ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో విశ్వహిందూ పరిషత్, బజరంగదల్, హిందూ హెల్ప్‌లైన్ ఆధ్వర్యంలో సున్నిపెంటలోని సరస్వతి శిశుమందిర్, లింగాలగట్టు గ్రామాలకు వినాయక విగ్రహాలను అందించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి ఏఎన్ఎల్.ప్రసాద్, బజరంగదల్ నాయకులు శివాజీ, పిల్లి శ్రీను, హిందూహెల్ప్‌లైన్ గిరి పాల్గొన్నారు.



శ్రీశైలం డ్యాంలో 781.20 అడుగుల నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి 781.20అడుగులుగా జలాశయ నీటినిల్వలు 20.8090టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 31డిగ్రీలు, కనిష్టంగా 25డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 42క్యూసెక్కుల నీరు అవిరైపోయింది. గడచిన 24గంటల వ్యవధిలో పట్టణంలో 2.50మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఆత్మీయ సమ్మేళానికి తరలివెళ్లిన బలిజలు

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుతో నంద్యాల పట్టణంలో ఆదివారం నిర్వహించిన బలిజల ఆత్మీయ సమ్మేళనానికి ఆత్మకూరు పట్టణం నుంచి బలిజలు భారీగా తరలివెళ్లారు. ఆత్మకూరు పట్టణ కాపు, బలిజ సంఘం నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, కొండా నారాయణ మాట్లాడుతూ.. బలిజ కులస్థుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో బలిజ కులస్థులందరు టీడీపీ విజయానికి తోడ్పాటునందిస్తారని పేర్కొన్నారు.

ఆహ్లాదం కరువు

- పార్కుల ఏర్పాటుపై దృష్టి సారించని మున్సిపల్‌శాఖ
- పన్నుల వసూళ్లు మాత్రం తప్పనిసరి
- పట్టణంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం



ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణ ప్రజలకు ఆహ్లాదం కరువైంది. మున్సిపాలిటీ ఇష్టానుసారంగా పన్నులు పెంచింది. అయితే మున్సిపాలిటీల పరిధిలో సౌకర్యాల ను మాత్రం కల్పించడం లేదు. ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ 2011 జూలై నెలలో గ్రేడ్-3 మున్సిపాలిటీ హోదాను దక్కించుకున్నప్పటికీ అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో పార్కులను ఏర్పాటు చేసి ప్రజలకు మానసిక ఆహ్లాదాన్ని అందించాల్సిన బాధ్యత మున్సిపల్ శాఖపై ఉంది. వివిధ పనుల్లో ఒత్తిళ్లకు గురయ్యే వారు ఉదయం, సాయంత్రం వేళ్లలో పార్కుల్లాంటి ప్రశాంతమైన ప్రదేశాల్లో సేద తీరుతారు. అయితే పట్టణంలో ఎక్కడా పార్కులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతనాన్నరు. వాస్తవానికి గత రెండేళ్లుగా మున్సిపాలిటీ పరిధిలో భారీగా పన్నులను పెంచి వసూళ్లు చేస్తున్నారు. ఇందులో వినోదం పన్నును కూడా మున్సిపల్‌శాఖ ప్రజల నుంచి రాబట్టుకుంటుంది. అయితే ఇందుకు తగ్గట్టుగానే వినోదాన్ని అందించేలా పార్కుల ఏర్పాటుపై మున్సిపల్‌శాఖ అడుగులు ముందుకు వేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పన్ను వసూళ్ల పేరిట ఏటా కోట్ల రూపాయలను అర్జించే మున్సిపల్‌శాఖ అదేస్థాయిలో ప్రజలకు అవసరయ్యే సేవలను పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇదిలావుంటే రెండేళ్ల క్రితం రాష్ట్ర మున్సిపాలిటీ అడ్మిస్ట్రేషన్‌శాఖ ఉన్నతాధికారుల నుంచి రెండు పార్కుల నిర్మాణానికి స్థల కేటాయింపులు చూపాలని స్థానిక మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే పట్టణంలో పార్కుల ఏర్పాటుకు అవసరమయ్యేలా ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో పాటు ఉన్న స్థలాలన్నింటికి ఆక్రమణకు గురికావడంతో స్థలాల కోసం మున్సిపల్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. సుమారు 50సెంట్లకు పైగా పార్కు స్థలానికి కేటాయించాల్సి వుందని అంత విస్తీర్ణం గల భూములేవి తమ మున్సిపాలిటీ పరిధిలో లేవని అధికారులు చేతులెతేస్తున్నారు. దీంతో పార్కుల నిర్మాణానికి మున్సిపల్‌శాఖ అవకాశం కల్పిస్తున్నప్పటికీ ఆత్మకూరు పట్టణంలో మాత్రం స్థలాలు కరువయ్యాయని చెప్పవచ్చు. ఇప్పటికైనా.. సంబంధిత మున్సిపల్‌శాఖ అధికారులు, పాలక వర్గం ప్రత్యేక చొరవ తీసుకుని ఆత్మకూరు పట్టణంలో పార్కులను ఏర్పాటు చేయాలని ఆశిద్దాం.

స్థలసేకరణ కోసం దృష్టి సారించాం



ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో పార్కుల ఏర్పాటు కోసం మున్సిపల్‌శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం పట్టణంలోని అన్ని ప్రభుత్వ స్థలాలను పరిశీలించి పా ర్కు ఏర్పాటుకు అనుకూలంగా వుం డే స్థలం కోసం పరిశీలన చేస్తున్నాం.

- రమేష్‌బాబు,
మున్సిపల్ కమిషనర్, ఆత్మకూరు

'వినాయక ఉత్సవాన్ని సంబరంగా జరుపుకుందాం'

ఆత్మకూరు: వినాయక చవితి ఉత్సవాన్ని సంబరంగా జరుపుకుందామని ఆత్మకూరు పట్టణ శాఖ వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు చిట్యాల రమణారెడ్డి, బలరామ్‌నాయక్, చిలుకల వాసుదేవరెడ్డి, శ్రీధర్‌గుప్తా, మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ వినాయక ఉత్సవాన్ని సంతోషంగా, ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ఉత్సవ సమితి అన్ని విధాలుగా పనిచేస్తోందని అన్నారు. ముందుగా ఆత్మకూరు పట్టణంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే ఆయా మంటపాల నిర్వాహకులు తమ విగ్రహం ఎత్తు, నిర్వాహకుల పేర్లు, శోభాయాత్ర జరిగే వివరాలను ఉత్సవ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అంతేకాకుండా ఆయా మంటపాల కల్పించాల్సిన కనీస సదుపాయాల కల్పనకు ఉత్సవ సమితి కృషిచేస్తోందని అన్నారు. ప్రత్యేకించి ఈ నెల 27న జరిగే వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని జరిగే శోభయాత్ర కన్నులపండుగగా సాగేలా ఆయా మంటపాల నిర్వాహకులందరూ సహకరించాలని కోరారు. ప్రధానంగా పట్టణాన్ని సుందరీకరించేందుకు కమిటీ సభ్యులందరు తోడ్పాటునందించాలని కోరారు. కాగా ఉత్సవ నిర్వహణకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు ఎదురవుతే సమితికి తెలియపర్చాలని సూచించారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోండి'

పాములపాడు: గ్రామాల్లో లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో జయరామ్‌విజయ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఓడీఎఫ్ గ్రామాల్లో అక్టోబరు 2 నాటికి ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తయ్యేలా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సామూహిక మరుగుదొడ్లను తొలగించాలని చెప్పారు. గ్రామాల్లో ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, సాక్షరభారత్ కోఆర్డినేటర్లు సేకరించిన సర్వే జాబితా దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని అన్నారు.

దివ్యాంగుల కోసం బస్‌పాస్ మేళా

ఆత్మకూరు: ఆత్మకూరు ఆర్టీసీ డిపో పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన దివ్యాంగులకు బస్‌పాస్‌లను జారీ చేసేందుకు ఈ నెల 21న ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్యామ్‌సుందర్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 9.30గంటలకు బస్టాండ్ ప్రాంగణంలో దివ్యాంగులకు బస్ పాస్‌లు జారీ చేసేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన వికలాంగులందరు తమ వికలాంగ ధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్‌కార్డు వివరాలతో హాజరై బస్‌పాస్‌ను పొందాలని సూచించారు.

'మురుగును తొలగించండి'



ఆత్మకూరురూరల్: మండలంలోని వడ్లరామాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఎదురుగా ఉన్న మురుగునీటిని తొలగించాలని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు. నీటిని తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మురుగునుంచి దోమల వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మురుగునీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



మహాశివుడికి అభిషేకం చేస్తున్న దృశ్యం



భజనలు చేస్తున్న భక్తులు

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని...

కొలనుభారతిలో పూజలు

కొత్తపల్లి: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కొలనుభారతి పుణ్యక్షేత్రంలోని సప్తశివాలయాల్లో శ్రావణమాస మాసశివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం శివునికి మహన్యాసపూర్వక కుబేర పాశుపత అభిషేక పూజలు సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సప్తశివాలయాల్లోని శివలింగాలకు పంచామృతాభిషేకాలు చేశారు. అలాగే బిల్వార్చన, పుష్పార్చన క్రతువులను శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం వెలుగోడు, కొత్తపల్లి మండలాల కన్వీనర్ బళ్లాని సత్యనారాయణ, హనుమంత రెడ్డి, ఆత్మకూరు, కొత్తపల్లి, వెలుగోడు మండలాల ధర్మ ప్రచారక్‌లు వేముల పుల్లయ్య, రామ్‌ప్రసాద్, రాజేంద్రగౌడ్‌లు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రంలోని జలాశయాలన్ని జలకళ సంతరించుకోవడంతో పాటు అన్నదాతలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్న ఉద్దేశంతోనే మాసశివరాత్రిని పురస్కరించుకుని సప్తశివాలయాల్లో మహన్యాసపూర్వక కుబేర పాశుపత అభిషేకాలను నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు వారు చెప్పారు. అనంతరం క్షేత్రంలో భక్తులు భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ ఆయా మండలాల ప్రతినిధులు జోష్నా, లక్ష్మీదేవి, నాగలక్ష్మమ్మ ఉన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్

వెలుగోడు: కర్నూలు జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకుల దాడికి నిరసనగా సోమవారం ఆత్మకూరు తాలుకా పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేస్తున్నట్లు తాలుకా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకు లు దాడికి పాల్పడడం అమానుషమని అన్నారు.

893వ రోజుకు చేరిన వేంపెంట దీక్షలు

పాములపాడు: వేంపెంట గ్రామం మధ్యలో నిప్పులవాగుపై నిర్మించతలపెట్టిన విద్యుత్ ఉత్పాదన కేంద్ర నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని కోరుతూ.. గ్రామస్థులు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు 893వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం గ్రామానికి చెందిన సామ్రాజ్యమ్మ, చిన్నక్క, లక్షమ్మ, అన్నమ్మ, పుష్పలత, లక్షమ్మ, పెద్దరూతమ్మ, ఆర్.సుశీలమ్మ, దర్గాసుశీలమ్మ దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవర్ ప్లాంట్ నిర్మాణ అనుమతులను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.

'ఆలయ ప్రహరీ కూల్చడం అన్యాయం'

బనగానపల్లె: అనంతపురం జిల్లా పెనుగొండ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రహరీని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఆర్యవైశ్య హక్కుల వేదిక ఉపాధ్యక్షుడు శీనయ్య డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో జోక్యం చేసుకుని ప్రహరీని యధావిధిగా తిరిగి నిర్మించేలా చూడాలని ఆయన కోరారు. సమావేశంలో నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయ పాలక మండలి సభ్యుడు వెంకటేశ్వర్లు, హక్కుల పోరాట సమితి సభ్యుడు సుబ్రహ్మణ్యం తెలిపారు.

అభివృద్ధి జాడేది?

● వాల్మీకి నగర్‌లో కనిపించని సీసీ రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం


సీసీ రోడ్డుకు నోచుకోని వాల్మీకినగర్ ప్రధాన రహదారి


వాల్మీకినగర్‌లో బోరు పక్కనే మురికి గుంత

కొలిమిగుండ్ల:

కాలనీ ఏర్పడి పదేళ్లవుతున్నా మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కాలనీలను అభివృద్ధి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశాల్లో చెప్పడమే తప్ప గెలిచాక తొక్కి చూడడం లేదు.

కొలిమిగుండ్లలోని వాల్మీకినగర్‌లో సుమారు 150 మందికి 10 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. అయితే ఈ కాలనీలో ఇప్పటికీ ఒక్క సీసీ రోడ్డు లేదు. విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు లేవు. తాగునీటి కొళాయిలను కూడా ఏర్పాటు చేయకపోవడంతో బోరు నీళ్ల తాగుతున్నారు. కాలనీ ప్రధాన దారి పక్కనే బోరు ఉంది. అక్కడ గుంత ఏర్పడి నీరు నిల్వ ఉండడంతో మురుగుగుంతను తలపిస్తోంది. వర్షం వస్తే బురదలోనే ప్రజలు తిరుగుతున్నారు. కనీసం మట్టి రోడ్లు కూడా లేవు. పిచ్చిమొక్కలు ఇళ్ల ముందర, పరిసరాల్లో విపరీతంగా పెరిగాయి. వీటి వల్ల రాత్రి సమయాల్లో విష పురుగుల సంచరిస్తున్నాయి. కాలనీ మీదున్న 33 కేవీ విద్యుత్ లైన్ మార్చాలని కాలనీవాసులు పలుసార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా ఫలితం లేదు. దీంతో తీగల కింద ప్లాట్లు ఉన్న లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవడం లేదు. నాయీ బ్రాహ్మణ కాలనీలో కూడా సీసీ రోడ్లు నిర్మించలేదు. ప్రస్తుతం ఒక్క బోరు కాలనీవాసుల దాహం తీరుస్తోంది. బెలుం శింగవరం గ్రామంలో కొత్త కాలనీలో కూడా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారు. తుమ్మలపెంట ఇందిరమ్మ కాలనీలో కూడా మట్టిరోడ్లే ఉన్నాయి. సీసీ రోడ్లు, తాగునీటి పైపులైన్లు నేటికీ అమర్చ లేదు. అధికారులు పల్లెపిలుపు, జన్మభూమి మొదలగు కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నా ప్రజల మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందారని గ్రామీణులు విమర్శిస్తున్నారు. కాలనీల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వర్షం కోసం గంగమ్మకు
ఎమ్మెల్యే దంపతుల పూజలు


ఊరేగింపుగా వెళ్తున్న ఎమ్మెల్యే దంపతులు

బనగానపల్లె: వర్షాలు కురవాలని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు గంగమ్మకు జలాభిషేకం చేశా రు. ఆదివారం వారి ఆధ్వర్యంలో మహిళలు టీడీపీ కార్యాలయం నుంచి 1008 నీళ్ల బిందెలతో తెలుగుపేట గంగ మ్మ గుడి వద్దకు చేరుకుని అమ్మవారికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంజామల మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిలేటి రెడ్డి, టీడీపీ నాయకులు బురానుద్దీన్, టంగుటూరు, శీనయ్య, బాలిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

'ఆదినారాయణ రెడ్డిపై
అట్రాసిటీ కేసు నమోదు చేయాలి'

కొలిమిగుండ్ల: దళితులను అవమానకరంగా మాట్లాడిన మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఉపాధ్యక్షుడు కొండ య్య ఆదివారం ఎస్‌ఐ వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. 'దళితులకు చదువు రాదు, శుభ్రంగా ఉండరు' అని హేళనగా మాట్లాడటం తమను కలచి వేసిందన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో రాజారావు, రమేష్, జయన్న, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పుల్లారెడ్డి, గుర్రయ్య, ఓబన్న ఉన్నారు.

అవుకు మండలంలో..

అవుకు: దళితులను కించపరిచి మాట్లాడడం మంత్రి ఆదినారాయణ రెడ్డికి తగదని మాల మహానాడు తాలుకా అధ్యక్షుడు ఓబయ్య పేర్కొన్నారు. దళితులు సరిగ్గా చదవరని, శుభ్రంగా ఉండరని మంత్రి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి మంత్రిపై చర్య తీసుకోవాలని కోరారు.

వయోజనులకు పరీక్షలు


పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఎంఈవో విఘ్నేశ్వర రెడ్డి


పరీక్షలు రాస్తున్న అభ్యాసకులు

అవుకు: మండలంలోని 19 సాక్షరభారత్ కేంద్రాల్లో 364మంది వయోజనులకు ఆదివారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఓపెన్ స్కూల్ (ఎన్‌ఐఓఆర్) పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ విఘ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ సాక్షరభారత్ కేం ద్రాల్లో వయోజనులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు ఇస్తారని పేర్కొన్నారు.

బేతంచెర్ల మండలంలో..


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న నాగస్వర్ణలత

బేతంచెర్ల: మండలంలోని సాక్షరభారత్ కేంద్రాల్లో 405 మంది పరీక్షలు రాశారని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ మద్దయ్య తెలిపారు. 420 మంది హాజరు కావాల్సి ఉందని చెప్పారు. కార్యక్రమంలో సుభద్రదేవి, గురుదేవి, మద్దిలేటి, నాగసులోచన, నరసింహా నాయుడు, చరిత పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని ఆయన తెలిపారు.

కోవెలకుంట్లలో..

కోవెలకుంట్ల: సాక్షరభారత్ కేంద్రాల్లో వయోజనుల పరీక్షలు ప్రశాంత ంగా ముగిశాయి. సాక్షభారత్ కేంద్రాల్లో విద్యనభ్యసించిన వయోజనులను ఏటా మార్చి, ఆగస్టుల్లో పరీక్షలు నిర్వహిస్తారు. 341 మంది పరీక్షలకు హాజరైనట్లు కోఆర్డినేటర్ నాగస్వర్ణలత తెలిపారు.

ఆలయ జీర్ణోద్ధరణకు విరాళాలు


ఆలయ ధర్మకర్త కృష్ణారెడ్డికి విరాళం అందజేస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: స్థానిక సిద్ధేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు భక్తులు ఆదివారం విరాళాలు ఇచ్చారు. యన్నం తులశమ్మ, సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు, రిటైర్డ్ ఏపీ ట్రాన్స్‌కో ఏడీఏ వెంకటసుబ్బారెడ్డి రూ.20 వేలు, పెద్దయ్యగారి నరసింహారెడ్డి రూ.10వేలు, మీ సేవా నిర్వాహకుడు భాస్కర్ రూ.5 వేలు, ఓ అజ్ఞాత భక్తుడు రూ.5వేలను ఆలయ ధర్మకర్త కృష్ణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దివ్యజ్యోతి దర్శనం

కోవెలకుంట్ల: పట్టణం వెలుపల పాటి మీద శివాలయంలో ఆదివారం రాత్రి దివ్య జ్యోతి దర్శనాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో టెంకాయలు సమర్పించారు. భజనలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎస్ఎస్ఎస్ ఆర్మీ కోచింగ్‌సెంటర్ నిర్వాహకుడు ఈశ్వర్‌రెడ్డి అన్నదానం చేశారు.

‘ అందరూ మొక్కలు నాటాలి’

కొలిమిగుండ్ల: ఇంటి పరిసరాల్లో అందరూ మొక్కలు నాటి పెంచాలని సర్పంచు పెద్ద వెంకటేష్ కోరారు. కనకాద్రిపల్లెలో యువజన సంఘం నాయకుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఆదివారం వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పరిసరాల్లో 500 మొక్కలు నాటారు. కార్యక్రమంలో కనకాద్రిపల్లె యువజన సంఘం యువకులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న యువకులు

మానవ ఆదరణ పోస్టర్ల విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న ఎస్ఐవో నాయకులు

బనగానపల్లె: యాసిన్ మానవ ఆదరణ ఉద్యమం పోస్టర్లను ఆదివారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వాన్ని, గౌరవాన్ని తిరిగి పొందేం దుకు ఆదరణ ఉద్యమాన్ని 18 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, ఉద్యమంలో భాగంగా సెమినార్ లు, సామాజిక చర్చలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐవో సభ్యులు హబీబ్, హాలీబేగ్, నబీరసూల్, ఇర్ఫాన్, ఆరీఫ్ పాల్గొన్నారు.

చెవిలో పూలతో గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన



చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న తపాలా ఉద్యోగులు

బేతంచెర్ల: తమకు తగిన వేతనం ఇవ్వాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు గత నాలుగు రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఆదివారం చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని చెప్పారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులు విజయ్‌కుమార్, మధు శివరామయ్య, రమేష్, రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.

‘కుటుంబాలు ఆదర్శంగా మెలగాలి’


సమావేశంలో పాల్గొన్న మహిళలు

బనగానపల్లె: సమాజంలో కుటుం బాలు ఆదర్శంగా మెలగాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం మండలంలోని నందవరం గ్రామంలోని గాయత్రీ బ్రాహ్మణ సత్రంలో సమరసత సేవా ఫౌండేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ హిందువులు ఎలా ఉండాలి, ఆదర్శ కుటుంబాలు ఎలా జీవించాలని, ఎలా ప్రవర్తించాలి అనే అంశాలపై ఉపన్యాసం ఇచ్చారు. హిందూ ధర్మాన్ని అన్ని దేశాలు పాటించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నంద్యాల డివిజన్ ధర్మప్రచారక్ మహిళా విభాగం కన్వీనర్ సుబ్బలక్ష్మమ్మ, మండల కన్వీనర్ శంకరయ్య, మల్లారెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

నిరుపయోగంగా పోలీసు క్వార్టర్లు

సంజామల: శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీసు క్వార్టర్స్ నిరుపయోగంగా మారాయి. మండల కేంద్రమైన సంజామలలోని బీసీ హాస్టల్ ఎదురుగా పోలీసులు, ఎస్ఐ నివాసం ఉండేందుకు ప్రభుత్వం 1990లో పోలీసు క్వార్టర్లు నిర్మించింది. లక్షలు వెచ్చించి నిర్మించిన పోలీసు క్వార్టర్స్ నిరుపయోగంగా మారాయి. క్వార్టర్స్ ఏర్పాటు అయినప్పట్నుంచి పోలీసులు నివాసం ఉండకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకొని నిరుపయోగంగా మారాయి. గ్రామం వెలుపల తాగునీరు, ఇతర వసతులు సరిగ్గా లేకపోవడంతో పోలీసులు నివాసం ఉండలేకపోయారు. విలువైన సామాగ్రినంతా దొంగలు అపహరించుకొని వెళ్లారు.


సంజామలలో శిథిలావస్థకు చేరుకున్న పోలీసు క్వార్టర్స్

పాఠశాల ముందు
అపరిశుభ్రత


పాఠశాల ముందు చెత్తచెదారం

బేతంచెర్ల: స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత నెలకొంది. పాఠశాల ముందు అపరిశుభ్రంగా ఉన్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బందితో పాఠశాల ముందు ఉన్న అపరిశుభ్రతను శుభ్రం చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నేడు బేతంచెర్లలో
విద్యాసంస్థల బంద్

బేతంచెర్ల: కట్టమంచి పాఠశాలలో చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని సోమవారం బేతంచెర్ల మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహి స్తున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు భార్గవ్ తెలిపారు. బంద్‌కు విద్యార్థుల తలిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పేద విద్యార్థుల అండ.. వసుధ ఫౌండేషన్



వసుధ ఫౌండేషన్ ద్వారా నోట్ పుస్తకాలను అందచేస్తున్న పెండేకంటి కిరణ్‌కుమార్ (ఫైల్)

సంజామల: హైదరాబాదులోని వసుధ ఫౌండేషన్ సంస్థపేద విద్యార్థులకు బాసటగా నిలిచింది. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏటా ఉచిత నోట్ పుస్తకాలు, పెన్నులు, ఉచితంగా అందచేస్తున్నారు. మండలంలోని కానాల, గిద్దలూరు, ఆల్వకొండ, సంజామల తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రతి సంవత్సరం వసుధ ఫౌండేషన్ ద్వారా వేల పుస్తకాలను విద్యార్థులకు అందచేస్తున్నారు. వసుధ ఫౌండేషన్‌లో సంజామల గ్రామానికి చెందిన పెండేకంటి రమణ్ కుమార్ సభ్యుడిగా ఉన్నారు. పెండేకంటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో నోట్ పుస్తకాల పంపిణీ జరుగుతుంది.

‘టీడీపీ అభ్యర్థి గెలుపు ఖాయం ’

కోవెలకుంట్ల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందారెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారని ప్రవాసాంధ్రుడు డాక్టర్ గురురాజ, మార్కెట్‌యార్డు చైర్మన్ నాగేశ్వర రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం వారు నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటుచేసిన సభల్లో పాల్గొన్నారు.

అమ్మకానికి వినాయక విగ్రహాలు

కోవెలకుంట్ల: ఈ నెల 25వ తేదీన జరిగే వినాయక చవితికి పట్టణంలో మూడు చోట్ల వినాయక విగ్రహాలను విక్రయానికి సిద్ధం చేశారు. ఈ విగ్రహాలు 6 నుంచి 15 అడుగుల వరకు ఉన్నాయి. రూ.6వేలు నుంచి రూ.25వేలు విలువ చేసే విగ్రహాలు సిద్ధంగా ఉండడంతో కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాల నుంచి వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు.



'రాయితీలను సద్వినియోగం చేసుకోండి'

డోన్(రూరల్): ఆర్టీసీ ప్రవేశపెట్టిన రాయితీ పథకాలను ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర్ అన్నారు. ఆదివారం డిపోలోని తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ వనితా ఫ్యామిలీ కార్డుతో ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. అలాగే క్యాట్‌కార్డు తదితర కార్డులతో రాయితీలు కల్పిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: ఆనందోబ్రహ్మ
శ్రీనివాస : ఫిదా

'సేవలను గుర్తిస్తాం'


సన్మానం చేస్తున్న దృశ్యం

డోన్(రూరల్): సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టే వ్యక్తులను గుర్తించి ప్రోత్సహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎ.ఇ.నాగరాజు, గౌరవాధ్యక్షుడు సోమన్నగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జ్యోతిమిత్ర మండలి కార్యాలయం ఆవరణలో న్యాయవాది క్రిష్ణప్రసాద్, రిటైర్డ్ హెచ్ఎం జనార్దన్, రిటైర్డ్ బీడీవో బసప్పలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాది క్రిష్ణప్రసాద్ పేదలను దృష్టిలో ఉంచుకొని సొంత నిధులతో ఉచితంగా అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మహమ్మద్‌రఫి, వెంకటేశ్వర్లు, పలు సంఘాల నాయకులు పులిదామోదర్, క్రిష్ణారెడ్డి, ఫణిధర్, అక్బర్‌బాషా, జాన్సన్ పాల్గొన్నారు.

'జనాభాకు అనుగుణంగా అసెంబ్లీ సీట్లు కేటాయించాలి'

ప్యాపిలి: జనాభాకు అనుగుణంగా ఎస్టీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.గోవిందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్యాపిలి సీపీఐ కార్యాలయంలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 43లక్షల గిరిజన జనాభా ఉందన్నారు. అయినప్పటికీ చట్టసభల్లో సరిపడ సీట్లు కేటాయించకపోవడంతో బాధాకరమన్నారు. జిల్లాకో ఎస్టీ అసెంబ్లీ రిజర్వ్ స్థానాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సంక్షేమాన్ని చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందన్నారు. సమస్యలను పరిష్కరించాలని 28న అనంతపురం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారాముడు, కోశాధికారి సుగాలి శ్రీరాములు, బాబయ్య పాల్గొన్నారు.

'బంద్‌ను విజయవంతం చేయండి'

డోన్(రూరల్): విద్యార్థిని ప్రీతిభాయి మృతికి నిరసనగా సోమవారం నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రంగన్న, శివన్న కోరారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కర్నూలు కట్టమంచి కళాశాల యాజమాన్యం ప్రీతిభాయి మృతికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోలీసులు యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, హరి, కిరణ్, మనోహర్ పాల్గొన్నారు.

'24లోపు దరఖాస్తు చేసుకోండి'

డోన్(రూరల్): డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశానికి 24వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ యూనివర్సిటీ డోన్ నిర్వహకుడు హిట్లర్‌బాబు ఆదివారం తెలిపారు. ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, ఓపెన్ ఇంటర్ చదివిన వారు ఈ ప్రవేశానికి అర్హులన్నారు. 24వతేదీలోపు మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9848062516 నెంబరు సంప్రదించాలన్నారు.


భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య

పోరాటాలకు సిద్ధం కండి

● ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

డోన్(రూరల్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. ఆదివారం డోన్ పట్టణంలోని లక్ష్మిఫంక్షన్ హాల్‌లో ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభ జరిగింది. ముందుగా స్థానిక పాలశీతల కేంద్రం నుంచి కొత్తబస్టాండు మీదుగా లక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా మహాసభ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చౌడప్ప ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభనుద్దేశించి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కార్మిక సంక్షేమ నిధులను ఇతర పథకాలకు మళ్లిస్తూ కార్మికులను రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమించాలన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌మాణిక్యం, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఏఐటీయూసీ పోరాడుతుందన్నారు. ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమన్నారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు మునెప్ప, అజయ్‌బాబు, ప్రభాకర్, రామక్రిష్ణారెడ్డి, సుల్తాన్, నరసింహులు, పుష్పరాజు, నారాయణ, రంగనాయుడు, సుంకయ్య, చిన్న రహిమాన్, లక్ష్మీనారాయణ, నక్కిశ్రీకాంత్, రాధాక్రిష్ణ, శివప్రసాద్, లలితమ్మ, పుల్లయ్య, షేక్షావలి పాల్గొన్నారు.

'ఐక్యతతోనే హక్కుల సాధన'

డోన్: ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని డోన్ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని వడ్డెర సంక్షేమ సంఘం కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర్లు అన్ని రకాలుగా వెనుకబడ్డారన్నారు. వడ్డెరులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈ సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాయకులు ఎల్లస్వామి, చికెన్‌రాజు, రామాంజనేయులు, నెట్టేకల్లు, హనుమాన్‌దాస్, వెంకటరాముడు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

'ఆర్టీసీ రాయితీలను సద్వినియోగం చేసుకోండి'

వెల్దుర్తి: ప్రయాణిలకుల కోసం ఆర్టీసీ కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర్ అన్నారు. ఆదివారం వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండులో ప్రయాణికులతో మాట్లాడారు. వనితా ఫ్యామిలీ కార్డు పేదవర్గాలకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందన్నారు. ఈ కార్డును రూ.100లకు అందిస్తున్నట్లు తెలిపారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులో ఈ కార్డు ద్వారా టికెట్‌పై 10శాతం రాయితీ పొందవచ్చన్నారు. రూ.లక్ష వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. ఈ కార్డు రెండు సంవత్సరాల కాల వ్యవధి ఉంటుందన్నారు. కావునా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

'మంత్రిని బర్తరఫ్ చేయాలి'

వెల్దుర్తి: దళితులను అవమానపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వెల్దుర్తి మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల్లో అనేకమంది ఉన్నతస్థాయి పదవులతోపాటు ఉన్నత చదువులు చదివిన వారు ఉన్నారన్నారు. ఆదినారాయణరెడ్డి పుట్టకముందే దళితులు ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు.

ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతి

డోన్(రూరల్): డోన్ పట్టణం రాజాకాంప్లెక్స్ సమీపంలోని ఓ షాపు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతుడి వయసు 50సంవత్సరాలు ఉండి, బిస్కెట్ కలర్ చొక్కా, బ్లూకలర్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. పట్టణంలోని ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవించేవాడని స్థానికులు చెబుతున్నారు. అనారోగ్యంతో మృతిచెందాడా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయన్నది తెలియాల్సి ఉంది.

మల్లన్నకు పూజలు

శ్రీశైలం: శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో మల్లికార్జునస్వామివారికి ఆదివారం మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్షబిల్వార్చన పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన పూజలను ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపారు. దేవస్థానం నిర్వహించే మాసోత్సవాల్లో భాగంగా మాసశివ రాత్రి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు జరపడం విశేషం.

కేడీసీసీ క్లర్కు పోస్టు పరీక్షలు ప్రశాంతం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో 62 క్లర్క్ పోస్టుల భర్తీ చేసేందుకు ఆదివారం నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ ఉద్యోగాలకు 6,375 మంది దరఖాస్తు చేసుకోగా 5,456 మంది హాజరయ్యారని సీఈవో రామాంజనేయులు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద కర్నూలు, గుంటూరు, చిత్తూరు తదితర కేంద్రాల్లో నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు. కర్నూలులో జరిగిన పరీక్షను సీఈవో రామాంజనేయులు, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి శివలీల, సునీల్‌కుమార్, ఏజీఎం శ్రీనాథ్‌రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

చైనా కుట్రలను తిప్పికొట్టండి

స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ బద్రినాథ్



మాట్లాడుతున్న బద్రినాథ్

కర్నూలు(సీ.క్యాంప్): దేశంలో వ్యాపార రంగాన్ని దెబ్బతీయాలని చైనా చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ బద్రినాథ్ పిలుపునిచ్చారు. చైనా వస్తువులను బహిష్కరించాలని, విక్రయాలకు వ్యతిరేకంగా స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌విహార్ సెంటర్‌లో చైనా వస్తువుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బద్రినాథ్ మాట్లాడుతూ దేశంలో అశాంతిని, అలజడిని సృష్టించేందుకు చైనా కుట్రలు పన్నుతోందన్నారు. చైనా వస్తువులను శాశ్వతంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ భగవాన్ సభ్యులు వెంకటరెడ్డి, పవార్, చంద్రగౌడ్, రాఘవ, హరిసుందర్ పాల్గొన్నారు.

కట్టమంచి యాజమాన్యాన్ని శిక్షించాలి

కలెక్టరేట్ ఎదుట దిష్టిబొమ్మ దహనం

కర్నూలు(కార్పొరేషన్): గిరిజన విద్యార్థిని ప్రీతిబాయ్ మృతికి కారణమైన కట్టమంచి విద్యాసంస్థల యజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఈ మేరకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, ఆర్‌పీఎస్ఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కట్టమంచి జనార్దన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఆనంద్, నాగరాజు, అక్బర్, శివ, రవీంద్ర నాయక్ మాట్లాడుతూ విద్యార్థిని మృతి చెంది 20 గంటలు దాటినా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మృతురాలి కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కట్టమంచి యజమాన్యమే విద్యార్థిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కట్టమంచి పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకొని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు రామన్న, శ్రీనివాసులు, కారుమంచి చంద్రప్ప, భాస్కర్, రమణ, రమణనాయక్ పాల్గొన్నారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నేడు విద్యాసంస్థల బంద్

ప్రీతిబాయ్ మృతికి కారణమైన కట్టమంచి విద్యాసంస్థల యజమాన్యాన్ని అరెస్ట్ చేసి పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

కట్టమంచి యజమాన్యాన్ని అరెస్టు చేయాలి

గిరిజన విద్యార్థిని ప్రీతిబాయ్ మృతికి కారణమైన కట్టమంచి పాఠశాల అధినేత జనార్దన్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నగర అధికార ప్రతినిధి కే.వెంకటస్వామి డిమాండ్ చేశారు.

విద్యార్థిని మృతిపై విచారణ కమిటీ నియామకం

కర్నూలు(ఎడ్యుకేషన్): కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని ప్రీతిబాయి మృతిపై కలెక్టర్ విచారణ కమిటీని నియమించారు. ఈ కమిటీలో కర్నూలు డివిజన్ రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ప్రసాదరావు, జేసీ-2 రామస్వామి ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ పనిచేసింది. ప్రీతిబాయ్ మృతిపై పూర్తి విచారణ చేసి తుది నివేదికను కలెక్టర్‌కు అందజేస్తారు. ఈ నివేదిక ఆధారంగా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరాసుల్తానా తెలిపారు.

పాఠశాల యాజమాన్యం వర్సెస్ విద్యార్థి సంఘాలు

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం, విద్యార్థి సంఘాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. శనివారం కట్టమంచి పాఠశాలలో విద్యార్థిని ప్రీతిబాయి మృతి సంఘటనపై ఆసుపత్రిలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు కొందరు దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కేసులు పెట్టాయి. సోమవారం జరిగిన దాడికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఆపస్మా) రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో దాడులు జరగకుండా ప్రణాళికను రూపొందించుకుని ఒక ప్రత్యేక చట్టాన్ని తేవాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సన్నద్ధం అయ్యారు.

ఇదిలా ఉండగా ప్రైవేట్ పాఠశాలల్లో జరిగే విద్యార్థుల ఆత్మహత్యలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు కూడా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాల మధ్య పోరు కొనసాగుతోంది.

'డిప్యూటీ సీటీఎంపై చర్యలు తీసుకోవాలి'

కర్నూలు(రూరల్): ఏపీఎస్ఆర్టీసీ నంద్యాల డిప్యూటీ సీటీఎం మధుసూదన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఉరుకుంద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం కర్నూలు బస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మకూరు డిపోలో పనిచేస్తున్న ఏడీసీ భాస్కర్‌పై దురుసుగా ప్రవర్తించి కులంపేరుతో దూషించి అవమానపరిచిన సీటీఎం మధుసూదన్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.కిష్టన్న జిల్లా నాయకుడు సుందర్‌రాజు, కేశవులు, తిమ్మప్ప, రాముడు ఉన్నారు.

ఓటు వినియోగంపై ఏడు అవగాహన బృందాలు

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల నియోజకవర్గంలో మరో రెండు రోజుల్లో అసెంబ్లీ ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ పోలింగ్‌లో మొదటి సారిగా వీవీపీఏటీలను భారత ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఓటరుకు ఈ వీవీపీఏటీలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, పౌరసరఫరాల శాఖ ఏవో రాజా రఘువీర్ ఆధ్వర్యంలో 7 బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు 24 గంటలపాటు తమకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ప్రచారం చేస్తున్నట్లు రాజా రఘువీర్ తెలిపారు. ప్రతి వార్డులో వీవీపీఏటీ వినియోగంపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా ఎన్నికల అధికారి ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

'ముఖ్యమంత్రి ఆదేశాల పట్ల హర్షం'

కర్నూలు(అగ్రికల్చర్): కారుణ్యనియామకానికి సంబంధించి డిగ్రీకి బదులుగా ఇంటర్ విద్యార్హతను పరిగణలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీచేయడంపై నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం కర్నూలు నగర అధ్యక్షుడు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. క్లాస్‌ఫోర్ ఉద్యోగాల నియామకానికి విద్యార్హత 10 నుంచి 7వ తరగతికి తగ్గించేందుకు సీఎం ఆదేశాలు జారీ చేయాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు.

పెరిగిన సాగు విస్తీర్ణం

వ్యవసాయశాఖ ఏడీ ఉమామహేశ్వరరెడ్డి

కర్నూలు(అగ్రికల్చర్): వారం, పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు సాగు విస్తీర్ణం పెరిగిందని వ్యవసాయశాఖ ఏడీ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. ఖరీఫ్ సాధారణ సాగు లక్ష్యం 6,36,424 హెక్టార్లు కాగా ఇప్పటి దాకా 4,76,550 లక్షల హెక్టార్లలో రైతులు పంటలు సాగు చేశారని తెలిపారు. ఇకపై పత్తి, వేరుశనగ పంటలు కాకుండా స్వల్పకాలిక పంటలు జొన్న, సజ్జ, ఆపరాలు, పొద్దుతిరుగుడు, కొర్ర తదితర వాటిని సాగు చేయాలని ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు.

సాగు వివరాలు:

పంట	సాధారణం (హెక్టార్లలో)	సాగైనది
వరి	76474	7568
జొన్న	13613	500
సజ్జ	8492	5092
మొక్కజొన్న	31399	31770
కొర్ర	14192	5600
కందులు	60835	56923
పెసలు	1811	788
మినుములు	5521	12255
వేరుశనగ	110124	76215
పొద్దుతిరుగుడు	4764	1500
ఆముదం	35731	10680
సోయాబీన్	281	153
మిరప	16936	6475
ఉల్లి	20754	11686
టమోట	1951	540
చెరకు	860	374
పత్తి	208221	11686
ఇతర పంటలు	32000	36564
మొత్తం:	636424	476000

హస్తకళలను ఆదరించాలి: ఎమ్మెల్యే గౌరు చరిత


ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

కర్నూలు(కల్చరల్): స్వదేశీ హస్తకళలను ఆదరించాలని, ప్రజాదరణతోనే దేశీయ హస్తకళలకు మనుగడ సాధ్యమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. ఆదివారం స్థానిక సి.క్యాంపులోని టీటీడీ కల్యాణ మంటపంలో స్వదేశీ హ్యాండీక్రాఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళల ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ హస్తకళలు దేశసంస్కృతిలో భాగమని, అంతరించిపోతున్న హస్తకళలకు ప్రజలు ఆదరించాలని కోరారు. స్వదేశీ హ్యాండీక్రాఫ్ట్ సొసైటీ అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ హ్యాండ్ లూమ్స్‌పై 20 శాతం, హ్యాండీక్రాఫ్ట్ పై 10 శాతం తగ్గింపు ధరలతో విక్రయిస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరి 10 వరకు ఈ ప్రదర్శనలు, అమ్మకాలు ప్రతిరోజు ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

హజ్‌యాత్రకు బయలుదేరిన అహ్మద్ అలీఖాన్


అహ్మద్ అలీఖాన్‌కు వీడ్కోలు పలుకుతున్న బంధువులు

కర్నూలు(రాజ్‌విహార్): హజ్‌యాత్ర చాలా పవిత్రమైనదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ అహ్మద్ అలీఖాన్ అన్నారు. ఆదివారం కడ్‌హక్‌పురలోని స్వగృహంలో బంధువులు, అభిమానులు అహ్మద్ అలీఖాన్‌కు కుటుంబ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. కాంగ్రెస్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షబ్బీర్, జావీద్, బషీర్ అహ్మద్ హజ్‌యాత్ర జయప్రదం కావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో బండెనవాజ్, లక్ష్మణ్ రఫీక్, ఎజాజ్, ఇస్మాయిల్, రమేష్‌సింగ్, మునీర్ పాల్గొన్నారు.

'భగవంతుని కరుణా కటాక్షాలు అవసరం'


యాగం చేస్తున్న శ్రీకాంత్, సతీష్ శర్మ

కర్నూలు(సీ.క్యాంపు): భగవంతుని కరుణాకటాక్షాలు లభిస్తేనే సృష్టి సుభిక్షంగా ఉంటుందని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అధ్యక్షుడు జోహరాపురం శ్రీకాంత్, కార్యదర్శి కోనూర్ సతీష్‌శర్మ అన్నారు. ఆదివారం నగరంలోని సంకల్‌బాగ్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.

ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 12 జంటలు రాజీ

కర్నూలు: మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 12 జంటలు రాజీ అయ్యారు. డీఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ సభ్యులు డాక్టర్ పాపయ్యగుప్త, ఇందుమతి, నాగేశయ్య, సైకాలజిస్ట్ లెనిన్‌బాబు, సత్యనారాయణరావు, ఎస్‌ఐలు చంద్ర, పీరయ్య యాదవ్ పాల్గొన్నారు. కౌన్సెలింగ్‌కు 27 జంటలు హాజరు కాగా, 12 జంటలు రాజీ అయ్యాయి. మిగతా 15 జంటలకు వచ్చేవారం హాజరు కావాలని సూచించారు.

ఉన్నతంగా చదవాలి: ఎంపీ టీజీ వెంకటేశ్

కర్నూలు(కల్చరల్): ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) ఇస్తున్న ప్రోత్సాహంతో ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ సూచించారు. ఆదివారం స్థానిక వెంకటరమణ కాలనీలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఆర్యవైశ్య విద్యార్థులకు ఆవోపా ప్రతిభా పురస్కారాలు ప్రదానం (17వ విడత ఆర్థిక సహకార పంపిణీ) చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సన్మానం, ఆవోపా బాలుర వసతి గృహ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆవోపా సంస్థ జిల్లా అధ్యక్షుడు బిజినేపల్లి జవహర్ బాబు ప్రారంభించిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎంపీ టీజీ వెంకటేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఏటా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా 102 మంది విద్యార్థులకు రూ. 8 లక్షలకు పైగా ఆర్థిక సహకారం అందజేశారు. ఆదర్శ, పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఎంసెట్, నీట్ ద్వారా ఇంజినీరింగ్, మెడిసిన్‌లో సీట్లు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు పొలిమేర వేణుగోపాల్ కామాక్షమ్మ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో బంగారు పతకాలు, ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ శమంతకమణి, ఆవోపా ప్రతినిధులు కేవీ ప్రసాద్, నాగేశ్వర రావు, రత్న ప్రసాద్, లక్ష్మీ నారాయణ, యుగంధర్ శెట్టి పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఎంపీ టీజీ వెంకటేశ్

నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

● నగర గణేశ్ మంటప ప్రతినిధులకు సూచన ● నేడు వరుణయాగం


మాట్లాడుతున్న నిమజ్జనోత్సవ కార్యాధ్యక్షుడు కృష్ణన్న

కర్నూలు (కల్చరల్): గణేశ్ నవరాత్రి మహోత్సవాలు, నిమజ్జన ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకుందామని గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి నగర అధ్యక్షుడు కె.కృష్ణన్న అన్నారు. ఆదివారం రాత్రి కేసీ కెనాల్ ఘాట్ వద్ద ఉన్న వినాయక మందిరంలో కేంద్ర సమితి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా గణేశ్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవ మండళ్ల ప్రతినిధులు క్రమశిక్షణ, భక్తిశ్రద్ధలతో హైందవ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలను నిర్వహించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

నేడు వరుణ యాగం

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో నీటి ఎద్దడి నెలకొందని, రాష్ట్రంతోపాటు జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ సోమవారం కేసీ కెనాల్ ఘాట్ వద్ద వరుణయాగం నిర్వహిస్తున్నట్లు కృష్ణన్న తెలిపారు. ఈ యాగానికి గణేశ్ మంటపాల ప్రతినిధులతోపాటు, భక్తులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ఎం. నాగఫణిశర్మ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఈ యాగం చేస్తారని తెలిపారు. సమావేశంలో సమితి ప్రతినిధులు హరీశ్ బాబు, నందడి మహేశ్, డాక్టర్ ఎం.నాగఫణి శర్మ, కాళింగి నరసింహ వర్మ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

కర్నూలు(రాజ్‌విహార్): రాజీవ్ గాంధీ 73వ జయంతి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సర్దార్ బుచ్చిబాబు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు, తిప్పన్న, ఖలీల్ బాషా, సూర్యకాంతమ్మ, రాజేశ్వరి, ఎల్లమ్మ, మద్దమ్మ, విజయలక్ష్మి, కుమారమ్మ పాల్గొన్నారు.


రాజీవ్ గాంధీకి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భక్తిశ్రద్ధలతో మహావీర్ స్వామీజీ గ్రంథ్ ఊరేగింపు

కర్నూలు (కల్చరల్): పాతనగరంలోని జైన మందిరంలో మహావీర్ స్వామీజీ గ్రంధ్‌కు పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామీజీ గ్రంధ్‌తో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో జైన మందిరం కమిటీ అధ్యక్షుడు జయంతి లాల్ జైన్, ఇతర ప్రతినిధులు రమేశ్ బండారి, సుశీల్, ప్రకాశ్‌జైన్, అంబాలాల్, మణిలాల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.


గ్రంధాన్ని ఊరేగిస్తున్న భక్తులు

పెద్దాసుపత్రిలో 16 సీసీ కెమెరాలు

కర్నూలు(హాస్పటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో కొత్తగా 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బృహస్పతి టెక్నాలజీ సంస్థ ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. సూపరింటెండెంట్ చాంబర్‌లో 2, సీఎస్ఆర్ఎంవో చాంబర్‌లో 2, ఎంఆర్‌టీలో 2, కారిడార్‌లో 2, నర్సింగ్ సూపరింటెండెంట్, ఉద్యోగుల కార్యాలయంలో మిగిలిన కెమెరాలు అమర్చారు. కొత్త సీసీ కెమెరాలను సూపరింటెండెంట్‌కు అనుసంధానం చేశారు. ఇక సెల్‌ఫోన్ నుంచి కూడా ఆయన పరిస్థితి తెలుసుకోవచ్చు. ఉద్యోగులు ఆఫీసులో ఉన్నారా.. లేదా అన్నది సీసీ కెమెరాల ద్వారా తెలుసుకోవచ్చు. బయోమెట్రిక్ వేసి హాజరుకాని ఉద్యోగులకు సీసీ కెమెరా ఏర్పాటు గుదిబండలా మారిందని కొందరు చర్చించుకుంటున్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

కర్నూలు(సీ.క్యాంపు): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు ఏవీ.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చేనేత భవన్‌లో మహాసభల నిర్వహణపై ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నగరంలో నిర్వహించే రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ యాకోబ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, గౌస్‌భాషా, నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం'

కల్లూరు: తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ పాణ్యం డివిజన్ అధ్యక్షుడు బి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం షరీన్‌నగర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మనందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

విద్యార్థికి గెలుపును నేర్పిన స్మరణీయుడు హీరాలాల్

కవి, రచయిత వాడ్రేవు చినవీరభద్రుడు

కర్నూలు(కల్చరల్): విద్యార్థి ఓడిపోతే గురువు ఓడిపోయినట్లేనని, విద్యార్థి గెలుపును తన గెలుపుగా భావించి, జీవిత పాఠాలు బోధించిన చిరస్మరణీయుడు దివంగత హీరాలాల్ అని ప్రముఖ కవి, రచయిత రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ సంచాలకుడు వాడ్రేవు చిన వీరభద్రుడు అన్నారు. ఆదివారం స్థానిక మద్దూర్ నగర్‌లోని పింగళి సూరన తెలుగుతోటలో ప్రముఖ సాహితీ విమర్శకుడు, కవి, పండిత హీరాలాల్ స్మారకోపన్యాసం, హీరాలాల్ స్మారక సాహిత్య పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రచయితల సంఘం, జాతీయ సాహిత్య పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాడ్రేవు చిన వీరభద్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సాహిత్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన కవి, బహుభాషా పండితులుగా హీరాలాల్ నిలిచిపోతారని కొనియాడారు. ఈ సందర్భంగా హీరాలాల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని పలు ఉదాహరణల మధ్య వివరించారు. కార్యక్రమంలో హీరాలాల్ స్మారక సాహిత్య పురస్కారం జిల్లాకు చెందిన కవి, రచయిత గురజాడ ఫౌండేషన్ కార్యదర్శి పుల్లా రామాంజినేయులుకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గన్నమరాజు సాయిబాబా, హీరాలాల్ కుమారుడు జర్నలిస్టు విద్యారణ్య, సాహితీవేత్తలు చంద్రశేఖర కల్కూర, జేఎస్ఆర్‌కే శర్మ, డాక్టర్ వి.పోతన, జంద్యాల రఘుబాబు, జి.వెంకటకృష్ణ, అరసం జిల్లా అధ్యక్షుడు జయరాం, డాక్టర్ డి. పార్వతీదేవి, ఇనాయతుల్లా, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పుల్లా రామాంజినేయులును సత్కరిస్తున్న సాహితీవేత్తలు

'మట్టి వినాయకులనే ప్రతిష్ఠిద్దాం'

కర్నూలు(కల్చరల్): వినాయక చవితికి మట్టి విగ్రహాలే ప్రతిష్ఠిద్దామని, తద్వారా పర్యావరణానికి, నీటిలోని జీవరాశికి మేలు జరుగుతుందని కళాజాత కళాకారులు పేర్కొన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూరల్ అవేర్‌నెస్ ఫోక్‌ఆర్ట్స్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆ సంస్థ కళాజాత కళాకారులు నగరంలోని వివధ కూడళ్లలో ప్రదర్శనలు ఇచ్చారు. మట్టి విగ్రహాల ద్వారా జరిగే మేలుపై మ్యాజిక్ షో ద్వారా ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో మెజీషియన్ విజయ్, గాయకుడు శ్రీనివాసులు, మహేష్‌బాబు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం: చిత్తారి వీధిలోని రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ్ అధ్యక్షురాలు శకుంతల, సభ్యులు తులసి, శాంతి, నరసమ్మ, శిరీష పాల్గొన్నారు.

'నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి'

కర్నూలు(కార్పొరేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శూద్ర, అతిశూద్ర మైనార్టీ నేషనల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు దేవపాల్ కోరారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కాల్చివేయండి, చొక్కా విప్పండి అంటూ ప్రతిపక్షనేత జగన్ చేసిన వ్యాఖ్యలు ఆయన నేర ప్రవృత్తిని బయటపెడుతున్నాయని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునరాజు, రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

అక్షిత భవన్‌లో అనాథలకు అన్నదానం

కర్నూలు: నగర శివార్లలోని పసుపుల గ్రామంలోని అక్షిత భవన్‌లోని అమ్మ అంధుల పాఠశాలలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ మురళీధర్ కుమార్తె అక్షిత 7వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో హుస్సేన్‌సాహెబ్, డీఎస్పీ మురళీధర్, ఆయన సతీమణి అక్షిత ట్రస్ట్ అధ్యక్షురాలు రాజేశ్వరి పాల్గొన్నారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ హాస్టల్‌లోని ముగ్గురు అనాథ విద్యార్థినిలకు అక్షిత ట్రస్ట్ తరపున రూ.30వేలు ఆర్థికసాయం చేశారు.


అనాథ విద్యార్థినిలకు ఆర్థికసాయం చేస్తున్న డీఎస్పీ, ఆర్డీవో

'దేశీయ కళలకు అంతర్జాతీయ ఖ్యాతి ఉంది'



కార్యక్రమంలో మాట్లాడుతున్న అతిథులు

కర్నూలు (కల్చరల్): భారతీయ కళలు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిగాంచాయని, జిల్లాలోని ఆళ్లగడ్డ శిల్పకళ ఇందుకు ఉదాహరణగా నిలుస్తుందని ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ గౌరవాధ్యక్షుడు ఎస్వీ నాగిరెడ్డి అన్నారు. ఎస్వీ సుబ్బారెడ్డి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 17వ జాతీయ స్థాయి సాంస్కృతిక మేళాలో భాగంగా ఆదివారం స్థానిక కృష్ణనగర్ రైల్వేగేటు సమీపంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాలులో నిర్వహించిన జాతీయ స్థాయి ఆధునిక నృత్యపోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వివిధ కళల్లో ప్రవేశం తీసుకొని ఆ కళకు ఖ్యాతి తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈనెల 27న జరిగే సామాజిక సమస్యలపై నృత్య రూపక పోటీల్లో విద్యార్థులు పాల్గొనేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. జాతీయ స్థాయి నృత్య పోటీలు సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాల్లో నిర్వహించగా, సుమారు 150 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. నాగర్ కర్నూలుకు చెందిన నృత్య కళాకారుడు సత్యం, కర్నూలుకు చెందిన సీనియర్ నాట్యాచార్యులు ఎన్. విజయలక్ష్మి, సీనియర్ సాహితీవేత్త ఎలమర్తి రమణయ్య, సీనియర్ కళాకారుడు పల్లె గోపాల్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

జాతీయ స్థాయి ఆధునిక నృత్య పోటీల్లో విద్యార్థులు, యువత, చిన్నారులు పోటాపోటీగా పాల్గొన్నారు. ఏకాంకిక, డ్యూయెట్, బృంద నృత్యాలతో ఎవరికి వారే తమదైన నృత్యాభినయాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. సభా కార్యక్రమంలో భాగంగా సంస్థ గౌరవాధ్యక్షుడు ఎస్వీ నాగిరెడ్డి, అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ యువతీ యువకులతో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల విద్యార్థులు సోదర భావంతో మెలగాలని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే వెంటనే పోలీసు శాఖకు సమాచారం అందించాలని యువతీ యువకులకు సూచించారు.

జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అతిథులు

కర్నూలు(స్పోర్ట్స్): కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో అండర్-19 బాలబాలికలకు జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారుడు డోన్ యూపీ పాఠశాల హెచ్ఎం సుధాకర్‌గౌడ్ జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి రాజశేఖర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ క్రీడాకారులు నైపుణ్యం ప్రదర్శించి విజయానికి పునాదులు వేయాలన్నారు. అనంతరం అతిథులు కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సుభాకర్, పీడీ శేషిరెడ్డి, కబడ్డీ కోచ్ భూపతిరామ్, జిల్లా కబడ్డీ సంఘం రాజశేఖర్, కృష్ణ, పరమేష్, శేషుడు, చిన్న సుంకన్న పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్): కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియం లో బాలబాలికలకు జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీ లు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఒలింపిక్ సంఘం సభ్యుడు పి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాఫ్ట్‌బాల్ క్రీడకు క్రేజ్ పెరిగిందన్నారు. ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలన్నారు. అనంతరం అతిథి సాఫ్ట్‌బాల్ క్రీడను బ్యాటింగ్ హిట్ చేసి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా బాలబాలికలు 90 మంది హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పీఈటీలు పాల్, రామ్మోహన్‌రెడ్డి, కోచ్ విజయ్‌కుమార్, జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి టి.గంగాధర్, మంజుల, సుభాన్, నాగరత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాయికృష్ణ డిగ్రీ కళాశాలలో చెస్‌పోటీలు



చెస్ విజేతలతో గోవర్ధన్‌రెడ్డి

కర్నూలు(స్పోర్ట్స్): సాయికృష్ణ డిగ్రీ కళాశాలలో అండర్-11 బాలబాలికలకు ఆదివారం జిల్లాస్థాయి చెస్ పోటీలు జరిగాయి. జిల్లా చెస్ అసోసియేషన్ అడహక్ సభ్యులు సత్యనారాయణ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. బాలుర విభాగం నిహాల్, ఆనంద్, బాలికల విభాగంలో మోహనా, అతిథి సత్యకు సాయికృష్ణ విద్యాసంస్థల అకడమిక్ సలహాదారుడు గోవర్ధన్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

'క్రీడలతోనే మానసిక ఉల్లాసం'



తైక్వాండో చిన్నారికి బెల్ట్ అందజేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

కర్నూలు(స్పోర్ట్స్): మానసిక ఉల్లాసం క్రీడలతో సాధ్యమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి.శంకర్ శర్మ అన్నారు. ఆదివారం నగరంలోని కింగ్ మార్కెట్ పార్క్‌లో చిన్నారులకు తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర సాధనతో మంచి ఫలితం దక్కుతుందన్నారు. ఆరోగ్యానికి ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరమన్నారు. క్రీడా నైపుణ్యంతో ముందుకు సాగాలన్నారు. జూడో, తైక్వాండో, బాక్సింగ్, రెజ్లింగ్ క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలన్నారు. అనంతరం బెల్ట్ గ్రేడింగ్ పాసైన మార్షల్స్‌కు వివిధ రకాలు బెల్ట్‌లను అందజేశారు. కార్యక్రమంలో తైక్వాండో మాస్టర్స్ వెంకటేశ్, సతీష్ కుమార్, తిమ్మారెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జిల్లాస్థాయి క్రీడా పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్): జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో ఈనెల 22, 23 తేదీల్లో అంతర్ పాఠశాలల బాలబాలికలకు (అండర్-15) వివిధ క్రీడాంశాల్లో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే.జగన్నాథరెడ్డి తెలిపారు.

మంగళవారం బాలురకు బాస్కెట్‌బాల్, పుట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, కబడ్డీ, వాలీబాల్, షటిల్, బాడ్మింటన్ పోటీలు, బుధవారం బాలికలకు స్విమ్మింగ్, బాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, ఈనెల 29న అథ్లెటిక్స్ (100, 400 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హై జంప్, షాట్‌పుట్) బాలబాలికలకు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో తెలిపారు. క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణపత్రం, పాఠశాల గుర్తింపు కార్డు తప్పనిసరి అన్నారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో పాఠశాల నుంచి ఇద్దరు మాత్రమే హాజరు కావాలన్నారు. వివరాలకు 08518-225419 సంప్రదించాలని ఆయన కోరారు.

'దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి'

కర్నూలు (కల్చరల్): విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జిల్లా గౌరవాధ్యక్షుడు, జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరెడ్డిపై శనివారం దాడికి పాల్పడిన వామపక్ష విద్యార్థి సంఘాల కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకొని, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణన్న డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కిసాన్‌ఘాట్‌లోని గణేశ్ ఉత్సవ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు డాక్టర్ లక్కిరెడ్డి అమరసింహా రెడ్డి, కార్యదర్శి మాళిగి భానుప్రకాశ్, కోశాధికారి జంపాల రాజశేఖర్, రాష్ట్ర సహ కోశాధికారులు సందడి మహేశ్, ప్రాణేశ్, జిల్లా కోశాధికారి రమేశ్, రాష్ట్ర బజరంగ్ దళ్ సంయోజక్ వేదప్రకాశ్ పాల్గొన్నారు.

నేడు గ్రామీణ తపాలా ఉద్యోగుల ర్యాలీ

5వ రోజుకి చేరిన నిరవధిక సమ్మె

కర్నూలు(న్యూసిటీ): తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఆదివారం 5వ రోజుకు చేరుకుంది. ఆదివారం స్థానిక హెడపోస్టాఫీసు వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో యూనియన్ డివిజన్ కార్యదర్శి లక్ష్మీకాంత్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ సమ్మెను ఉధృతం చేసే దిశగా సోమవారం ప్రధాన తపాలా కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు జరిగే ఈ ర్యాలీకి డివిజన్ పరిధిలోని ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమ్మెలో అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, కోశాధికారి సి.నగేష్, ఈశ్వరయ్య, డివిజన్ పరిధిలోని బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యానికి, ఆత్మరక్షణ కరాటే అవసరం

యూనివర్సల్ కరాటే చైర్మన్ బొల్లెదుల రామకృష్ణ



కరాటే బెల్ట్‌లు అందజేస్తున్న బొల్లెదుల రామకృష్ణ

కర్నూలు(స్పోర్ట్స్): ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు కరాటే అవసరమని యూనివర్సల్ కరాటే చైర్మన్ బొల్లెదుల రామకృష్ణ అన్నారు. ఆదివారం పెద్దమార్కెట్ సమీపంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో బెల్ట్ టెస్ట్ జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే సాధనవల్ల ఏకాగ్రత, పట్టుదల, మంచి ఆరోగ్యం కలిగి ఉంటారన్నారు. అనంతరం బెల్ట్‌టెస్ట్‌లో ఉత్తీర్ణులైన మార్షల్స్‌కు వివిధ రకాల బెల్ట్‌లు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సల్ కరాటే సంఘం అధ్యక్షుడు, న్యాయవాది ఆనందరామ్, ఎగ్జామినర్స్ బి.నాగరాజు, శివ, మహావీర్, చిన్న శ్రీను, కరాటే మాస్టర్స్ టీ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో కర్నూలు విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న విజిత్ కిరణ్

కర్నూలు(న్యూసిటీ): గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన16వ జాతీయస్థాయి యూసిమాస్ అబాకస్ పోటీల్లో కర్నూలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అబాకస్ పోటీల్లో నగరంలోని వెంకటరమణ కాలనీలోని యూసిమాస్ బ్రైట్ అబాకస్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థిని విధి 3వ లెవెల్‌లో 4వ రన్నరప్, సిథ్ 8వ లెవెల్లో జాతీయ స్థాయిలో మెరిట్ అవార్డులను గెలుపొందినట్లు సంస్థ నిర్వాహకురాలు విజిత్ కిరణ్ తెలిపారు. ఆదివారం అకాడమీలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విజిత్ మాట్లాడుతూ అబాకస 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులు అభ్యసించడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు పోటీ పరీక్షలను ఎదుర్కొనే సామర్థ్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'ఎస్‌డీపీఐ కార్యకర్తలు వైసీపీలో చేరలేదు'

కర్నూలు (కల్చరల్): సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) కార్యకర్తలు ఎవరూ వైసీపీలో చేరలేదని, నంద్యాలలో తమ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీలో చేరినట్లు ఒక పత్రిక (ఆంధ్రజ్యోతి కాదు)లో ప్రచురించిన కథనంలో వాస్తవం లేదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉప ఎన్నిక సందర్భంగా తమ పార్టీని నష్టపరిచే యత్నం చేస్తున్నారని, దీన్ని ఖండిస్తున్నామని అన్నారు.

25 నుంచి మండలంలో వనితా ఫ్యామిలీ మేళా

ఓర్వకల్లు: ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు మండలంలోని గ్రామాల్లో వనితా ఫ్యామిలి మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వన్‌డిపో మేనేజర్ అజ్మతుల్లా ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21న శకునాల, 22న హుస్సేనాపురం, 23న కాల్వ, 24న లొద్దిపల్లె, 25న నన్నూరు, 26న తిప్పాయపల్లె, 27న ఉప్పలపాడు, 28న ఉయ్యాలవాడ, 29న మీదివేముల, 30న లొద్దిపల్లె, 31న బ్రాహ్మణపల్లె గ్రామాల్లో వనితా ఫ్యామిలీ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు వనితా ఫ్యామిలీ కార్డులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బస్టాండ్ రహదారి అధ్వానం

ఓర్వకల్లు: ఓర్వకల్లు బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. వర్షం వస్తే ఆ రహదారిపై నడవాలన్నా ప్రజలకు నరకయాతనే. ఆ దారిపై సహకార పరపతి సంఘం, పశు వైద్యశాల, ఎస్సీ బాలికల వసతి గృహం, బుగ్గరామేశ్వర డిగ్రీ కళాశాల ఉన్నాయి. అయితే ఆ దారిపై నిత్యం రైతులతో పాటు ప్రభుత్వ కార్యాలయ అధికారులు ఆ రోడ్డుపై నడవాల్సి వస్తుంది. వర్షం వస్తే ఆ దారిలో చిత్తడే చిత్తడి. బురదలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దారివైపు చూస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. చుట్టుపక్కల ఇంటి యజమానులు దోమల బెడదతో తల్లడిల్లుతూ రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ దారి ఇంత అధ్వానంగా ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వేయాలని కోరుతున్నారు.


బస్టాండ్ ఎదురుగా రోడ్డు దుస్థితి ఇదే

ఇబ్బంది పడుతున్నాం: మద్దిలేటి



ఈ దారిపై సొసైటీ, పశువుల ఆసుపత్రికి అధిక సంఖ్యలో రైతులు వస్తుంటారు. అయితే ఈ దారి బురదమయంగా మారడంతో నడవడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలి.

ఈ దారిపై నరకయాతనే: చంద్రశేఖర్‌రెడ్డి



ఈ దారిపై నడక నరక యాతనగా మారుతోంది. ఈ దారిలో ఎస్సీ వసతి గృహం బాలికలు, బుగ్గరామేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు నిత్యం రైతులు ఈ దారిపై వెళ్తుంటారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రోడ్డు వేయండి: స్వాములు



ఈ దారి బురదమయంగా మారింది. నడవలేక పోతున్నాం. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు వేసి జనం అగచాట్లను తొలగించాలి.

బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయం: దండు

గూడూరు: నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమని గూడూరు మండల టీడీపీ నాయకుడు దండు సుందర్ రాజు అన్నారు. ఆదివారం గూడూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం నేత దండు సుందర్‌రాజు మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మణిగాంధీ ఆధ్వర్యంలో గూడూరు, కోడుమూరు, సీ.బెళగల్ మండలాలకు చెందిన టీడీపీ ముఖ్య నాయకులు నంద్యాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించామన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రచార కార్యక్రమానికి నంద్యాల ప్రజలు బ్రహ్మారథం పట్టడం చూస్తే బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అస్లాం, నాగప్పయాదవ్, హనుమంతు, గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.


నంద్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న గూడూరు టీడీపీ నాయకులు

ట్రై సైకిళ్ల రిపేరీలను పరిశీలించి నోడల్ అధికారి

కోడుమూరు(రూరల్): వికలాంగులకు అందజేసిన ట్రైసైకిళ్ల మరమ్మతులు ఆదివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిపించారు. సంస్థ ప్రతినిధులు ట్రైసైకిళ్ల మరమ్మతుల తీరు గురించి నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీయగా ఎక్కువ భాగం ట్రైసైకిళ్లలో చార్జింగ్ లోపం కనపడుతోందని సంస్థ ప్రతినిధులు చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సంస్థ దృష్టికి తీసుకెళ్తామని వారు అధికారికి వివరించారు. చిన్న చిన్న రిపేర్లు ప్రతినిధులు చేయించారు. మండలంలో సుమారు 50 మందికి ట్రై సైకిళ్ల పంపిణీ చేశామని, చాలామంది వికలాంగులు మరమ్మతుకు తెచ్చుకున్నారని నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు.


సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న నోడల్ అధికారి

'విషజ్వరాలపై నిర్లక్ష్యం వద్దు'

సీ.బెళగల్: విషజ్వరాలపై నిర్లక్ష్యం చేయరాదని సీ.బెళగల్ ప్రాథమిక కేంద్రం ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ పద్మావతి అన్నారు. ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు చిన్నపాటి జ్వరం వచ్చినా ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి ఇంటా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో సర్వే నిర్వహించి ఉచితంగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మదర్ థెరిస్సా జీవితం, సేవపై వ్యాసరచన పోటీలు

గూడూరు: సెయింట్ మదర్ థెరిస్సా 107వ జయంతి సందర్భంగా ఆగస్టు 26 పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని ఆమె జీవితం, సేవపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సెయింట్ థెరిస్సా హెల్త్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సుభాకర్ తెలిపారు. ఆదివారం గూడూరు పట్టణంలో సుభాకర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మదర్ థెరిస్సా జీవితంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం వలన భావితరాల సేవాగుణం సాటి మనిషి పట్ల దయాగుణం వంటి మంచి సుగుణాలు అలవర్చుకొని ముందుకు సాగే ప్రయత్నం జరుగుతుందనే భావనతో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 24వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీలను నిర్వహిస్తామన్నారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.1,516, రెండో బహుమతిగా రూ.1,016, మూడో బహుమతిగా రూ.816 అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శివన్న, ఈశ్వరయ్య, రఫీక్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరాన్ని సందర్శించిన బిషప్ పుష్పలలిత

ఓర్వకల్లు: మండల పరిధిలోని శకునాలలో సీఎస్ఐ మందిరాన్ని దక్షణ భారత చర్చి జిల్లా అధినేత, నంద్యాల డయాసిస్ బిషప్ పుష్పలలిత ఆదివారం సందర్శించారు. ఆమెకు సీఎస్ఐ సంఘం పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం చర్చి ప్రార్థన మందిర పనులను పరిశీలించారు. ఆమెను పూలమాలలతో సంఘం పెద్దలు సన్మానించా రు. చర్చి నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు పేర్కొన్నారు.


పుష్పలలితను సన్మానిస్తున్న సంఘం పెద్దలు

ఓర్వకల్లులో సార్వత్రిక పరీక్షలు ప్రశాంతం


హుస్సేనాపురంలో పరీక్ష రాస్తున్న వయోజనులు

ఓర్వకల్లు: సాక్షర భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో వయోజన విద్యాకేంద్రాల్లో ఆదివారం వయోజన నూతన ప్రాథమిక అక్షరాస్యులకు స్కూల్‌డ్రాప్ అవుట్‌లకు జాతీయ సార్వత్రిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ యల్లమద్దయ్య తెలిపారు. మండలంలో 420 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 393 మంది పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

సీ.బెళగల్‌లో..

మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో 240 మంది వయోజనులు సాక్షర భారతి 15వ విడత పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల సాక్షర భారతి కో-ఆర్డినేటర్ జితేంద్రరెడ్డి మాట్లాడుతూ గత పరీక్షల్లో ఉత్తీర్ణులైన 60 మందికి సర్టిఫికెట్లు అందజేశామన్నారు. అలాగే ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా పదో తరగతి పరీక్ష ప్రైవేట్‌గా రాసుకోవడానికి అర్హత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కో-ఆర్డినేటర్లు, మండల కో-ఆర్డినేటర్ జితేంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

గూడూరులో..

గూడూరు మండలంలో సార్వత్రిక పరీక్షలు సజావుగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో మండల కో-ఆర్డినేటర్ యల్లప్ప పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. పెంచికలపాడు, కే.నాగులాపురం పరీక్ష కేంద్రాలను వయోజన విద్య ఉపసంచాలకులు వైఎన్ జయప్రద, పర్యవేక్షకులు ప్రతాప్, మండల కో-ఆర్డినేటర్ యల్లప్ప పరిశీలించారు.

ఎన్ఐఓఎస్ పరీక్ష ప్రశాంతం

కోడుమూరు(రూరల్): మండలంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. గతంలో నిర్వహించిన పరీక్షల్లో సీ, డీ గ్రేడులు వచ్చిన వారికి పరీక్ష నిర్వహించామని మండల కో-ఆర్డినేటర్ జయరాముడు తెలిపారు. కాగా.. ప్యాలకుర్తి, కోడుమూరు, వెంకటగిరి గ్రామాల్లో పరీక్ష కేంద్రాలను వయోజన విద్య ఉప సంచాలకులు జయప్రద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


పెంచికలపాడులో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జయప్రద

'నేడు జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్'

గూడూరు: ఈ నెల 21వ తేదీన ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి మధు తెలిపారు. ఆదివారం గూడూరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ కట్టమంచి పాఠశాలలో ప్రీతి అనే పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న ప్రీతి కుటుంబాన్ని ఆదుకోవాలని కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించి విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలలకు అడ్డుకట్ట వేయాలి: ఏఐఎస్ఎఫ్

సీ.బెళగల్: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు అడ్డుకట్ట వేయాలని కోడుమూరు ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, రాజు డిమాండ్ చేశారు. కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు బాధ్యులను, యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల గుర్తింపును రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రమణ, వెంకటేశ్, క్రిష్ణ తదితరులు ఉన్నారు.

'రూ. 25లక్షల నిధులెక్కడ?'

కోసిగి: గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి మంజూరైనా రూ. 25 లక్షల నిధులు ఏమయ్యాయని సీఐటీయూ నాయకుడు మల్లికార్జున ప్రశ్నించారు. ఆదివారం కోసిగిలో విలేఖరులతో మాట్లాడుతూ గ్రంథాలయం నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం గత సంవత్సరం రూ. 25 లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. అయితే పాత గ్రంథాలయ భవనాన్ని కూల్చి దీని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలని జిల్లా అధికారులు ఆదేశించినా కోసిగి అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పంచాయతీ అధికారులకు నిర్మాణపనుల బాధ్యతలు అప్పగించినా ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని లేకుంటే అందోళన చేస్తామని హెచ్చరించారు.

గూడు.. గోడు..



జిల్లాలో 2009 వరదలు చేసిన గాయం అంతా ఇంతా కాదు.. ఊర్లకు ఊర్లే కొట్టుకుపోయాయి. కోసిగి మండలంలో వరద బాధితుల కోసం అప్పటి ప్రభుత్వం గృహాలు మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ల అవినీతి, అధికారుల నిర్లక్ష్యంతో మొండి గోడలకే పరిమితమయ్యాయి.

- **పూర్తికాని వరద బాధితుల గృహాలు**
- **నిధులు ఎక్కడికి పోయాయని లబ్ధిదారుల ఆవేదన..**

కోసిగి రూరల్: మండలంలోని గ్రామాలు 2009 వరద ముంపుకు గురై గృహాలు పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయాయి. తిండి గింజలు, బట్టలు, డబ్బులు వరదలో కొట్టుకుపోవటంతో ప్రజలు. కట్టుబట్టలతో మిగిలారు. అప్పటి ప్రభుత్వం వరద సాయం కింద పునరవాస గృహాలు నిర్మించేందుకు పూనుకుంది. సాతనూరుకు 580, అగసనూరుకు 380, కడదొడ్డికి 130 వరద గృహాలను మంజూరు చేసింది. గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం 21.21 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. అయితే హడావుడిగా ప్రాంభించి, పునాలు తీసి అనంతరం వదిలేశారు. ఎనిమిదేళ్లయినా ఇప్పటికీ నిర్మాణం పూర్తికాక పేదల గృహాలు మొండిగోడలకే పరిమితమయ్యాయి. ఈ గృహాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి, కొన్ని కూలేందుకు కూడా సిద్ధంగా ఉన్నాయి. జన సంచారం లేకపోవటంతో అసాంఘిక కార్య కలాపాలకు అడ్డాగా మారాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.కోట్లు నేలపాలు..

ప్రభుత్వం రూ. వేల కోట్ల ఖర్చుతో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కాంట్రాక్టర్లు నాసిరకంగా నిర్మించి ప్రజాధానం లూటీ చేశారని ఆరోణలున్నాయి. దీంతో లబ్ధిదారులెవరూ ఇటువైపు కూడా రావటం లేదు. వరదలు వచ్చి నేటికి 8 సంవత్సరాలు కావస్తున్న బాధితుల గృహాలు ఇప్పటికీ పూర్తి కాలేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో అర్ధమవుతుంది. ఇన్ని వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గృహాలను పూర్తి చేసి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఇళ్లను ఆసంపూర్తిగా వదిలేశారు



వరదలు వచ్చి 8 సంవత్సరాలైనా ఒక్క ఇళ్లు కూడా పూర్తి చేయలేదు. ఊరికి దూరంగా ఉండటం వల్ల అక్కడికి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. **- మల్లేష్, ఎంపీటీసీ అగసనూరు.**

ఇళ్లు కూలిపోయింది



సాతనూరు గ్రామానికి 580 గృహాలు మంజూరు చేశారు. అవి ఆసంపూర్తిగానే ఉన్నాయి. కేడీఎస్ఎస్ సంస్థ డబ్బులను దండుకోని జేబులు నింపుకున్నారు. **- వెంకటేష్, సాతనూరు**

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం, నిందితునితో పోలీసులు

కౌతాళం: మండల కేంద్రంలో సోదాలు నిర్వహించి కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుబ్రమణ్యరెడ్డి విలేఖర్లకు తెలిపారు. బస్టాండ్ వద్ద తనిఖీలు చేస్తుండగా ఈడిగ ఈరన్న అనే వ్యక్తి 94 కర్ణాటక మద్యం ప్యాకెట్లతో పట్టుబడ్డాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. కర్ణాటక మద్యాన్ని అమ్మినా, బెల్టుషాపులు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించ్నారు.

మంత్రాలయానికి పోటెత్తిన భక్తులు



పరిమళ ప్రసాదం కౌంటర్ వద్ద వేచి ఉన్న భక్తులు

మంత్రాలయం: మంత్రాలయానికి భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో వచ్చారు. రాఘవేంద్ర స్వామి మూల బృందావన దర్శనార్థం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంతం భక్తులతో కిక్కిరిసింది. మంచాలమ్మ, రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం గంటల తరబడి క్యూలో నిలబడి దర్శించుకున్నారు. ఆలయ ప్రాకారంలో పరిమళ ప్రసాదం కౌంటర్‌ను మూసివేసి బయటి కౌంటర్‌ను తెరిచి భక్తులకు అందజేశారు.

'కుమార్‌గౌడు మృతి టీడీపీకి తీరని లోటు'

కౌతాళం: తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ ఆకాల మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య , ఉరుకుంద ఈరన్న పాలక మండలి ఛైర్మన్ చెన్నబసప్ప సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం గోతులదొడ్డిలో ఏర్పాటు చేసిన సంతాప సభలో కుమార్‌గౌడ్‌కు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడ్ని కోల్పోయిందన్నారు. ప్రాజెక్టు ఛైర్మన్‌గా తుంగభద్ర దిగువ కాలువ పరిధిలోని రైతులకు సాగునీటిని అందించడంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కుమార్‌గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీసీ-2 అధ్యక్షుడు నాగరాజు, సాగునీటి సంఘం అధ్యక్షులు టిప్పు సుల్తాన్, రామ్మూర్తిగౌడు, త్రిమూర్తులు, గుండప్ప, కౌతాళం సింగిల్ విండో అధ్యక్షుడు అడివప్ప గౌడు, ఉపాధ్యక్షుడు వెంకటపతిరాజు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి సురేష్‌నాయుడు పాల్గొన్నారు.

'నేడు ప్రైవేట్ విద్యాసంస్థల బంద్'

కౌతాళం: కర్నూలులో రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరెడ్డిపై దాడికి నిరసనగా ఈనెల 21న జిల్లా కమిటీ పిలుపు మేరకు కౌతాళం మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌ను చేపట్టినట్లు ఆదోని డివిజన్ అసోసియేషన్ నాయకులు దూద్‌బాష తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘాల నాయకులు శ్రీనివాసరెడ్డిపై దాడి చేయడం విచారకరమన్నారు. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలే గానీ భౌతికంగా దాడులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బంద్ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఉరుకుందకు తరలివస్తున్న భక్తులు



ఆలయంలో భక్తుల సందడి

కౌతాళం: ఉరుకుంద ఈరన్న ఆలయంలో శ్రావణమాసం ఐదవ సోమవారం కావటంతో ఆదివారం నుంచే భక్తుల రద్దీ నెలకొనింది. ఆంధ్ర,కర్ణాటక, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొనింది. ఐదో సోమవారాన్ని భక్తులు ప్రత్యేకంగా భావిస్తుండటంతో రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. నిరంతర దైవ దర్శనానికి ఏర్పాట్లు చేశామని పాలక మండలి ఛైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అనంతపురం జిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు దర్శించుకోనున్నారు.

అభ్యాసకులకు ఎన్ఐవోఎస్ పరీక్ష



పరీక్ష రాస్తున్న అభ్యాసకులు

పెద్దకడుబూరు: మండలంలోని సాక్షరభారత్ కేంద్రంలో అభ్యాసకులకు 7వ విడత ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ మండలంలో మొత్తం 330 మంది అభ్యాసకులకు గాను 300ల మంది పరీక్షకు హాజరైయ్యారన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యాసకులకు ధృవీకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. పత్రాలతో అభ్యాసకులు పై చదువులు చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్రామ కోఆర్డినేటర్లు ధర్మన్న, రామాంజనేయులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

మంత్రాలయం రూరల్: రచ్చుమర్రి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు సమీపంలోని వంక దగ్గర పేకాటాడుతుండగా పోలీసులు దాడి చేసి అదుపులోనికి తీసుకున్నట్లు మాధవరం ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేసి, రూ. 15,250నగదును స్వాధీనం చేసుకోని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

తుంగా తీరాన.. భక్తి భావం..



ప్రపంచ రికార్డు పత్రాలను అందజేస్తున్న పీఠాధిపతి



సంగీతాన్ని అలపిస్తున్న భజన మండలి సభ్యులు

- **తొమ్మిది ప్రపంచ రికార్డులను సొంతం చేసుకున్న దాస సాహిత్య ప్రాజెక్టు**

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి మఠానికి చెందిన గురు సార్వభౌమ దాస సాహిత్య ప్రాజెక్టు ఆద్వర్యంలో 2500మంది భజన మండలిచే 108 హనుమాన్ సంకీర్తనలను ఏకధాటిగా ఆరు గంటల పాటు ఆలపించారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దాస సాహిత్య ప్రాజెక్టు డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ అప్పన్న ఆచారి, నారాయణ ఆచార్‌లు హనుమాన్ సంగీతాలతో ప్రారంభించారు. భజన మండలి వారు మధ్యాహ్నం 12.30ల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 108 హనుమాన్ సంకీర్తనతో భక్తి శ్రద్ధలతో ఆలపించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డు వ్యవస్థాపకుడు వెంకటాచారి, రికార్డు పరిశీలకులు సాయి శ్రీ, గిన్నిస్ రికార్డు ప్రొసెసర్స్ బాలమురళీ కిశోర్, న్యాయ నిర్ణేతలు టీవీ సుబ్బారావు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు జిల్లా కో ఆర్డినేటర్లు బారికి చంద్రశేఖర్, బ్రహ్మనంద ఆచార్య, ఇండియన్ టాలెంట్స్ సంగీత శెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగింది. పీఠాధిపతి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య అనుసం ధానంతో మంత్రాలయానికి ౨ వచ్చిన ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేశామన్నారు. తొమ్మిది ప్రపంచ రికార్డులైన తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, ఇండియన్ టాలెంట్ ఆర్గనైజేషన్ రికార్డు, వండర్ బుక్ ఆఫ్ రికార్డు, వరల్డ్ రికార్డు ఇండియా, మిరాకిల్ వరల్డ్ రికార్డు, గోల్డెన్ షాపు రికార్డు, జీనీయస్ బుక్ ఆఫ్ రికార్డు, హైరేంజ్ బుక్ ఆఫ్ రికార్డు, నార్వలెస్ రికార్డులను దక్కించుకోవడం సంతోషకరమన్నారు.

నేడు విద్యాసంస్థలు బంద్: ఏఐఎస్‌ఎఫ్

నందికొట్కూరు రూరల్: కర్నూలు నగరం కట్టమంచి పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ప్రీతిబాయి మృతికి నిరసనగా సోమవారం విద్యాసంస్థలను బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న ప్రీతిబాయిని పాఠశాల యజమాన్యం చంపి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బాలిక మృతిపై న్యాయ విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్‌కు అందరూ సహకరించాలని కోరారు.

మంజూరుకాని నిధులు..

పూర్తికాని తరగతి గదులు

బేస్‌మెంట్ లెవెల్‌లోనే నిలిచిన పనులు - ఇబ్బందుల్లో కళాశాల విద్యార్థులు



అర్థాంతరంగా నిలిచిపోయి భవన నిర్మాణాలు

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొదట కళాశాలలోని 5 తరగతి గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో పూర్వవిద్యార్థుల సంఘం నాయకుల కృషి మేరకు కేంద్ర ప్రభుత్వం రూ.56 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో నాలుగు కొత్త భవనాలు, మరుగుదొడ్లను నిర్మించారు. అయితే కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ కోర్సులతో పాటు కొత్తగా వృత్తి విద్యా కోర్సులను ప్రవేశ పెట్టడంతో గదుల కొరత పీడిస్తోంది. దీంతో కొత్తగా నాలుగు గదులు, నాలుగు షెడ్లను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో రూ.26 లక్షలు మంజూరు చేసింది. సిమెంట్, స్టీల్ ధరలు, నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో కాంట్రాక్టర్ పనులు చేసేందుకు ముందుకు రాలేదు. ఈ నిధులతో మూడేళ్ల క్రితం భవన నిర్మాణం పనులను సాంఘిక సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సాంఘిక సంక్షేమ శాఖకు మంజూరు కాలేదు. దీంతో గదుల నిర్మాణం బేస్‌మెంట్ లెవెల్‌లోనే నిలిచిపోయింది. గదుల కొరతతో విద్యార్థులు వరండాలలోనే చదువుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం చర్యలు తీసుకుని నిధులను మంజూరు చేసి గదులు పూర్తి చేయాలని అధికారులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

నిధుల మంజూరుకు ప్రయత్నిస్తున్నాం

- సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రిన్సిపాల్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గదుల నిర్మాణాల నిధుల మంజూరుకు ప్రయత్నిస్తున్నాం. ఇంటర్ బోర్డు కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకుని వెళ్లాం. నిధుల వ్యయం పెరిగిపోతుందని, పనులను పూర్తి చేసేందుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని, ఇప్పటి వరకు 5సార్లు లేఖలను ఉన్నత విద్యాశాఖకు పంపాం.

'రేపటి నుంచి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు'



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో మంగళ, బుధవారాల్లో విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు ఆది తెలిపారు. స్థానిక వైష్ణవి కళాశాలలో ఆదివారం వైజ్ఞానిక పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం దయనీయంగా మారిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వసతిగృహాలు, పాఠశాలలను మూసి వేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులను అరికట్టాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కట్టమంచి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని ప్రీతిబాయి మృతికి కారణమైన పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని మృతి సీబీఐ చేత విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిప్రకాష్, సునీల్, అశోక్ పాల్గొన్నారు.

వయోజనులకు అర్హత పరీక్షలు



పరీక్షను పరిశీలిస్తున్న జిల్లా అధికారి ఆంజనేయులు

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని గ్రామాల్లో సాక్షర భారత్ కేంద్రాల్లో ఆదివారం వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను జిల్లా అధికారి ఆంజనేయులు పరిశీలించారు. బ్రహ్మణకొట్కూరు, అల్లూరు, వడ్డెమాను కేంద్రాల్లో నిర్వహిస్తున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. పరీక్షలకు మొత్తం 250మంది హాజరు కావాల్సి ఉండగా 206 మంది హాజరైనట్లు మండల కో- ఆర్డినేటర్ శంకరయ్య తెలిపారు.

పగిడ్యాల: సాక్షర భారత్ వయోజన కేంద్రాల్లో విద్యను అభ్యసించిన మహిళలకు ఆదివారం ఎన్‌ఐఓఎస్ పరీక్షలను నిర్వహించినట్లు సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ గోపి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద పరీక్షలను నిర్వహించారు. మండల వ్యాప్తం గా 140మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 120మంది మహిళలు హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షల్లో పాసైన మహిళలకు త్వరలోనే ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు.

జోరుగా నాటు సారా విక్రయాలు

మందుబాబులతో మహిళల ఇబ్బందులు - పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



బస్టాండ్‌లో తాగి పడేసిన సారా ప్యాకెట్లు

జూపాడుబంగ్లా: మండలంలోని పల్లెల్లో జోరుగా నాటు సారా విక్రయాలు జరుగుతున్నాయి. సాయంత్రం వేళల్లో గ్రామాల మధ్యలోనే సారాను విక్రయిస్తున్నారు. మందుబాబులు సారా తాగి బస్టాండ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, వాటర్ ట్యాంకుల వద్ద ఖాళీ ప్యాకెట్లను వేస్తున్నారు. మండలంలోని పారుమంచాల గ్రామం మధ్యలో ఉన్న బస్టాండ్‌లో సారా ప్యాకెట్లు విక్రయించి తాగడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. వాటర్ ట్యాంకు, గ్రామపంచాయతీ వద్ద రోజు సారా తాగుతూ మందుబాబులు అల్లర్లు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అలాగే తూడిచెర్ల, పి.లింగాపురం, తరిగోపుల గ్రామాల్లో సారా విక్రయాలు జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సారాకు అలవాటు పడి అనారోగ్యాలకు గురై కుటుంబాలు చిన్నా భిన్నమవుతున్నాయని వాపోతున్నారు. అలాగే గ్రామాల్లో బెల్టు దుకాణాలు నియంత్రించాలని ప్రభుత్వం ఆదేశించినా నిర్వాహకులు గుట్టుగా ఇతర ప్రాంతాల నుంచి మద్యం సీసాలు తెచ్చి అమ్మకాలు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సారా, బెల్టు విక్రయాలను నియంత్రించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సారా విక్రయాలను నియంత్రించాలి



పారుమంచాలలో సాయంత్రం విచ్చలవిడిగా సారా విక్రయాలు జరుగుతున్నాయి. గ్రామం మధ్యలో, బస్టాండ్‌లోనే సారా ప్యాకెట్లను అమ్ముతున్నారు. గ్రామ పంచాయతీ, వాటర్ ట్యాంకు, బస్టాండ్ ఆవరణలో మందుబాబులు సారా ప్యాకెట్లు తాగి వేస్తున్నారు. మహిళలు బస్టాండ్‌కు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సారా విక్రయాలను నియంత్రిం చాలి.

- కర్ణ, పారుమంచాల

'ఆటో కార్మికులపై ఆర్టీఏ, పోలీసు దాడులు అరికట్టాలి'

నందికొట్కూరు రూరల్: ఆటో కార్మికులపై ఆర్టీఏ, పోలీసుదాడులను అరికట్టాలని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. ఆటోలు నిలిపేందుకు స్టాండ్‌ను, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయకుండా ఆర్టీఏ అధికారులు జరిమానాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాల న్నారు. పట్టణాల్లో రోజు వారి గేటును రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు భాస్కరరెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

సినిమా గైడ్

నందికొట్కూరు

శాంతి	: ఆనందోబ్రహ్మ
శివశంకర్	: నేనే రాజు.. నేనే మంత్రి
అప్సర	: ఫిదా
శ్రీరామ	: జయ జానకి నాయకా
శ్రీకృష్ణ	: లై

పది బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు



ఎన్‌సీసీ విద్యార్థులతో ఎన్‌సీసీ అధికారి

జూపాడుబంగ్లా: అనంతపురం జిల్లా కూడేరు మండలం బ్రాహ్మణపల్లిలో ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన ఎన్‌సీసీ సీఏటీసీ(కంబైన్ యాన్‌వల్ ట్రైనింగ్ క్యాంప్) క్రీడా పోటీల్లో జూపాడుబంగ్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పది బంగారు పతకాలను సాధించారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని 40పాఠశాలల నుంచి 600మంది ఎన్‌సీసీ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లిలో 28వ ఆంధ్ర బెటాలియన్ జూనియర్ డివిజన్‌లో 100మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, రైఫిల్ షూటింగ్, కబడ్డీ పోటీల్లో ఎన్‌సీసీ విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు ఎన్‌సీసీ అధికారి విజయ భాస్కరరెడ్డి తెలిపారు. 100మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లో మొదటి స్థానంలో నిలిచి రవినాయక్ రెండు బంగారు పతకాలు సాధించాడు. రైఫిల్ షూటింగ్‌లో ఆర్. జయేంద్ర మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. కబడ్డీ పోటీల్లో జూపాడుబంగ్లా జట్టు మొదటి స్థానంలో నిలిచి రవినాయక్, సూర్యచంద్ర, శేఖర్, రవి, రాజు, రవితేజ, సురేష్‌నాయక్ బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ హేమచంద్ర, ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు.

ఆంధ్రజ్యోతి నంద్యాల
11
కర్నూలు • సోమవారం 21 ఆగస్టు 2017
నంద్యాల । పాణ్యం । మహానంది । బండిఆత్మకూరు । గడివేముల । గోస్పాడు

'ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి భారీ మెజార్టీ'

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ తరపున పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్‌బీసీ నరసింహులు అన్నారు. ఆదివారం మండలంలో గోస్పాడు, యాళ్లూరు, జిల్లెల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి పనులే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును ఎందుకు కాల్చాలో జగన్ సమాధానం చెప్పాలని అన్నారు.

చెక్‌పోస్టు వద్ద రూ.3 లక్షల పట్టివేత


నగదును అధికారికి అప్పగిస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల మండలం అయ్యలూరులోని చెక్‌పోస్టు వద్ద పోలీసు అధికారుల తనిఖీలో ఆదివారం రూ.3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు నుంచి నంద్యాలకు వస్తున్న అప్పారావు కుమారుడు బండి సుబ్బారావు వద్ద రూ.3 లక్షలు నగదును పోలీసులు తనిఖీలో పట్టుకున్నారు. నగదుకు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేక పోవటంతో స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించారు. నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రాజారాముశర్మ, క్రిష్ణమూర్తిలకు అప్పగించినట్లు తాలూకా ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

'ఓటును నోటుకు అమ్ముకోవద్దు'



ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛ నాయకులు

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు ఓటును నోటుకు అమ్ముకోవద్దని 123 స్వచ్ఛ పొలిటిక్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు బడేజాని, నాగూర్‌మీరా సూచించారు. ఆదివారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని వివిధ కూడళ్లలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని, ఓటరు చేతిలో ఓటు పాశుపతాస్త్రమని తెలిపారు. ఓటును నోటుకు, మద్యానికి అమ్ముకుంటే ఎన్నికయిన నాయకులు భవిష్యత్తులో ప్రజలను విస్మరిస్తారన్నారు. మంచి అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉందని అన్నారు. విజ్ఞతతో ఓటు వేస్తే అది మంచి ఫలితాలను ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుసేన్, జానీబాషా, విక్రమ్, కౌసిక్, వీరభద్రుడు, సైదావలి, మోగిలికృష్ణ, మురళి, రమణ పాల్గొన్నారు.

గడివేముల జడ్పీటీసీ గుండె పోటుతో మృతి


మృతిచెందిన జడ్పీటీసీ బాలరాజు

గడివేముల: గడివేముల జడ్పీటీసీ బాలరాజు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. బాలరాజు ఉదయం పొలం పనులకు వెళ్లాడు. ఛాతిలో నొప్పి రావడంతో స్థానికంగా చికిత్స తీసుకున్నారు. సాయంత్రం ఛాతిలో నొప్పి తీవ్రంగా ఉండటంతో నంద్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఇతడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలో బాలరాజు భార్య మరియమ్మ దుర్వేశి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. దుర్వేశి గ్రామ సర్పంచ్ అంగజాల భారతి, తెలుగుదేశం నాయకులు శ్రీనివాసయాదవ్, కృష్ణయాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

కిటకిటలాడుతున్న హోటళ్లు

ఆకలితో అలమటిస్తున్న దూర ప్రాంత వాసులు


హోటల్ కోసం వెతుకుతున్న కర్నాటక యాత్రికులు

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికతో పట్టణంలోని హోటళ్లు కిటకిటలాడుతున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు, ప్రయాణికులకు ఆహారం దొరకక ఆకలితో అలమటించాల్సి వస్తోంది. 20 రోజులుగా హోటళ్లతో పాటు లాడ్జిలు, బాడుగ రూములు పార్టీల నాయకులు, అభిమానులతో కిక్కిరిశాయి. మహానంది, యాగంటి, అహోబిలం, భోగేశ్వరం తదితర ప్రాంతాలను సందర్శించి నంద్యాలకు వస్తున్న భక్తులు, యాత్రికులకు ఆహారం కొరత ఏర్పడి ఇబ్బందులకు గురతున్నారు. రెండు గంటల పాటు తిరిగినా ఏ హోటల్‌లోనూ భోజనం దొరకలేదని కర్నాటకకు చెందిన కొందరు యాత్రికులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సమేతంగా మహానందికి వెళ్లి నంద్యాలకు వచ్చామని, అన్నం దొరకక పండ్లు తినాల్సి వస్తోందని పేర్కొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సూర్య


నంద్యాలలో విలేఖరులతో మాట్లాడుతున్న చైర్మన్ ఆనంద సూర్య

బండిఆత్మకూరు: రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం మొదలైంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే అని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్య అన్నారు. ఆదివారం నంద్యాలలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా అర్చకుల సంక్షేమం కోసం బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రూ.500 కోట్ల నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుదని పేర్కొన్నారు. పదవులు అనుభవించి, ఏనాడూ అర్చకుల సంక్షేమాన్ని పట్టించుకోని, పదవి కోల్పోయిన ఐవైఆర్ కృష్ణారావు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇది తగదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ పార్టీ కానీ, ఏ నాయకుడు కానీ బ్రాహ్మణుల గురించి పట్టించుకున్న పాపానపోలేదన్నారు. వైసీపీకి అనుచరుడిగా ఐవైఆర్ మారి అభివృద్ధి చేస్తున్న వారిపై చెడు ప్రచారాలు మానుకోవాలని, రెండు రోజుల క్రితం సీఎం అర్చకుల వేతనాలు తగ్గించే ప్రసక్తే లేదని, వారి అభివృద్ధికి మరింత పాటుపడతానని వెల్లడించారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో బ్రాహ్మణులంతా ఏకతాటిపై నడిచి బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడిన టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు చిట్టిబొట్ల భరద్వాజశర్మ, కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామారావు, డాక్టర్ హనుమంతరావు, అర్చక సంఘం నాయకులు రవిశర్మ, సూర్యనారాయణ, రఘునాథ్, పార్వతమ్మ, కుసుమకుమారి పాల్గొన్నారు.

'టీడీపీతోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి'


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గోస్పాడు: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని మండల టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ శిరస్స అన్నారు. ఆదివారం ఒంటివెలగల, ఎస్ కూలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పింఛన్లు 5 రెట్లు పెంచి పేదలకు అండగా నిలిచారన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పేర్కొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న మహిళలు

టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పండి: మందకృష్ణ


ఎన్నికల ప్రచారంలో మందకృష్ణ మాదిగ

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో ఎమ్మార్పీఎస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి భూపనపాటి నరసింహులు మాదిగకు మద్దతుగా మందకృష్ణమాదిగ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం గోస్పాడు మండలంలోని గోస్పాడు, యాళ్లూరు, కృష్ణాపురం, జిల్లెల, పసురుపాడు, కానాలపల్లెలో, నంద్యాల మండలంలోని చాపిరేవుల, బాపూజీనగర్, పుసులూరు, మిట్నాల, కానాల, పొన్నాపురం, నూనెపల్లెలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని చెప్పిన సీఎం చంద్రబాబు ఎన్నికల అనంతరం మాదిగలను నయవంచనకు గురి చేశారని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మయ్య, నాగయ్య, సుభాష్, ఈశ్వరయ్య, విజయ్, దానియేల్, రాజు, చిన్నా పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం 10.30 గంటలకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పీసీసీ ఉపాధ్యక్షుడు, నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ ర్యాలీ పట్టణంలోని సంజీవ నగర్ సర్కిల్ నుంచి శ్రీనివాసనగర్ సెంటర్ వరకు జరుగుతుందన్నారు. పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, జేడీ శీలం, మాజీ రాష్ట్ర మంత్రి డాక్టర్ శైలజానాథ్, జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు.

జిల్లెల్ల గ్రామంలో పోలీసు కవాతు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టు దిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్టు ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి తెలిపారు. ఆదివారం జిల్లెల్ల గ్రామంలో పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఎవరి ప్రచారం వారు చేసుకోవాలని, కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ యుగంధర్‌బాబు, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

సీఎంకు వీడ్కోలు పలికిన మంత్రులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి నంద్యాలకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు రోడ్‌షో ఆదివారం ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం 3.35 గంటలకు నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. మంత్రులు కాల్వ శ్రీనివాసులు, ఆదినారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, ఆర్టీసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా నాగిరెడ్డి కుమార్తె భూమా నాగమౌనిక హెలిప్యాడ్ వద్ద సీఎం చంద్రబాబుకు వీడ్కోలు పలికారు.

'321 మంది హాజరు'

దేవనకొండ: మండలంలోని సాక్షరభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సార్వత్రిక ప్రవేశ పరీక్ష 400 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 321 మంది హాజరైనట్లు సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కరివేముల గ్రామంలోని పరీక్షాకేంద్రాన్ని సాక్షరభారత్ పీవో రమణయ్య హాజరై పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షల్లో పాస్ అయితే డైరెక్ట్‌గా 10వ తరగతి పరీక్ష రాయవచ్చని తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సును కూడా తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

టమోటా సాగు వైపు రైతన్న

- సబ్‌డివిజన్‌లో ఇప్పటికే ఎండిపోయిన ప్రధాన వాణిజ్య పంటలు
- చిన్నపాటి వర్షంతో టమోటా సాగుకు సిద్ధమవుతున్న రైతులు

వర్షాభావంతో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న రైతన్నకు చిరు జల్లులు కాస్త ఊరటనిస్తున్నాయి. ప్రస్తుతం రైతులు టమోటా సాగుపై దృష్టి సారించారు. అప్పుడే సాగు కూడా మొదలుపెట్టారు. ఈ టమోట సాగు అయినా తమను గట్టెక్కిస్తుందన్న ఆశతో ఉన్నారు.



టమోటా నారు నాటుతున్న కూలీలు

పత్తికొండ: వర్షంపై 90శాతం పంటలు ఆధారపడి ఉన్న పత్తికొండ వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికే వర్షాభావంతో ప్రధాన వాణిజ్య పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారు. ముందస్తు వర్షాల తరువాత వరుణుడు కరుణించకపోవడంతో ప్రధాన వాణిజ్య పంటల సాగుకు సమయం దాటిపోయింది. దీంతో కనీసం పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో దిగాలు పడుతున్న రైతన్నకు మంగళవారం కురిసిన చిన్నపాటి వర్షం ఆశను మొలకెత్తించింది. ప్రధాన వాణిజ్య పంటలకు సాగు సమయం ముగియడంతో, టమోటా పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ పంటైనా తమను ఆదుకుంటుందన్న ఆశతో ఉన్నారు.

రూ.20వేలు నష్టపోయా



పత్తి సాగు చేసి జూన్ నెలలో సుమారు రూ.20వేలు ఖర్చు చేసి పత్తి పంటను సాగు చేశా. అయితే వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంట ఎండిపోయి పెట్టుబడులన్నీ మట్టిపాలయ్యాయి. మరో పంట వేద్దామన్నా వర్షం జాడ లేకపోయింది. చిన్న పాటి వర్షం కురవడంతో టమోటా సాగుకు సిద్ధమయ్యాం.

- రంగమ్మ

టమోటానే ఆదుకోవాలి



ఉన్న పొలంలో కంది, సజ్జ పంటను జూన్‌లో సాగు చేశాను. అయితే వర్షం లేక అవి ఎండిపోయాయి. ఇప్పుడు ఓ మోస్తారు వర్షం రావడంతో టమోటా సాగుకు సిద్ధమయ్యాం. ఈ పంట దిగుబడి వస్తే పోయిన పెట్టుబడులైన దక్కుతాయన్న ఆశతో ఉన్నా.

- తెలుగు నారాయణ

కపట ప్రేమ చూపుతున్న ముఖ్యమంత్రి

- ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు



మాట్లాడుతున్న గోవిందు

పత్తికొండటౌన్: గిరిజనుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కపట ప్రేమ చూపుతున్నారే తప్ప గిరిజనుల అభివృద్ధికి పాటుపడడం లేదని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు ఆరోపించారు. ఆదివారం పత్తికొండకు వచ్చిన ఆయన స్థానిక సీఆర్ భవన్‌లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. గిరిజనుల సంక్షేమం కోసం వస్తున్న నిధులను కూడా పక్కదారి మళ్లించడం బాధాకరమన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖ గాని, కమిషనర్, నామినెటెడ్ పోస్టుల్లో గిరిజనులకు అవకాశం కల్పించకుండా ఎస్సీలకు పదవులు కేటాయించి ముఖ్యమంత్రి గిరిజనులను రాజకీయంగా అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆరోపించారు. దళిత, గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. జిల్లా కేంద్రంలోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని ప్రీతీబాయ్ ఆత్మహత్యకు పాఠశాల యజమాన్యమే కారణమని ఆరోపించారు. సమగ్ర విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూలులో జిల్లాలో గిరిజన భవన నిర్మించాలని డిమాండ్ చేశారు. గిరిజన సమస్యలపై ఈనెల 28న కర్నూలు కలెక్టరేట్ ఎదుట జరిగే మహాధర్నాకు గిరిజనులు అధిక సంఖ్యలో కదలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారాముడు, స్థానిక గిరిజన సంఘం నాయకులు రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి కారన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిమ్మయ్య, కడవల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం సుబ్బరాయుడి స్వామికి బోనాలు



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

మద్దికెర: మండల కేంద్రంలోని కవిరెడ్డి వీధిలోని సుబ్బరాయుడిస్వామికి వర్షం కోసం బోనాలు సమర్పించారు. ఆదివారం సుబ్బరాయుడు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ కాలనీవాసులు రామాంజనేయులు, గోపాల్, రామాంజులు, శ్రీనివాసులు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

'దాడి మంచిది కాదు'

మద్దికెర: కర్నూలు పట్టణంలో రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడి చేయడం మంచి పద్ధతి కాదని ప్రైవేట్ పాఠశాలల మండల అధ్యక్షులు పి.రమేష్, ముస్తాబేలు అన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం పాఠశాలల బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఆదివారం మద్దికెరలో విలేఖర్లతో మాట్లాడుతూ కర్నూలు పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని చూడడానికి వెళ్లిన వారిపై దాడి చేయడం మంచిది కాదని అన్నారు. సమావేశంలో పాఠశాలల నిర్వాహకులు వెంకటమాదవ, వీరేష్, రవికుమార్ ఉన్నారు.

అన్ని పాఠశాలలు బంద్: ఎస్ఎఫ్ఐ

సోమవారం మండలంలోని అన్ని పాఠశాలలను బంద్ చేయనున్నట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున, రంగస్వామి, సుదర్శన్‌లు అన్నారు. ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి'

దేవనకొండ: వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ గంగయ్య యాదవ్ తెలిపారు. అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైకును రాత్రి 10 గంటలు దాటిన తరువాత వాడ కూడదని ఆయన ఆదేశించారు. ప్రశాంతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

తుగ్గలిలో..

వినాయక విగ్రహాల ఏర్పాటు చేసే వారు దరూ అనుమతి తీసుకోవాలని తుగ్గలి ఎస్ఐ కేశవ్‌యాదవ్ తెలిపారు. అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు మీసేవలో రుసుము చెల్లించి అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎలాంటి ఘర్షణలకు పాల్పడినా చర్యలు తప్పవని ఎస్ఐ కేశవ్‌యాదవ్ హెచ్చరించారు. మతాలకతీతంగా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ఘనంగా సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు



సాంబశివారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పత్తికొండటౌన్: పట్టణంలో ఆదివారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి 69వ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో సాంబశివారెడ్డి కేక్‌ను కట్ చేశారు. ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రవి, టీడీపీ నాయకులు నరసింహాచౌదరి, అంజినయ్య గౌడ్, మాజీ ఎంపీపీ లక్ష్మి, టీడీపీ మండల, పట్టణ కన్వీనర్లు చెన్నంనాయుడు, నరసింహులు, తారానాథ్‌రెడ్డి, సోమ్లానాయక్, సర్పంచ్‌లు తిప్పన్న, ఈశ్వరప్ప, హోసూరు శీను, రంగప్ప, చంద్ర, దూదేకొండ శ్రీను, నాగేష్, కృష్ణమూర్తి, ఈరన్న, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు సింగం శ్రీనివాసులు, మీరాహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

మద్దికెర: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో మాజీ ఎంపీపీ నీలకంఠరాయుడు, టీడీపీ నాయకుడు కిష్టన్న ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ శ్రావణమాసం ముగింపు సందర్భంగా కసాపురం నెట్టికంఠయ్య ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. అన్నదానాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిమ్మయ్యశెట్టి, కాశీవిశ్వనాథ్, ప్రసాద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థికి తీవ్రగాయాలు

పత్తికొండటౌన్: సెలవు దినం కావడంతో స్నేహితులతో కలిసి పొలాలకు వెళ్లిన ఓ బాలుడు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ఆదివారం పెద్దహుల్తి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నారాయణ, లక్ష్మి ఏకైక కుమారుడు సంజీవకుమార్ పత్తికొండ వసతిగృహంలో ఉంటూ 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వగ్రామానికి వచ్చాడు. తోటి స్నేహితులతో కలిసి పంటల పొలాలకు వెళ్లాడు. అయితే గ్రామ సమీపంలోని పంట పొలాల్లో కొన్ని ప్రైవేట్ సంస్థలు విద్యుత్ గాలిమరల ప్యానల్స్ ఏర్పాటు చేశాయి. ప్యానల్ నుంచి విడుదల అయ్యే విద్యుత్‌ను సప్లయ్ తీసుకునే ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడంతో ఆ ప్యానల్ దగ్గరకు వెళ్లిన సంజీవకుమార్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో ఆ విద్యార్థిని చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

'ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయం'

తుగ్గలి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయమని జడ్పీటీసీ వరలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధే టీడీపీని గెలిపిస్తుందన్నారు. వైసీపీ అబద్ధాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ వరలక్ష్మి అన్నారు.

'కుమార్‌గౌడ్ మృతి పార్టీకి తీరనిలోటు'

పత్తికొండటౌన్: టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సోదరుడు, ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మనోహర్‌చౌదరి అన్నారు. రాజకీయంగా ఎదుగుతున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో కుమార్‌గౌడ్ మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'

దేవనకొండ: సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.జగదీష్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మూడేళ్ల నుంచి వర్షాలు సక్రమంగా లేకపోవడంతో పంటలు పండక, గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది కూడా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయని తెలిపారు. రైతులకు ఉచితంగా పప్పుశనగ, పొద్దుతిరుగుడు, పెసలు, జొన్న, సజ్జ తదితర వాటిని అందజేయాలని కోరారు. గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని కోరారు. హంద్రీ నీవా కాలువ పనులను తక్షణమే పూర్తి చేసి తద్వారా సాగునీరు, తాగునీటి సమస్యను పరిష్కరించవచ్చన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని, వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రైతుసంఘం నాయకులు శాంతకుమార్, కండప్ప, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

'321 మంది హాజరు'

దేవనకొండ: మండలంలోని సాక్షరభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సార్వత్రిక ప్రవేశ పరీక్ష 400 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 321 మంది హాజరైనట్లు సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కరివేముల గ్రామంలోని పరీక్షాకేంద్రాన్ని సాక్షరభారత్ పీవో రమణయ్య హాజరై పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షల్లో పాస్ అయితే డైరెక్ట్‌గా 10వ తరగతి పరీక్ష రాయవచ్చని తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సును కూడా తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

టమోటా సాగు వైపు రైతన్న

వర్షాభావంతో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న రైతన్నకు చిరు జల్లులు కాస్త ఊరటనిస్తున్నాయి. ప్రస్తుతం రైతులు టమోటా సాగుపై దృష్టి సారించారు. అప్పుడే సాగు కూడా మొదలుపెట్టారు. ఈ టమోట సాగు అయినా తమను గట్టెక్కిస్తుందన్న ఆశతో ఉన్నారు.



టమోటా నారు నాటుతున్న కూలీలు

పత్తికొండ: వర్షంపై 90శాతం పంటలు ఆధారపడి ఉన్న పత్తికొండ వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికే వర్షాభావంతో ప్రధాన వాణిజ్య పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారు. ముందస్తు వర్షాల తరువాత వరుణుడు కరుణించకపోవడంతో ప్రధాన వాణిజ్య పంటల సాగుకు సమయం దాటిపోయింది. దీంతో కనీసం పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో దిగాలు పడుతున్న రైతన్నకు మంగళవారం కురిసిన చిన్నపాటి వర్షం ఆశను మొలకెత్తించింది. ప్రధాన వాణిజ్య పంటలకు సాగు సమయం ముగియడంతో, టమోటా పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ పంటైనా తమను ఆదకుంటుందన్న ఆశతో ఉన్నారు.

- సబ్‌డివిజన్‌లో ఇప్పటికే ఎండిపోయిన ప్రధాన వాణిజ్య పంటలు
- చిన్నపాటి వర్షంతో టమోటా సాగుకు సిద్ధమవుతున్న రైతులు

రూ.20వేలు నష్టపోయా



పత్తి సాగు చేసి జూన్ నెలలో సుమారు రూ.20వేలు ఖర్చు చేసి పత్తి పంటను సాగు చేశాం. అయితే వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంట ఎండిపోయి పెట్టుబడులన్నీ మట్టిపాలయ్యాయి. మరో పంట వేద్దామన్నా వర్షం జాడ లేకపోయింది. చిన్న పాటి వర్షం కురవడంతో టమోటా సాగుకు సిద్ధమయ్యాం.

- రంగమ్మ

టమోటానే ఆదుకోవాలి



ఉన్న పొలంలో కంది, సజ్జ పంటను జూన్‌లో సాగు చేశాను. అయితే వర్షం లేక అవి ఎండిపోయాయి. ఇప్పుడు ఓ మోస్తారు వర్షం రావడంతో టమోటా సాగుకు సిద్ధమయ్యాం. ఈ పంట దిగుబడి వస్తే పోయిన పెట్టుబడులైన దక్కుతాయన్న ఆశతో ఉన్నా.

- తెలుగు నారాయణ

కపట ప్రేమ చూపుతున్న ముఖ్యమంత్రి

- ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు



మాట్లాడుతున్న గోవిందు

పత్తికొండటౌన్: గిరిజనుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కపట ప్రేమ చూపుతున్నారే తప్ప గిరిజనుల అభివృద్ధికి పాటుపడడం లేదని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు ఆరోపించారు. ఆదివారం పత్తికొండకు వచ్చిన ఆయన స్థానిక సీఆర్ భవన్‌లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. గిరిజనుల సంక్షేమం కోసం వస్తున్న నిధులను కూడా పక్కదారి మళ్లించడం బాధాకరమన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖ గాని, కమిషనర్, నామినెటెడ్ పోస్టులలో గిరిజనులకు అవకాశం కల్పించకుండా ఎస్సీలకు పదవులు కేటాయించి ముఖ్యమంత్రి గిరిజనులను రాజకీయంగా అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆరోపించారు. దళిత, గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. జిల్లా కేంద్రంలోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని ప్రీతీబాయ్ ఆత్మహత్యలకు పాఠశాల యజమాన్యమే కారణమని ఆరోపించారు. సమగ్ర విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూలులో జిల్లాలో గిరిజన భవన నిర్మించాలని డిమాండ్ చేశారు. గిరిజన సమస్యలపై ఈనెల 28న కర్నూలు కలెక్టరేట్ ఎదుట జరిగే మహాధర్నాకు గిరిజనులు అధిక సంఖ్యలో కదలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారాముడు, స్థానిక గిరిజన సంఘం నాయకులు రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి కారన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిమ్మయ్య, కడవల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'దాడి మంచిది కాదు'

మద్దికెర: కర్నూలు పట్టణంలో రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిపై దాడి చేయడం మంచి పద్ధతి కాదని ప్రైవేట్ పాఠశాలల మండల అధ్యక్షులు పి.రమేష్, ముస్తాబ్‌లు అన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం పాఠశాలల బంద్ చేపడుతునటుఽ్ల తెలిపారు. ఆదివారం మద్దికెరలో విలేఖర్లతో మాట్లాడుతూ కర్నూలు పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని చూడడానికి వెళ్లిన వారిపై దాడి చేయడం మంచిది కాదని అన్నారు. సమావేశంలో పాఠశాలల నిర్వాహకులు వెంకటమాదవ, వీరేష్, రవికుమార్ ఉన్నారు.

అన్ని పాఠశాలలు బంద్: ఎస్‌ఎఫ్‌ఐ

సోమవారం మండలంలోని అన్ని పాఠశాలలను బంద్ చేయనున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మల్లికార్జున, రంగస్వామి, సుదర్శన్‌లు అన్నారు. ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భక్తులకు అన్నదానం

మద్దికెర: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో మాజీ ఎంపీపీ నీలకంఠరాయుడు, టీడీపీ నాయకుడు కిష్టన్న ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ శ్రావణమాసం ముగింపు సందర్భంగా కసాపురం నెట్టికంఠయ్య అంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. అన్నదానాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిమ్మయ్యశెట్టి, కాశీవిశ్వనాథ్, ప్రసాద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం సుబ్బరాయుడి స్వామికి బోనాలు



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

మద్దికెర: మండల కేంద్రంలోని కవిరెడ్డి వీధిలోని సుబ్బరాయుడిస్వామికి వర్షం కోసం బోనాలు సమర్పించారు. ఆదివారం సుబ్బరాయుడు కట్టకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ కాలనీవాసులు రామాంజనేయులు, గోపాల్, రామాంజులు, శ్రీనివాసులు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

'విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి'

దేవనకొండ: వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్‌ఐ గంగయ్య యాదవ్ తెలిపారు. అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైకును రాత్రి 10 గంటలు దాటిన తరువాత వాడకూడదని ఆయన ఆదేశించారు. ప్రశాంతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

తుగ్గలిలో..

వినాయక విగ్రహాల ఏర్పాటు చేసే వారందరూ అనుమతి తీసుకోవాలని తుగ్గలి ఎస్‌ఐ కేశవ్‌యాదవ్ తెలిపారు. అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు మీసేవలో రుసుము చెల్లించి అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎలాంటి ఘర్షణలకు పాల్పడినా చర్యలు తప్పవని ఎస్‌ఐ కేశవ్‌యాదవ్ హెచ్చరించారు. మతాలకతీతంగా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

విద్యుదాఘాతంతో విద్యార్థికి తీవ్రగాయాలు

పత్తికొండటౌన్: సెలవు దినం కావడంతో స్నేహితులతో కలిసి పొలాలకు వెళ్లిన ఓ బాలుడు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ఆదివారం పెద్దహుల్తి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నారాయణ, లక్ష్మి ఏకైక కుమారుడు సంజీవకుమార్ పత్తికొండ వసతిగృహంలో ఉంటూ 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వగ్రామానికి వచ్చాడు. తోటి స్నేహితులతో కలిసి పంటల పొలాలకు వెళ్లాడు. అయితే గ్రామ సమీపంలోని పంట పొలాల్లో కొన్ని ప్రైవేట్ సంస్థలు విద్యుత్ గాలిమరల ఫ్యాన్లను ఏర్పాటు చేశాయి. ఫ్యాన్ల నుంచి విడుదల అయ్యే విద్యుత్‌ను సప్లయ్ తీసుకునే ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడంతో ఆ ఫ్యాన్ల దగ్గరకు వెళ్లిన సంజీవకుమార్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో ఆ విద్యార్థిని చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

'ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయం'

తుగ్గలి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయమని జడ్పీటీసీ వరలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధే టీడీపీని గెలిపిస్తుందన్నారు. వైసీపీ అబద్ధాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ వరలక్ష్మి అన్నారు.

'కుమార్‌గౌడ్ మృతి పార్టీకి తీరనిలోటు'

పత్తికొండటౌన్: టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సోదరుడు, ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మనోహర్‌చౌదరి అన్నారు. రాజకీయంగా ఎదుగుతున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో కుమార్‌గౌడ్ మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘనంగా సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు



సాంబశివారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పత్తికొండటౌన్: పట్టణంలో ఆదివారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి 69వ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో సాంబశివారెడ్డి కేక్‌ను కట్ చేశారు. ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రవి, టీడీపీ నాయకులు నరసింహచౌదరి, అంజినయ్యగౌడ్, మాజీ ఎంపీపీ లక్ష్మి, టీడీపీ మండల, పట్టణ కన్వీనర్లు చెన్నంనాయుడు, నరసింహులు, తారానాథ్‌రెడ్డి, సోమ్లానాయక్, సర్పంచ్‌లు తిప్పన్న, ఈశ్వరప్ప, హోసూరు శీను, రంగప్ప, చంద్ర, దూదేకొండ శ్రీను, నాగేష్, కృష్ణమూర్తి, ఈరన్న, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు సింగం శ్రీనివాసులు, మీరాహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'

దేవనకొండ: సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.జగదీష్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మూడేళ్ల నుంచి వర్షాలు సక్రమంగా లేకపోవడంతో పంటలు పండక, గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది కూడా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయని తెలిపారు. రైతులకు ఉచితంగా పప్పుశనగ, పొద్దుతిరుగుడు, పెసలు, జొన్న, సజ్జ తదితర వాటిని అందజేయాలని కోరారు. గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని కోరారు. హంద్రీ నీవా కాలువ పనులను తక్షణమే పూర్తి చేసి తద్వారా సాగునీరు, తాగునీటి సమస్యను పరిష్కరించవచ్చన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించిందని, వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రైతుసంఘం నాయకులు శాంతకుమార్, కండప్ప, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

రైతులు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి : ఏఓ

గోనెగండ్ల: రైతుల సంక్షేమం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలని వ్యవసాయాధికారి సరిత కోరారు. పత్తిలో గులాబీ పురుగు నివారణకు 90శాతం సబ్సిడీతో రైతులకు లింగాకర్షక బుట్టలను అందజేస్తుందన్నారు. మినుములు, కందులు, చిరుధాన్యాల విత్తనాలను 40శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది 2,380హెక్టార్లలో వేరుశనగ సాగు చేశారని, వర్షాలు సకాలంలో రాకపోవడంతో పలు చోట్ల పంట దెబ్బతినిందన్నారు.

ఏ వీధి చూసినా ఏముంది..?

- కొద్దిపాటి వర్షానికే బురదమయంగా రహదారులు
- పత్తాలేని అధికారులు

పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా చిన్నపాటి వర్షానికే వీధులన్నీ చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. సీసీ రోడ్లు లేకపోవటంతో గుంతల్లో నీరు నిలిచి, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వాహనచోదకులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


బురదయమంగా మారిన సిరాలదొడ్డిలోని వీధి


ఎన్టీఆర్ కాలనీలో కాలువను తలపిస్తున్న రోడ్డు

ఎమ్మిగనూరు టౌన్/రూరల్: మున్సిపాలిటీ పంచాయతీ అన్న తేడా లేకుండా చిన్న వర్షం వస్తే చాలు కాలనీలు బురదమయంగా మారుతున్నాయి. ఆదివారం పట్టణంలో కురిసిన తేలికపాటి వర్షానికే రోడ్లపై వర్షపు నీరు నిలిచి కుంటలను తలపిస్తున్నాయి. పట్టణంలోని శివన్న నగర్, ఎన్టీఆర్ కాలనీ, ముగతి పేట, న్యూ ఎస్సీ కాలనీ, మైనార్టీ కాలనీలు రోడ్లన్నీ బురదమయమయ్యాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ గుంతలమయం కావడంతో వర్షపు నీరు గుంతల్లో చేరి కాలువలను తలిపిస్తున్నాయి. ఈ రహదారిలో వెళ్లే సైకిళ్లు, ద్విచక్ర వాహనాలు అదుపు తప్పే ప్రమాదం పొంచివుంది. మున్సిపల్ అధికారులు స్పందించి గతుకుల రోడ్డును సరిచేసి నీరు నిలిచిపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎమ్మిగనూరు రూరల్‌లో..

వర్షం వచ్చిందంటే చాలు గ్రామాల వీధులు సైతం మడుగులా మారుతున్నాయి. కడివెళ్ల, కందనాతి, గార్లదిన్నె, కొటేకల్లు, సిరాలదొడ్డి, టిఎస్ కూలూరు తదితర గ్రామాల్లో వీధులన్ని జలమయమయ్యాయి. ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షపునీరు చేరిందింది. దీంతో దోమలు ప్రబలు రోగాల బారిన పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేసినా మురుగు కాల్వలు సరిగా నిర్మించలేదు. మరికొన్ని గ్రామాల్లో డ్రైనేజీలను మాత్రమే ఏర్పాటు చేసి సీసీ రోడ్లను వేయకపోవడంతో నీరు రోడ్లపైనే ఉంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పత్తాలేని అధికారులు, పారిశుధ్య సిబ్బంది..

వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ పౌండర్ చల్లాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశించారు. అయితే స్థానిక అధికారులు తూతూ మంత్రంగా పనులు చేపట్టి బ్లీచింగ్‌పౌండర్ కూడా చల్లడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.కోట్ల నిధులు ఇస్తున్నా ఏమవుతున్నాయోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



ఇళ్ల నుంచి బయటికి వెళ్లాంటేనే ఇబ్బందులు పడుతున్నాం. మురుగు నీరు ఇంటి ముందు చేరి వ్యాధులు బారిన పడే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.
- శాంతి, కాలనీ వాసి, శివన్న నగర్

రోడ్లపైనే వర్షపు నిల్వ



వర్షపు రోడ్లపైనే ఉంటోంది. దోమలు ప్రబలి రోగాల బారిన పడుతున్నారు. అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదు. గ్రామంలో సీసీ రోడ్లు వేయాలి.
- తిమ్మగురుడు, గార్లదిన్నె

పారిశుధ్య పనులు చేపడుతున్నాం:



వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నాం. ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నాం.
- వెంకటరమణ, ఈవోఆర్డీ

'కట్టమంచి జనార్ధన్‌రెడ్డిని అరెస్ట్ చెయ్యాలి'



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నందవరం: విద్యార్థిని మృతికి కారణమైన కట్టమంచి విద్యాసంస్థల అధినేత జనార్ధన్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు విజేంద్ర డిమాండ్ చేశారు. ఆదివారం నందవరంలో జనార్ధన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. వారు మాట్లాడుతూ కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో ప్రీతి అనే విద్యార్థిని ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని ఆరోపించారు. జనార్దన్‌రెడ్డిని అరెస్టు చేసి విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల విషయంలో వేధింపులకు గురిచేయడం వల్లే ప్రీతి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. ఈ విషయంపై ప్రజా సంఘాలు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేస్తే కేసులు నమోదు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రీతి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, మృతిచెందిన ప్రీతి కుటుంబానికి రూ. 20లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవీన్, మల్లి, రంగస్వామి, శేఖర్, చాంద్, కేశవ్ పాల్గొన్నారు.

ఆలరిస్తున్న మట్టి వినాయకుడు

- ఎమ్మిగనూరులో ప్రతిష్టకు ఏర్పాట్లు


సిద్ధమవుతున్న మట్టి వినాయకుడు

ఎమ్మిగనూరు టౌన్: వారంతా యవకులు.. పర్యావరణాన్ని కాపాడేందుకు నడుం బిగించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల అనర్థాలు జరుగుతాయని తెలుసుకున్నారు. ఈసారి రాజస్థాన్ కళాకారులచే మట్టి వినాయకుని తయారు చేయించి భేష్ అనిపించుకుంటున్నారు. పట్టణంలోని షరాఫ్ బజార్ ప్రాంతానికి చెందిన మినీ వినాయక మండలి యువకుల ఏటా భారీ ఖర్చుతో పీఓపీతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ట చేసి నిమజ్జనం చేసేవారు. వాటితో ముప్పు వాటిల్లుతుందని గ్రహించారు. ఈ ఏడాది 14.600లతో కర్నూలులో రాజస్థాన్ కళాకారులచే మట్టి విగ్రహాన్ని తయారు చేయించారు. ప్రతిష్ట చేసేందుకు చర్యలు తీసుకున్నామని సభ్యులు రామకృష్ణ, సచిన్, శ్రీధర్, అయూబ్, సురేష్, విశ్వనాథ్ తదితరులు తెలిపారు.

కనువిందు చేసిన ఇంద్ర ధనస్సు..


ముగతి సమీపంలో హైవే రోడ్డును తాకినట్లుగా కనిపిస్తున్న ఇంద్ర ధనస్సు



ఎమ్మిగనూరు ప్రాంతంలో ఆదివారం సాయంత్రం నింగిలో ఇంద్ర ధనస్సు కనువిందు చేసింది. పార్లపల్లి సమీపంలోని పొలాల వద్ద నందవరం మండలం ముగతి సమీపంలో హైవేపై మోస్తరు వర్షం కురిసింది. వర్షం అనంతరం ఆకాశంలో ఇంద్ర ధనస్సు నేలను తాకుతూ కనిపించడంతో అకట్టుకుంది.
- ఎమ్మిగనూరు

'కుమార్‌గౌడ్ మృతి తీరని లోటు'

నందవరం: ఎల్లెల్సీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ మృతి పార్టీకి తీరని లోటని ఎల్లెల్సీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిన్నరాముడు అన్నారు. ఆదివారం మాట్లాడుతూ కుమార్‌గౌడు తమతో సన్నిహితంగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి ఎల్లెల్సీకి నీరు రప్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారన్నారు. ఆయన మృతితో టీడీపీకి కూడా తీరని లోటని అన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ్ ఫోన్లో తమ సంతాపాన్ని తెలియజేశారు.

పగలే వెన్నెల..

- ఐరన్ బండ పంచాయతీ సిబ్బంది లీలలు


ఐరన్‌బండలో పగలే వెలుగుతున్న వీధి దీపాలు

గోనెగండ్ల: మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో వీధి దీపాలు పగటిపూట వెలుగుతున్నాయి. పంచాయతీ సిబ్బంది పగటి పూట వీధి దీపాలను అర్పి వేయాయటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో విద్యుత్‌ను పొదుపు చేయాలని ప్రభుత్వం ప్రచారం చేస్తూ, ప్రజలను చైతన్యపరుస్తుంటే పంచాయతీ అధికారులే విద్యుత్‌ను పొదుపు చేయలేకపోవడం పట్ల విస్మయం వ్యక్తమవుతోంది. పంచాయతీకి విద్యుత్ బిల్లులు అధికంగా వస్తే నిధులు వృథా అవుతాయని, తిరిగి తమపైనే వాటి భారం మోపుతారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పగటి పూట విద్యుత్ దీపాలను ఆర్పివేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'పుస్తక సహాయ నిధికి సహకరించాలి'


లైబ్రరీకి పుస్తకాలు అందజేస్తున్న మంజునాథ్

నందవరం: పుస్తక సహాయ నిధికి ప్రజలు, నాయకులు సహాయ సహకారాలు అందించాలని లైబ్రేరియన్ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం నందవరంలో పుస్తక సేవల సహాయనిధి ని ఆయన ప్రారంభించారు. మంజునాథ్, ఉరుకుంద 2017కు సంబంధించి 5వ తరగతి మెటీరియల్‌ను అందజేశారు. అమరావతి లైబ్రరీ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

'వయోజన విద్యను వినియోగించుకోండి'


పరీక్షలు రాస్తున్న మహిళలు

నందవరం: గ్రామీణ ప్రాంతాల్లో సాక్షరభారత్, వయోజన విద్యను వినియోగించుకోవాలని మమతా సొసైటీ జిల్లా రీసోర్స్ పర్సన్ కళావతి పేర్కొన్నారు. ఆదివారం మాచాపురం, హాలహర్వి గ్రామాల్లో సాక్షరభారత్, వయోజన విద్య కేంద్రాల్లో ఎంసీవో, వీసీవోలతో కలిసి ఎన్‌వోఎస్ పరీక్షలు నిర్వహించారు. మహిళలంతా చదువకోవాలని, చదువు ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యకర్త శివమ్మ, వీసీవోలు కృష్ణమ్మ, ప్రేమనాథ్ పాల్గొన్నారు.

రైతులు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి : ఏఓ

గోనెగండ్ల: రైతుల సంక్షేమం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలని వ్యవసాయాధికారి సరిత కోరారు. పత్తిలో గులాబీ పురుగు నివారణకు 90శాతం సబ్సిడీతో రైతులకు లింగాకర్షక బుట్టలను అందజేస్తుందన్నారు. మినుములు, కందులు, చిరుధాన్యాల విత్తనాలను 40శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది 2,380హెక్టార్లలో వేరుశనగ సాగు చేశారని, వర్షాలు సకాలంలో రాకపోవడంతో పలు చోట్ల పంట దెబ్బతినిందన్నారు.

ఏ వీధి చూసినా ఏముంది..?

- కొద్దిపాటి వర్షానికే బురదమయంగా రహదారులు
- పత్తాలేని అధికారులు

పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా చిన్నపాటి వర్షానికే వీధులన్నీ చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. సీసీ రోడ్లు లేకపోవటంతో గుంతల్లో నీరు నిలిచి, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వాహనచోదకులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


బురదమయంగా మారిన సిరాలదొడ్డిలోని వీధి


ఎన్టీఆర్ కాలనీలో కాలువను తలపిస్తున్న రోడ్డు

ఎమ్మిగనూరు టౌన్/రూరల్: మున్సిపాలిటీ పంచాయతీ అన్న తేడా లేకుండా చిన్న వర్షం వస్తే చాలు కాలనీలు బురదమయంగా మారుతున్నాయి. ఆదివారం పట్టణంలో కురిసిన తేలికపాటి వర్షానికే రోడ్లపై వర్షపు నీరు నిలిచి కుంటలను తలపిస్తున్నాయి. పట్టణంలోని శివన్న నగర్, ఎన్టీఆర్ కాలనీ, ముగతి పేట, న్యూ ఎస్సీ కాలనీ, మైనార్టీ కాలనీలు రోడ్లన్నీ బురదమయమయ్యాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ గుంతలమయం కావడంతో వర్షపు నీరు గుంతల్లో చేరి కాలువలను తలిపిస్తున్నాయి. ఈ రహదారిలో వెళ్లే సైకిళ్లు, ద్విచక్ర వాహనాలు అదుపు తప్పే ప్రమాదం పొంచివుంది. మున్సిపల్ అధికారులు స్పందించి గతుకుల రోడ్డును సరిచేసి నీరు నిలిచిపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎమ్మిగనూరు రూరల్‌లో..

వర్షం వచ్చిందంటే చాలు గ్రామాల వీధులు సైతం మడుగులా మారుతున్నాయి. కడివెళ్ల, కందనాతి, గార్లదిన్నె, కొటేకల్లు, సిరాలదొడ్డి, టిపిస్ కూలూరు తదితర గ్రామాల్లో వీధులన్నీ జలమయమయ్యాయి. ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షపునీరు చేరిందింది. దీంతో దోమలు ప్రబలి రోగాల బారిన పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేసినా మురుగు కాల్వలు సరిగా నిర్మించలేదు. మరికొన్ని గ్రామాల్లో డ్రైనేజీలను మాత్రమే ఏర్పాటు చేసి సీసీ రోడ్డును వేయకపోవడంతో నీరు రోడ్లపైనే ఉంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పత్తాలేని అధికారులు, పారిశుధ్య సిబ్బంది..

వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ పౌండర్ చల్లాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశించారు. అయితే స్థానిక అధికారులు తూతూ మంత్రంగా పనులు చేపట్టి బ్లీచింగ్‌పౌండర్ కూడా చల్లడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.కోట్ల నిధులు ఇస్తున్నా ఏమవుతున్నాయోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



ఇళ్ల నుంచి బయటికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. మురుగు నీరు ఇంటి ముందు చేరి వ్యాధులు బారిన పడే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

- శాంతి, కాలనీ వాసి, శివన్న నగర్

రోడ్లపైనే వర్షపు నిల్వ



వర్షపు రోడ్లపైనే ఉంటోంది. దోమలు ప్రబలి రోగాల బారిన పడుతున్నారు. అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదు. గ్రామంలో సీసీ రోడ్లు వేయాలి.

- తిమ్మగురుడు, గార్లదిన్నె

పారిశుధ్య పనులు చేపడుతున్నాం:



వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నాం. ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నాం.

- వెంకటరమణ, ఈవోఆర్డీ

'కట్టమంచి జనార్దన్‌రెడ్డిని అరెస్ట్ చెయ్యాలి'



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నందవరం: విద్యార్థిని మృతికి కారణమైన కట్టమంచి విద్యాసంస్థల అధినేత జనార్దన్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు విజేంద్ర డిమాండ్ చేశారు. ఆదివారం నందవరంలో జనార్దన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. వారు మాట్లాడుతూ కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో ప్రీతి అనే విద్యార్థిని ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని ఆరోపించారు. జనార్దన్‌రెడ్డిని అరెస్టు చేసి విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల విషయంలో వేధింపులకు గురిచేయడం వల్లే ప్రీతి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. ఈ విషయంపై ప్రజా సంఘాలు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేస్తే కేసులు నమోదు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రీతి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, మృతిచెందిన ప్రీతి కుటుంబానికి రూ.20లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవీన్, మల్లి, రంగస్వామి, శేఖర్, చాంద్, కేశవ్ పాల్గొన్నారు.

ఆలరిస్తున్న మట్టి వినాయకుడు



సిద్ధమవుతున్న మట్టి వినాయకుడు

ఎమ్మిగనూరు టౌన్: వారంతా యువకులు.. పర్యావరణాన్ని కాపాడేందుకు నడుం బిగించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు

● ఎమ్మిగనూరులో ప్రతిష్టకు ఏర్పాట్లు

చేసిన విగ్రహాల వల్ల అనర్థాలు జరుగుతాయని తెలుసుకున్నారు. ఈసారి రాజస్థాన్ కళాకారులచే మట్టి వినాయకుని తయారు చేయించి భేష్ అనిపించుకుంటున్నారు. పట్టణంలోని షరాఫ్ బజార్ ప్రాంతానికి చెందిన మినీ వినాయక మండలి యువకులు ఏటా భారీ ఖర్చుతో పీఓపీతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠ చేసి నిమజ్జనం చేసేవారు. వాటితో ముప్పు వాటిల్లుతుందని గ్రహించారు. ఈ ఏడాది 14,600లతో కర్నూలులో రాజస్థాన్ కళాకారులచే మట్టి విగ్రహాన్ని తయారు చేయించారు. ప్రతిష్ఠ చేసేందుకు చర్యలు తీసుకున్నామని సభ్యులు రామకృష్ణ, సచిన్, శ్రీధర్, అయూబ్, సురేష్, విశ్వనాథ్ తదితరులు తెలిపారు.

కనువిందు చేసిన ఇంద్ర ధనస్సు..


ముగతి సమీపంలో హైవే రోడ్డును తాకినట్లుగా కనిపిస్తున్న ఇంద్ర ధనస్సు



ఎమ్మిగనూరు ప్రాంతంలో ఆదివారం సాయంత్రం నింగిలో ఇంద్ర ధనస్సు కనువిందు చేసింది. పార్లపల్లి సమీపంలోని పొలాల వద్ద నందవరం మండలం ముగతి సమీపంలో హైవేపై మోస్తరు వర్షం కురిసింది. వర్షం అనంతరం ఆకాశంలో ఇంద్ర ధనస్సు నేలను తాకుతూ కనిపించడంతో ఆకట్టుకుంది.

- ఎమ్మిగనూరు

'కుమార్‌గౌడ్ మృతి తీరని లోటు'

నందవరం: ఎల్లెల్సీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ మృతి పార్టీకి తీరని లోటని ఎల్లెల్సీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిన్నరాముడు అన్నారు. ఆదివారం మాట్లాడుతూ కుమార్‌గౌడ తమతో సన్నిహితంగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి ఎల్లెల్సీకి నీరు రప్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారన్నారు. ఆయన మృతితో టీడీపీకి కూడా తీరని లోటని అన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జీ వీరభద్రగౌడ్ ఫోన్లో తమ సంతాపాన్ని తెలియజేశారు.

పగలే వెన్నెల..

● ఐరన్ బండ పంచాయతీ సిబ్బంది లీలలు


ఐరన్‌బండలో పగలే వెలుగుతున్న వీధి దీపాలు

గోనెగండ్ల: మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో వీధి దీపాలు పగటిపూట వెలుగుతున్నాయి. పంచాయతీ సిబ్బంది పగటి పూట వీధి దీపాలను ఆర్పి వేయాయటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో విద్యుత్‌ను పొదుపు చేయాలని ప్రభుత్వం ప్రచారం చేస్తూ, ప్రజలను చైతన్యపరుస్తుంటే పంచాయతీ అధికారులే విద్యుత్‌ను పొదుపు చేయలేకపోవడం పట్ల విస్మయం వ్యక్తమవుతోంది. పంచాయతీకి విద్యుత్ బిల్లులు అధికంగా వస్తే నిధులు వృథా అవుతాయని, తిరిగి తమపైనే వాటి భారం మోపుతారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పగటి పూట విద్యుత్ దీపాలను ఆర్పివేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'పుస్తక సహాయ నిధికి సహకరించాలి'


లైబ్రరీకి పుస్తకాలు అందజేస్తున్న మంజునాథ్

నందవరం: పుస్తక సహాయ నిధికి ప్రజలు, నాయకులు సహాయ సహకారాలు అందించాలని లైబ్రేరియన్ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం నందవరంలో పుస్తక సేవల సహాయనిధి ని ఆయన ప్రారంభించారు. మంజునాథ్, ఉరుకుంద 2017కు సంబంధించి 5వ తరగతి మెటీరియల్‌ను అందజేశారు. అమరావతి లైబ్రరీ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

'వయోజన విద్యను వినియోగించుకోండి'


పరీక్షలు రాస్తున్న మహిళలు

నందవరం: గ్రామీణ ప్రాంతాల్లో సాక్షరభారత్, వయోజన విద్యను వినియోగించుకోవాలని మమతా సొసైటి జిల్లా రీసోర్స్ పర్సన్ కళావతి పేర్కొన్నారు. ఆదివారం మాచాపురం, హాలహర్వి గ్రామాల్లో సాక్షరభారత్, వయోజన విద్య కేంద్రాల్లో ఎంసీవో, వీసీవోలతో కలిసి ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించారు. మహిళలంతా చదువుకోవాలని, చదువు ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యకర్త శివమ్మ, వీసీవోలు కృష్ణమ్మ, ప్రేమనాథ్ పాల్గొన్నారు.